RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



19 ఏప్రిల్ 2025 శనివారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:274

# రేవంత్ రెడ్డి నేతృత్వంలోని

## తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం రాష్ట్రానికి మరో రూ.10,500 కోట్ల భారీ పెట్టుబడిని సాధించింది.



జపాన్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం రాష్ట్రానికి మరో రూ.10,500 కోట్ల భారీ పెట్టుబడిని సాధించింది.

డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఐటీ సేవల్లో ప్రపంచ ప్రఖ్యాతి గడించిన ఎన్‌టీటీ డేటా , అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత క్లౌడ్ ప్లాట్‌ఫాం సంస్థ నెయిసా నెట్‌వర్క్స్ లు సంయుక్తంగా హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చాయి. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి రూ.10,500 కోట్ల పెట్టుబడితో ఈ క్లస్టర్‌ను నిర్మించేందుకు త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది.

టోక్యోలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ ఒప్పందం కుదిరింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఎన్‌టీటీ డేటా, నెయిసా నెట్‌వర్క్స్‌ల నుంచి బోర్డు సభ్యుడు కెన్ కట్సుయామా , డైరెక్టర్ తడావోకి నిషిమురా , ఎన్‌టీటీ గ్లోబల్ డేటా సెంటర్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అలోక్ బజ్‌పాయ్ , నెయిసా సీఈవో, ఎన్‌టీటీ గ్లోబల్ డేటా ఛైర్మన్ షరద్ సంఘీ ఈ ఒప్పందంలో పాల్గొన్నారు.

ఈ ఒప్పందం ద్వారా హైదరాబాద్‌లో 400 మెగావాట్ల సామర్థ్యంతో కూడిన ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ నిర్మితమవుతుంది. 25,000 జీపీయూలతో భారతదేశంలోనే అత్యంత శక్తివంతమైన ఏఐ సూపర్‌కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను ఈ క్లస్టర్ అందిస్తుంది.

తెలంగాణను దేశంలో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు రూపొందుతోంది. ఎన్‌టీటీ డేటా, నెయిసా కంపెనీలు సంయుక్తంగా ఏఐ-ఆధారిత సొల్యూషన్స్‌ను అభివృద్ధి చేసేందుకు ఈ క్లస్టర్



ఆవిష్కరణల కేంద్రంగా నిలుస్తుంది.

ఈ ఏఐ డేటా సెంటర్ క్లస్టర్‌ను 500 మెగావాట్ల వరకు గ్రిడ్ విద్యుత్‌తో, మిగిలినది పునరుత్పాదక శక్తి ద్వారా నిర్వహిస్తారు. లిక్విడ్ ఇమ్మర్షన్ వంటి అత్యాధునిక కూలింగ్ టెక్నాలజీలను అవలంభిస్తారు. ఈ ప్రాజెక్టును ఉన్నత ఈఎస్‌జీ (ఎన్విరాన్‌మెంటల్, సోషల్, గవర్నెన్స్) ప్రమాణాలతో అభివృద్ధి చేస్తారు. తెలంగాణలోని విద్యా సంస్థలతో భాగస్వామ్యంతో ఈ క్యాంపస్ ఏఐ ప్రతిభను పెంపొందిస్తుంది మరియు రాష్ట్ర డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు

టోక్యోలో ప్రధాన కార్యాలయం కలిగిన ఎన్‌టీటీ డేటా, ఐటీ సేవలు, డేటా సెంటర్లు, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో ప్రముఖ సంస్థ. 50కి పైగా దేశాల్లో 193,000 మంది ఉద్యోగులతో, ప్రపంచంలోని టాప్ 3 డేటా సెంటర్ ప్రొవైడర్లలో ఒకటిగా నిలుస్తుంది.

పబ్లిక్ సర్వీసెస్, బీఎఫ్ఎస్ఐ, హెల్త్‌కేర్, మాన్యుఫాక్చరింగ్, టెలికాం రంగాలకు సేవలు అందిస్తుంది. నెయిసా నెట్‌వర్క్, ఏఐ-ఆధారిత క్లౌడ్ ప్లాట్‌ఫాం సంస్థగా, నిర్దిష్ట ఏఐ కంప్యూట్ సొల్యూషన్స్‌పై దృష్టి సారిస్తుంది.

దోహదపడుతుంది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పెట్టుబడి ఒప్పందంపై హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని తెలిపారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరా, సింగిల్ విండో విధానంలో అనుమతులతో పాటు, రాష్ట్రంలో అందుబాటులో ఉన్న ప్రతిభావంతులైన నిపుణులు ఏఐ సంబంధిత డిజిటల్ సేవల్లో తెలంగాణను అగ్రగామిగా నిలిపాయన్నారు.

ఎడబ్ల్యూఎస్, ఎస్‌టీటీ, టిల్‌మన్ హోల్డింగ్స్, సీటీఆర్ఎల్ఎస్ వంటి దిగ్గజ కంపెనీల డేటా సెంటర్ ప్రాజెక్టులతో పాటు, ఎన్‌టీటీ డేటా భారీ పెట్టుబడి ఒప్పందంతో హైదరాబాద్ దేశంలో ప్రముఖ డేటా సెంటర్ హబ్‌గా మరింత బలపడిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# జీహెచ్‌ఎంసీ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## -పొన్నం ప్రభాకర్



**ఖైరతాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ లో ఒక్కసారిగా ఈదురు గాలులు భారీ వర్షం కురవడంతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ జీహెచ్‌ఎంసీ అధికారులను ఆదేశించారు. వర్షపాతం ప్రభావం జీహెచ్ ఎంసీ ప్రాంతాలలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఒక్కసారిగా ఈదురుగాలులతో నగరంలో పలు ప్రాంతాల్లో చెట్లు విరిగినట్టు అధికారులు మంత్రి దృష్టికి తీసుకురావడంతో ఎమర్జెన్సీ టీమ్స్ డిఆర్ఎఫ్ బృందాలు విరిగిన చెట్లను తొలగించాలని ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో చార్మినార్ బహుదూర్ పుర ,నాంపల్లి , అంబర్పేట్ , ఖైరతాబాద్ , ఎల్బీనగర్ ,కూకట్పల్లి ,సికింద్రాబాద్ తదితర ప్రాంతాల్లో వర్షపాత ప్రభావం ఉందని వెల్లడించారు. వర్షానికి నగరంలో ఉన్న వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు వెంట వెంటనే నీటిని తొలగించాలని ఆదేశించారు. వచ్చే మూడు గంటల్లో నగరంలో మరోసారి భారీ వర్షం పడనుందని వాతావరణ శాఖ అధికారులు సూచించడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. డ్రైనేజీ పొంగిపొర్లకుండా hmwssb జెట్టింగ్ మిషన్స్ ద్వారా అరికడుతున్నాయి. పోలీస్ , జీహెచ్‌ఎంసీ , వాటర్ బోర్డు ,విద్యుత్ అధికారులు సమన్వయం చేసుకొని వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు.

# పేదవాడి కన్నీటిని తుడవటానికి తీసుకొచ్చిన చట్టమే భూభారతి.

## పార్ట్- బి లో ఏడు లక్షలు ఎకరాలకు పరిష్కారం చూపిస్తాం.

అబాదీ ఇళ్లకు కూడా డాక్యుమెంట్లు..త్వరలో భూభారతి టోల్‌ఫ్రీ నెంబర్.

గిరిజన ప్రాంత సమస్యలపై కమిటీ ఏర్పాటు.

ప్రభుత్వం ఒక చట్టం రూపొందిస్తే ఆ చట్టం పేదవాడికి చుట్టంలాగా ఉండాలి.

ఈ చట్టం ద్వారా ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరుగుతుంది.

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

వార్తా 5 లో



# ఎమ్మెల్సీ ఎన్నికల్లో రజాకార్ల రాజ్యం ఎందుకు వస్తుందో కిస్మత్ రెడ్డికి తెలియాలి

## టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

కిషన్ రెడ్డి మగాడు అయితే రాష్ట్రానికి ఏం చేసిండో చెప్పే దమ్ముందా?

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందనుకోవడం పగటి కల

ఎన్నికలు రాగానే బీజేపీ బిఆర్ఎస్ పార్టీ ప్రేమ చిగురించడం పరిపాటిగా మారింది

ఎన్నికలు అయిపోగానే బద్ధ శత్రువుల్లా బిజేపి బిఆర్ఎస్ నేతల డ్రామాలు

మీలాగా రహస్య ప్రేమను నడపడం మాకు మా పార్టీకి అలవాటు లేదు

కిషన్ రెడ్డి పొద్దున లేస్తే అక్బర్ ఉద్దీన్ ఓవైసీ జపం చేస్తారు. గత జన్మలో ఇద్దరు అన్నదమ్ములు అనుకుంటా

బీజేపీ నేతలకు మతం తప్ప అభివృద్ధి పై ధ్యాస లేదు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.క్రిస్మత్ రెడ్డి అలియాస్ కిషన్ రెడ్డిని సూటిగా అడుగుతున్నా.. ఇన్నేళ్ళ చరిత్రలో తెలంగాణకి చేసిందేమిటని ఆయన ప్రశ్నించారు. ఎన్నికలు రాగానే బీజేపీ బిఆర్ఎస్ పార్టీ ప్రేమ చిగురించడం పరిపాటిగా మారిందన్నారు. ఎన్నికలు అయిపోగానే బద్ధ శత్రువుల్లా బిజేపి బిఆర్ఎస్ నేతల డ్రామాలు ఆడుతున్నారని..మీలాగా రహస్య ప్రేమను నడపడం మాకు మా పార్టీకి అలవాటు లేదని తేల్చిచెప్పారు.25 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎంపీగా అంబర్ పేట నియోజక వర్గానికి ఏం చేశారని నిలదీశారు.శుక్రవారం ఎంపీ మల్లు రవి,ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్, సీడబ్ల్యూసీ సభ్యులు వంశీ చంద్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి తో కలిసి మీడియాతో మాట్లాడారు.

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుంది అనుకోవడం పగటి కలే అని ఎద్దేవా చేశారు.కిషన్ రెడ్డి మగాడు అయితే రాష్ట్రానికి ఏం చేసిండో చెప్పే దమ్ముందా? అని సవాల్ విసిరారు. నిధుల సంగతి దేవుడెరుగు..ఒక్కసారైనా ప్రధానిని కలిసి రాష్ట్ర అభివృది గురించి మాట్లాడుకోవడం సిగ్గుచేటన్నారు.

కేంద్ర మంత్రిగా 15 నెలల్లో రాష్ట్రానికి తెచ్చిన నిధులు ఎన్ని.. తెలంగాణ బిడ్డగా సిగ్గు అనిపించడం లేదా కిస్మత్ రెడ్డి అంటూ మహేష్ గౌడ్ ఫైర్ అయ్యారు.

కిషన్ రెడ్డి పొద్దున లేస్తే అక్బర్ ఉద్దీన్ ఓవైసీ జపం చేయడం అలవాటుగా మారిందన్నారు.గత జన్మలో ఇద్దరు అన్నదమ్ములు అనుకుంటానని. బీజేపీ నేతలకు మతం తప్ప అభివృద్ధి పై ధ్యాస లేదన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో రజాకార్ల రాజ్యం ఎందుకు వస్తుందో కిస్మత్ రెడ్డికి తెలియాలన్నారు. కేంద్ర మంత్రిగా దిగజారుడు వ్యాఖ్యలు చేయడం బాధాకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సన్నబియ్యం లాంటి చారిత్రాత్మక నిర్ణయాలు అమలు చేస్తుంటే ప్రభుత్వానికి కిషన్ రెడ్డి అడుగడుగునా అడ్డుపడుతున్నారు. సన్నబియ్యం పంపిణీ పై రాద్ధాంతం చేసే బదులు.. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఆ పథకాన్ని అమలు చేసి రేషన్ షాపుల్లో మోదీ ఫోటో పెట్టుకోండి. కులం మతం పేరు చెప్పి ఇంకెన్నాళ్లు పబ్బం గడుపుకోవాలని చూస్తారు.

లోకల్ బాడీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీతో రహస్య ఒప్పందం నిజం కాదా కిషన్ రెడ్డి అలియాస్ కిస్మత్ రెడ్డి. సంఖ్యాబలం లేని మీరు ఎవరి ప్రేమ అండదండలు చూసుకుని పోటీ చేస్తున్నారు. మాకు సంఖ్యా బలం లేదు కాబట్టే ఎన్నికలకు దూరంగా ఉన్నాం. రాజకీయ అవసరాల బట్టి లోకల్ బాడి ఎన్నికల్లో మద్దతు గురించి ఆలోచిస్తాం. కులం మతం రాజకీయాలకు కాలం చెల్లింది. ఎవరికి తొత్తుగా ఉండాల్సిన అవసరం మాకు లేదు. కాబట్టే మేము గత అసెంబ్లీ, లోక్‌సభ, ఎన్నికల్లో పోటీ చేసి గెలిచాం.

సబర్మతి నది గురించి మాట్లాడే మీరు మూసి సుందరికరణకు ఎందుకు అడ్డుపడుతున్నారు. మెట్రో రైలు విస్తరణకు పట్టదు.విభజన హామీలు పట్టవు.

రాష్ట్ర అభివృది కోసం మేము మా సీఎం, మంత్రులు ప్రధానిని కలవడానికి వస్తారు మీరు సిద్ధమా. కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన ప్రాజెక్టుల గురించి ఎందుకు మాట్లాడటం లేదు. %ఎజబ% భూముల్లో పారిశ్రామిక అభివృది జరిగితే యువతకు వేల ఉద్యోగావకాశాలు లభిస్తాయి.రాజకీయాలు పక్కన పెట్టీ రాష్ట్రాభివృద్ధికి సహకరించాల్సింది పోయి స్వార్థ కోసం విమర్శలు చేయడం సరికాదు. బీసీలపై చిత్త శుద్ధి ఉంటే ఢిల్లీలో ధర్నాకు ఎందుకు మీ పార్టీ నేతలు హాజరయలేదు.బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు బీజేపీ నేతలకు లేదు. బీసీ బిడ్డలైన ఈటల రాజేందర్, బండి సంజయ్ బీసీల 42 శాతం రిజర్వేషన్ల గురించి ఎందుకు మాట్లాడటం లేదు. మజ్లిస్ పార్టీని అడ్డుగా పెట్టుకుని మతం పేరుతో రాజకీయ స్టంట్లు చేయడం మీకు మీ పార్టీ నేతలకు అలవాటుగా మారింది.

కాంగ్రెస్ పార్టీలో ఉద్దేశ పూర్వకంగా వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు,చర్యలు తప్పవు. ఫలానా వ్యక్తికి మంత్రి పదవి ఇవ్వాలని జానారెడ్డి అనలేదు. రాజకీయ సమతుల్యం ఉండాలని కోరుకునే వ్యక్తి జానారెడ్డి.రాజకీయాల్లో దిగజారి మాట్లాడితే సహించేది లేదు. దిగజారుడు వ్యాఖ్యలకి నేను పూర్తిగా వ్యతిరేకం.

ప్రజాబలం

19 ఏప్రిల్ 2025 శనివారం

# విద్యార్థులకు వేసవి సెలవులు ఓ సదవకాశం

వేసవికాలం విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఒక విశిష్టమైన సమయం. వేసవిలో పాఠశాలకు సెలవులు ప్రకటించడంతో విద్యార్థులకు స్వేచ్ఛ లభిస్తుంది. అదే సమయంలో తల్లిదండ్రులకు తమ పిల్లలతో సమయం గడపడానికి, వారి భవిష్యత్తును ఆలోచించడానికి అవకాశం ఏర్పడుతుంది. వేసవి సెలవులు విద్యార్థులకు విశ్రాంతిని, వినోదాన్ని, కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడానికి అవకాశాన్ని అందిస్తాయి. అయితే, తల్లిదండ్రులకు ఈ సమయం తమ పిల్లల అభివృద్ధిలో కీలకమైన బాధ్యతను గుర్తు చేస్తుంది. అందుకే విద్యార్థులు, తల్లిదండ్రులు ఒక నిర్దిష్టమైన లక్ష్యాలను ఈ సెలవుల కోసం పెట్టుకోవాలి. నేను ఈ సెలవుల్లో ఏమి నేర్చుకోవాలి? నేను కొత్తగా ఏమి అభివృద్ధి చేసుకోవాలి? అనే ప్రశ్నలకు సమాధానాల శోధనలో ఉండాలి. సెలవులు ముగిసే సరికి ఒక మంచి మార్పు రావాలి. అది జ్ఞానంలో కావొచ్చు, నైపుణ్యంలో కావొచ్చు లేదా వ్యక్తిత్వ వికాశంలో కావొచ్చు. వేసవి సెలవులు విద్యార్థులకు ఒక బహుమతి. సంవత్సరం పొడవునా అధ్యయన ఒత్తిడి, హోం వర్క్, పరీక్షలతో బిజీగా గడిపే విద్యార్థులకు ఈ సెలవులు విశ్రాంతిని అందిస్తాయి. ఈ సమయంలో వారు తమ ఆసక్తులను అన్వేషించవచ్చు. కొత్త హాబీలను అభివృద్ధి చేసుకోవచ్చు, స్నేహితులతో సమయం గడపవచ్చు. ఉదాహరణకు, కొందరు విద్యార్థులు ఈ సమయంలో సంగీతం, నృత్యం, చిత్రకళ వంటి కళలను నేర్చుకుంటారు, మరికొందరు క్రీడలలో పాల్గొంటారు. జట్టుగా కలిసి ప్రాజెక్టు చేయడం, సైంటిఫిక్ ఎగ్జిబిషన్లు సిద్ధం చేసుకోవడం, ఆన్‌లైన్ కోర్సుల ద్వారా కొత్త పరిజ్ఞానం పొందడం, ఈ డిజిటల్ యుగంలో కోడింగ్, గ్రాఫిక్ డిజైన్ కంటెంట్ రైటింగ్‌లపై పట్టు సాధించవచ్చు.

ఈ కార్యకలాపాలు వారి సృజనాత్మకతను, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి. అదే సమయంలో వేసవికాలం విద్యార్థులకు విద్యాపరమైన లక్ష్యాలను సమీక్షించడానికి, బలహీనమైన అంశాలను మెరుగుపరచుకోవడానికి కూడా అవకాశం కల్పిస్తుంది. ఉదాహరణకు, గణితంలో బలహీనంగా ఉన్న విద్యార్థి వేసవికాలంలో ట్యూషన్‌లో చేరి తన నైపుణ్యాలను మెరుగుపరచుకోవచ్చు. అదే విధంగా సైన్స్‌లో బొమ్మ లు గీయడం నేర్చుకోవడం, ఇంగ్లీష్ మాట్లాడే నైపుణ్యానాలు పెంచుకోవడం. ఫ్రెంచ్, జెర్మనీ లాంగ్వేజ్‌లను నేర్చుకోవడం మంచిది. వేసవి సెలవులు కేవలం వినోదం కోసం మాత్రమే కాదు. విద్యార్థులు ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే తల్లిదండ్రుల పాత్రచాలా కీలకం. తల్లిదండ్రులు తమ పిల్లలకు సరైన మార్గదర్శనం అందించాలి. వేసవి సెలవుల్లో పిల్లలు సమయాన్ని వృథా చేయకుండా, ఉత్పాదక కార్యకలాపాలలో పాల్గొనేలా ప్రోత్సహించాలి. ఉదాహరణకు, తల్లిదండ్రులు పిల్లలతో కలిసి ఒక రోజువారీ షెడ్యూల్‌ను రూపొందించవచ్చు. ఇందులో అధ్యయనం, ఆటలు, విశ్రాంతి సమతుల్యంగా ఉండేలా చూడవచ్చు. అదనంగా, తల్లిదండ్రులు పిల్లలతో కలిసి సమయం గడపడం ద్వారా వారి మానసిక ఆరోగ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించవచ్చు. కుటుంబ సభ్యులతో కలిసి ఒక చిన్న పర్యటనకు వెళ్లడం, గ్రామీణ ప్రాంతాలను సందర్శించడం వంటివి పిల్లలకు కొత్త అనుభవాలను అందిస్తాయి. తల్లిదండ్రులు వేసవి కాలంలో పిల్లలకు కొత్త నైపుణ్యాలను నేర్పించడంలో కూడా పాలుపంచుకోవచ్చు. ఉదాహరణకు, ఒక తండ్రి తన పిల్లలకు సైకిల్ నడపడం లేదా చెక్క పనిని నేర్పవచ్చు, పొలాలు, ప్రకృతి అంశాలు. అదే విధంగా తల్లి వంట, కుట్టు వంటి జీవన నైపుణ్యాలను నేర్పవచ్చు.

ఇటువంటి కార్యకలాపాలు పిల్లలలో ఆత్మవిశ్వాసాన్ని, స్వావలంబనను పెంపొందిస్తాయి. అదనంగా తల్లిదండ్రులు పిల్లలను సామాజిక కార్యకలాపాలలో పాల్గొనేలా ప్రోత్సహించవచ్చు. ఉదాహరణకు, స్థానిక సమాజ సేవా కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా పిల్లలు సామాజిక బాధ్యతను నేర్చుకుంటారు.వేసవి కాలంలో ఒక సమస్య ఏమిటంటే, కొందరు విద్యార్థులు సెలవుల సమయాన్ని ఎక్కువగా మొబైల్ ఫోన్‌లు, వీడియో గేమ్‌లతో గడపడం. ఇది వారి ఆరోగ్యంపై, మానసిక స్థితిపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఈ సమస్యను అధిగమించడానికి తల్లిదండ్రులు స్క్రీన్ టైమ్‌ను పరిమితం చేయాలి, పిల్లలను బహిరంగ కార్యకలాపాలలో పాల్గొనేలా ప్రోత్సహించాలి. అదనంగా, పిల్లలకు పుస్తకాలు చదవడం, రాత పనులు అలవాటు చేయడం ద్వారా వారి జ్ఞానాన్ని, ఊహాశక్తిని పెంపొందించవచ్చు. తల్లిదండ్రులు పిల్లలతో కలిసి చదవడం ద్వారా ఈ అలవాటును మరింత ఆసక్తికరంగా మార్చవచ్చు. మరోవైపు, వేసవికాలం తల్లిదండ్రులకు తమ పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించడానికి అనువైన సమయం. ఈ సమయంలో వారు పిల్లలతో వారి కెరీర్ లక్ష్యాల గురించి చర్చించవచ్చు.వారి ఆసక్తులను అర్థం చేసుకోవచ్చు. ఉదాహరణకు, ఒక విద్యార్థి వైద్యరంగంలో ఆసక్తి చూపితే, తల్లిదండ్రులు అతన్ని స్థానిక ఆసుపత్రిలో స్వచ్ఛంద సేవకుడిగా చేర్చవచ్చు. తద్వారా అతను ఆ రంగం గురించి ఆచరణాత్మక జ్ఞానం పొందవచ్చు. పిల్లలను ఒంటరిగా ఈతలకు పంపకూడదు, బైక్ రైడింగ్ చేయించకూడదు, అనవసరమైన విషయాలకు స్నేహితులతో తిరగనీయకూడదు. ఈ విషయాలపట్ల తల్లిదండ్రులు మరింత జాగ్రత్త వహించాలి. పిల్లలకు సరైన మార్గదర్శనం అందించడం ద్వారా పిల్లలకు వారి శారీరక, మానసిక, విద్యాపరమైన అభివృద్ధితో పాటు మరుపురాని అనుభవాలను వారు మూటగట్టుకుంటారు.

## తెలంగాణలో ప్రజల తిరుగుబాటుతోనే బిఆర్ ఎస్ ప్రభుత్వం కూలిపోయింది

### సీఎం రేవంత్ పై అక్కసు ఎందుకు కేటీఆర్

# ఎంపీ మల్లు రవి



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**పదేళ్ల పాలనలో బంగారు తెలంగాణ కాస్తా బంగారు కేసిఆర్ కుటుంబం గా మారింది

ప్రతిపక్షాలు రాత్రింబవళ్ళు కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయడమే పనిగా పెట్టుకున్నాయి

బంగ్లాదేశ్ లో ప్రజలు తిరిగిపడినట్లు కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడతారని కేటీఆర్ వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు

పదేళ్లలో బిఆర్ఎస్ చేయనటువంటి పనులను సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నారు

దేశ చరిత్రలో మొదటిసారిగా పేదల కోసం సన్న బియ్యం పంపిణీని ప్రభుత్వం తీసుకొచ్చింది

సన్నబియ్యం పంపిణీ విప్లవాత్మక నిర్ణయం

సమీకృత గురుకుల పాఠశాల లను 200 కోట్ల తో రేవంత్ రెడ్డి తీసుకొచ్చారు

ప్రపంచ స్థాయి విద్య , మౌలిక సదుపాయాలను రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టారు

ప్రపంచ స్థాయి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ను రేవంత్ రెడ్డి , మంత్రులు బృందం తీసుకొచ్చింది

లక్ష మంది ఉద్యోగులలో బీసీ కుల గణనను చేసి చట్ట బద్దత కల్పించారు రేవంత్ రెడ్డి గారు

అన్ని వర్గాల ప్రజలు తెలంగాణ తల్లి బిడ్డలే

బంగ్లాదేశ్ తిరుగుబాటు తెలంగాణకి ఏం సంబంధం కేటీఆర్

ధరణి తో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను అనేక ఇబ్బందులకు గురి చేసింది.16 లక్షలు మంది ఇప్పటికుడ ఇబ్బంది పడుతున్నారు

రైతులు, అధికారుల మేలు కోసం భూభారతిని సీఎం రేవంత్, మంత్రులు బృందం తీసుకొచ్చింది

ప్రగతి భవన్ లో ప్రజలు కనపడకుండా రక్షణ వలయాన్ని ఏర్పాటు చేశారు

రేవంత్ హయంలో ప్రగతి భవన్ గేట్లు బద్దలు కొట్టి ప్రజలు వెళ్లేందుకు విలు కల్పించారు

కాంగ్రెస్ ఏడాదిన్నర లో 60 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాం

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

మానకొండూర్ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట ,కొత్తపల్లి ,నుస్తులాపూర్ ,మక్తపల్లి ,బాలయ్య పల్లి ,నల్లగొండ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. గ్రేడ్ ఏ రకానికి రూ. 2320, సాధారణ రకం 2300 రూపాయలుప్రభుత్వంచెల్లిస్తుందన్నారు. కొనుగోలుసెంటర్కుధాన్యాన్నినాణ్యత ప్రమాణాలు పాటించితీసుకురావాలని సూచించారు.

## టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిపై కేసు నమోదు

తిరుపతి ఏప్రిల్ 18 వైసిపి నేత, టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిపై కేసు నమోదైంది. టిటిడి గోశాలలో గోవుల మరణాలపై భూమన అసత్య ప్రచారం చేశారని ఫిర్యాదు చేశారు. భానుప్రకాష్‌రెడ్డి ఫిర్యాదుతో భూమనపై పోలీసులు కేసు నమోదు చేశారు. బిఎన్ఎస్ 353 క్లాజ్ 1, 299, 74 ఐటి యాక్ట్ కింద పోలీసులు కేసు నమోదు చేశారు. టిటిడి గోశాలలో గోవుల మృతిపై భూమన కరుణాకర్ రెడ్డి సోషల్ మీడియాలో వైరల్ చేయడంతో పాటు టిటిడిపై పలు ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే.



# రోడ్డు ప్రమాదంలో కొట్టె చంద్రయ్య వ్యక్తి మరణం

**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఏప్రిల్ 18 :** మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని కొర్విచెల్మ గ్రామంలోని కొట్టె చంద్రయ్య తండ్రి రాజయ్య అనే వ్యక్తీ రోడ్డు ప్రమాదంతో 17-04-2025 రోజున 11:30 గంటల సుమారు చనిపోయినట్లు తల్లి కొట్టె బుచ్చవ్వ తెలిపిన వివరాల ప్రకారం TSO1UB2401ఆటో కిరాయి గురించి ఇంటి నుండి 10:30 సమయం ఇంటి నుండి బయలుదేరి కిరాయి నిమిత్తం లక్షెట్టిపేట నుండి తిరిగి ఇంటికి వస్తుండగా ముత్యంపేట గ్రామం స్టేజీ వద్ద వాహన నెంబర్ AP0Y14137 బులోరా గూడ్స్ వాహనం గల దాని డ్రైవర్ వాహనాన్ని అతి వేగంగా, జాగ్రత్తగా నడిపి ఆటోను ఢీ కొన్నట్టుగా నా కొడుకు తలకు,కళ్ళు చేతులకు తీవ్రమైన కాయలతో అక్కడికక్కడే మరణించాడని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని దండేపల్లి ఎస్సై తెలిపారు..





# మంచం పైనుండి పడి మృతి

**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఏప్రిల్ 18 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపాలిటీలో అంగడి బజార్ కు చెందిన ఎస్ కే నౌసర్ అలీ అనే 42 సంవత్సరాల వ్యక్తి ప్రమాదవశాత్తు నిద్రలో మంచంపై నుండి పడి మృతి చెందాడు.మృతుడు నిన్న రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి రాత్రి తిని పడుకున్నారు.ఉదయం లేచి చూసేసరికి మంచం పైనుండి కింద పడి నుదిటిరక్తపు గాయం ఉండగా ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు.మృతుడు లావుగా ఉండటంతో ప్రమాదవశాత్తు మంచంపై నుండి పడిపోయి చనిపోయినట్లు మృతుడి భార్య నుర్జాన్ భేగం పిర్యాదు చేయగా లక్షెట్టిపేట ఎస్సై-2 రామయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుందని లక్షెట్టిపేట ఎస్సై జి సురేష్ తెలిపారు.

## రుద్రారంలో తోషిబా కొత్త ఫ్యాక్టరీ

### రూ.562 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం

తోషిబా కార్పొరేషన్ యొక్క అనుబంధ సంస్థ టీటీడీఐ (ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ఇండియా) తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకొచ్చాయి. విద్యుత్ సరఫరా, పంపిణీ రంగంలో పెట్టుబడులు, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వంతో ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం హైదరాబాద్ సమీపంలోని రుద్రారంలో టీటీడీఐ సర్జ్ అరెస్టర్స్ తయారీ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తుంది. వీటితో పాటు పవర్ ట్రాన్స్ఫార్మర్స్, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్స్, గ్యాస్ ఇన్సులేటెడ్ స్విచ్‌గేర్ (జీఐఎస్) తయారీ సామర్థ్యాన్ని విస్తరించడానికి ఇప్పటికే అక్కడ ఉన్న ఫ్యాక్టరీలను అప్‌గ్రేడ్ చేయనుంది.ఈ ప్రాజెక్ట్ కు రూ. 562 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నారు. అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించే ఈ కొత్త ఫ్యాక్టరీ విద్యుత్ రంగంలో పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడంతో పాటు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది. రుద్రారంలో ఇప్పటికే రెండు ఫ్యాక్టరీలను విజయవంతంగా నిర్వహిస్తున్న టీటీడీఐ, ఈ కొత్త పెట్టుబడితో మూడో ఫ్యాక్టరీ నెలకొల్పనుంది. ప్రస్తుతం ఉన్న ఫ్యాక్టరీల సామర్థ్యాన్ని విస్తరించనుంది. టోక్యోలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమక్షంలో తోషిబా కార్పొరేషన్ ఎనర్జీ బిజినెస్ డైరెక్టర్ హిరోషి కనెటా, రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేష్ రంజన్, టీటీడీఐ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ హిరోషి ఫురుటా ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక పరివర్తనలో దేశంలోనే తెలంగాణ ముందు వరుసలో ఉందని అన్నారు. పరిశ్రమల భాగస్వామ్యాలు, వ్యూహాత్మక సహకారాలతో అన్ని రంగాల్లో ప్రపంచ పెట్టుబడిదారులను ఆకర్షిస్తోందని అన్నారు. కొత్త పెట్టుబడులకు తోషిబా చేసుకున్న ఒప్పందం పారిశ్రామిక రంగంలో కొత్త ఉత్సాహమిస్తుందని అన్నారు. టీటీడీఐ చైర్మన్ హిరోషి ఫురుటా తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలు తమను ఆకట్టుకున్నాయన్నారు. కొత్త ఆవిష్కరణల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత తెలంగాణను పెట్టుబడుల గమస్థానంగా మార్చుతున్నాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ఉత్సాహంతో ఉన్నట్లు చెప్పారు.

## సోనియా, రాహుల్‌లు బెయిల్ మీద ఉన్న నిందితులు

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్ ఏప్రిల్ 18 నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించి రూ.2 వేల కోట్లు కాజేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నించిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. 2011లో యుపిఏ ప్రభుత్వం ఉన్నప్పుడే ఈ కేసులో సిబిఐ దర్యాప్తు ప్రారంభమందన్నారు. కేసు నమోదైనప్పుడే.. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు బెయిల్ పొందారని, సోనియా, రాహుల్‌లు బెయిల్ మీద ఉన్న నిందితులని సంచలన వ్యాఖ్యలు చేశారు. నేషనల్ హెరాల్డ్ కేసుతో బిజెపికి ఎలాంటి సంబంధం లేదని.. భారతీయ చట్టాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు వర్తించవా అని ప్రశ్నించారు. 12 ఏళ్ల విచారణ తర్వాత నేషనల్ హెరాల్డ్ కేసులో ఛార్జిషీట్ దాఖలైందని తెలిపారు.

# అలుపెరుగని పోరాట యోధుడు

భారతదేశంలో సర్దార్‌లుగా పేరొందిన ప్రముఖులలోఒకరు సర్దార్ వల్లభభాయి పటేల్. మరొకరు సర్దార్ గౌతు లచ్చన్న. ఒకరిది దేశస్థాయిలో, మరొకరిది రాష్ట్ర స్థాయిలో రాణించారు. సర్దార్ అంటే సేనాని. స్వాతంత్ర్యోద్యమ పోరాట వీరునిగా ఎన్నో ఉద్యమాలు నడిపిన కురువృద్ధుడు సర్దార్ గౌతు లచ్చన్న. జమీందారీ వర్గాల వ్యతిరేక పోరాట వీరునిగా ప్రజాహృదయాలలో లచ్చన్న స్థానం చెక్కు చెదరనిది. గౌతు లచ్చన్న (ఆగష్టు 16, 1909 – ఏప్రిల్ 19, 2006) సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్దార్. సర్దార్ గౌతు లచ్చన్న, వి.వి.గిరి, నేతాజి సుభాష్ చంద్రబోస్, జయంతి ధర్మతేజ, మొదలగు అనేకమంది జాతీయ నాయకులతో కలిసి భారత దేశ స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొని, అనేక పర్యాయాలు జైలుకు వెళ్ళారు. ప్రకాశం పంతులు, బెజవాడ గోపాల రెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి నిర్వహించిన లచ్చన్న, మద్యపాన నిషేధం విషయంలో ప్రకాశం పంతులుతో విభేదించి, అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి, ప్రకాశం ప్రభుత్వ పతనానికి కారణభూతుడయ్యారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు మద్దతు ప్రకటించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకు నాటి ఉద్యమ నేత మర్రి చెన్నారెడ్డితో చేతులు కలిపారు. తెలంగాణా రాష్ట్ర అవసరాన్ని, ఔచిత్యాన్ని వివరిస్తూ పుస్తకం వ్రాశాడు. ఇందిరాగాంధి అత్యవసర పరిస్థితి విధించినప్పుడు వ్యతిరేకించి, స్వేచ్ఛ కోసం పోరాడారు. చౌదరి చరణ్ సింగ్, జయప్రకాష్ నారాయణ, మసాని లతో కలిసి పనిచేశారు. తెలుగులో మంచి ఉపన్యాసకుడుగా, రాజాజి ఉపన్యాసాల అనువాదకుడిగా, చరిత్ర ముద్ర వేయించుకున్న బడుగువర్గ పోరాట యోధుడు లచ్చన్న. సర్దార్ గౌతు లచ్చన్న. ఉత్తర కోస్తా కళింగసీమలో ఉద్దానం ప్రాంతాన (నాటి గంజాం జిల్లా) సోంపేట తాలూకాలో బారువా అనే గ్రామంలో 1909 ఆగష్టు 16వ తేదీన ఒక సాధారణ బీద గౌడ కుటుంబములో గౌతు చిట్టయ్య, రాజమ్మ దంపతులకు జన్మించారు. బారువాలో గల ప్రాథమిక పాఠశాలలో 1916లో చేరి, పాఠశాలలో 8 వ తరగతి వరకు చదివి, ప్రక్కనే ఉన్న మందసా రాజావారి హైస్కూల్లో 9 వ తరగతిలో చేరి, పరీక్ష తప్పాడు. శ్రీకాకుళంలో ఉన్నత పాఠశాలలో చేర్పించగా, అక్కడ జగన్నాథం పంతులుగారి ఇంటిలో ఉండి చదువు సాగించారు. ఆ స్కూల్లో డ్రిల్ మాష్టారు నేమాని నరసింహామూర్తి శిక్షణలో జాతీయ భావాల్ని అలవర్చుకున్నారు. లచ్చన్నకు ఆనాటికి 21 సవంత్సరాలు. 1929–30 విద్యా సంవత్సరం మెట్రిక్యులేషన్ చదువుతుండగానే 21వ ఏట గాంధీజీ పిలుపువిని విద్యకు స్వస్తి చెప్పి స్వాతంత్ర్యోద్యమంలో దూకారు. 1930లో మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహానికి పిలుపినిచ్చారు. దీనికి ప్రభావితుడైన లచ్చన్న బారువా సమీపంలో ఉన్న సముద్రపు నీరుతో ఉప్పు తయారుచేసి ఆ డబ్బుతో ఆ ఉద్యమాన్ని నడిపారు. విదేశీ వస్తు బహిష్కరణోద్యమంలో పాల్గొని అందరూ చూస్తుండగానే తన విలువైన దుస్తులను అగ్నికి అహుతి చేశారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొంటున్నప్పుడు లచ్చన్నను అరెస్టు చేసి టెక్కలి, నరసన్నపేట సబ్ జైళ్లల్లో నలభై రోజులు ఉంచారు. కోర్టు తీర్పు మేరకు మరో నెల రోజుల శిక్షను అతను బరంపురం జైల్లో అనుభవించవలసి వచ్చింది.1932 వ సంవత్సరంలో శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొంటున్న లచ్చన్నను రాజమండ్రి జైల్లో ఐదు మాసాలు ఉంచారు. అంటరానితనం నిర్మూలన. అంటరానితనం మీద కత్తి ఝుళిపించాడు లచ్చన్న. అతను నడిపిన హరిజన సేవా సంఘాలు, చేపట్టిన హరిజన రక్షణ యాత్రలు ప్రజలను బాగా ప్రభావితం చేశాయి. బారువా గ్రామ వీధుల్లో యువజనులను వెంట వేసుకొని భజన గీతాలు పాడుతూ వెళుతుంటే గ్రామమంతా దద్దరిల్లుతున్నట్లు కనిపించేది. సవర్ణులలో ఆశ్చర్యం, హరిజనులలో ఆశలు రేకెత్తించేవి.రాత్రి పాఠశాలలు నిర్వహించి బడుగువర్గాల విద్యాభివృద్ధికి అతనెంతో కృషి చేశాడు. హరిజనులకు దేవాలయాలలో ప్రవేశం కలిగించారు. లచ్చన్న చేసిన ఆర్థిక సహాయంతో కుశాగ్రబుద్ధులైన ఎందరో హరిజన విద్యార్థులు ఉన్నత స్థానాల నలంకరించారు. ఆచార్య గోగినేని రంగాతో లచ్చన్న స్నేహం రాష్ట్ర రాజకీయాలలో ఒక నూతన శకాన్ని ఆరంభించింది. మహాత్మాగాంధీ, పండిట్ నెహ్రూ గురుశిష్య సంబంధం లాంటిదే రంగా– లచ్చన్నల సంబంధం. 1935లో రాష్ట్రంలో కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ శాఖ ఏర్పడినప్పుడు దానికి అతను సభ్యుడుగా ఎన్నికయ్యాడు. ఆ రోజుల్లో రైతు సంఘాలు కాంగ్రెస్ పార్టీలోని అంగాలే. 1939లో త్రిపురలో జరిగిన అఖిలభారత కాంగ్రెస్ మహాసభ, కిసాన్ సభలను ఆంధ్రలోని పలాసాలో జరపాలని తీర్మానించారు. రాహుల్ సాంకృత్యాయన్ ఈ సభలకు అధ్యక్షత వహించారు. ఈ సభలు జయప్రదం కావడానికి ప్రధానకారకుడు లచ్చన్నే. దీనితో ఆయన పేరు, ఆయన కార్యదీక్ష దేశమంతటా తెలిసింది. లచ్చన్న అనేక కిసాన్ ఉద్యమాలు నడిపి ఆ రోజుల్లో జమీందార్ల పక్కల్లో బల్లెంగా తయరైనారు. 1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న లచ్చన్నను ప్రభుత్వం అతి ప్రమాదకరమైన వ్యక్తిగా గుర్తించి, ఆయనను పట్టి యిచ్చిన వారికి పదివేల రూపాయల బహుమతిని ప్రకటించింది. చివరకు ప్రభుత్వమే అతనిని బంధించి మూడేళ్ళు జైల్లో ఉంచి 1945 అక్టోబరులో విడుదల చేసింది. ఆనాటి నుంచి లచ్చన్న ఆంధ్ర అగ్రనాయకులలో ఒకరైనారు. 1947లో లచ్చన్న ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కు రాష్ట్ర శాఖ అధ్యక్షులయ్యారు. 1950లో ఆచార్య గోగినేని రంగా కృషి కార్ లోక్ పార్టీని స్థాపించినప్పుడు అందులో లచ్చన్న ప్రధాన పాత్ర పోషించాడు. 1953 అక్టోబరు 1 న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. మద్రాసు ప్రభుత్వం నుంచి ఆంధ్రులకు రావలసిన ఆస్తుల విభజనను పరిశీలించడానికై ఏర్పడిన ఆంధ్రసంఘంలో కాంగ్రెస్ నుంచి నీలం సంజీవరెడ్డి, ప్రజా పార్టీ నుంచి తెన్నేటి విశ్వనాథం, కృషి కార్ లోక్ పార్టీనుంచి లచ్చన్న సభ్యులు. ప్రకాశం పంతులు మంత్రివర్గంలో, బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గం లోనూ, లచ్చన్న మంత్రిగా పనిచేశారు. 1961లో రాజాజీ ఏర్పాటు చేసిన స్వతంత్ర పార్టీకి ఆంధ్రప్రదేశ్ శాఖకు సర్దార్ గౌతు లచ్చన్న అధ్యక్షుడు. 1978లో లచ్చన్న ఆంధ్రప్రదేశ్ శాసనసభలో అధికార ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నాడు. పబ్లిక్ అక్కౌంట్స్ ఛైర్మన్ గా ఆ రోజుల్లో పనిచేశారు. కొంతకాలం బహుజన పార్టీలో పనిచేసిన లచ్చన్న ఆ తరువాత అన్ని రాజకీయ పార్టీలతో తెగతెంపులు చేసుకుని, పార్టీలకు అతీతంగా బడుగు వర్గాల సంక్షేమానికి కృషి చేస్తూ వచ్చారు.

# బాల గేయ సాహిత్య ఆద్యులు

బాల సాహిత్యరచయితల్లో ప్రథముడిగా, ప్రముఖుడి గా భావించ బడతారు గిడుగు వెంకట సీతాపతి. 1800 సంవత్సరానికి పూర్వం బాల సాహిత్యమనేది ఎక్కువగా కనిపించేది కాదు. ఉన్నా అది లిఖితం కానిదే. జానపద సాహిత్యంలో అంతర్భాగమై ఉండేది. 1819లో పిల్లల కోసం విక్రమార్కుని కథలు పుస్తకం అచ్చయ్యింది. ఆనాటి నుంచి బాలసాహిత్యం ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన సాహిత్యంగా వచ్చింది. 20వ శతాబ్ది ప్రారంభంలో అధునిక తెలుగు సాహిత్యంలో వివిధ ప్రక్రియలు ఆంగ్ల భాషా సాహిత్య ప్రభావ కారణంగా పరిణమించినట్లే బాలసాహిత్య ప్రక్రియ కూడా ఆంగ్ల సాహిత్య ప్రభావం వల్ల వచ్చింది. పిల్లలు చదివి అర్థం చేసుకో గల సాహిత్యం ఈ వికాస దశలోనే వెలువడింది. బాల సాహిత్యంతో గిడుగు వెంకట సీతాపతికి విడదీయ రాని సంబంధం ఉంది. సీతాపతి 1885వ సంవత్సరం జనవరి28 వ తేదీన విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం తెలుగు వ్యావహారిక భాషోద్యమసారధి అయిన గిడుగు వెంకటరామ మూర్తి దంపతులకు జన్మించారు. మద్రాసు క్రైస్తవ కళాశాలలో చరిత్రలో పట్టభద్రులై కొంతకాలం పర్లాకిమిడిలో చరిత్ర ఉపన్యాసకులుగా పని చేశారు. వ్యావహారిక భాషోద్యమం లోను, సవర భాషోద్దరణ లోను తండ్రికి కుడిభుజంగా నిలిచి విశేషానుభవం గడించారు. రైతుబిడ్డ, స్వర్గసీమ, పల్నాటి యుద్ధం, భక్తిమాల వంటి కొన్ని చలనచిత్రాల్లోను మరియు కొన్ని నాటకాల్లోను నటించారు. మాగంటి బాపినీడు సంపాదకత్వంలో వెలువడిన ఆంధ్ర సర్వస్వానికి అనేక వ్యాసాలు రాశారు. తెలుగులో భాషాసమితి ఏర్పడినప్పుడు తెలుగు విజ్ఞాన సర్వస్వానికి ప్రధాన సంపాదకుడిగా నియమితులయ్యారు. చరిత్ర – రాజనీతి శాస్త్ర సంపుట సంపాదక వర్గంలో ప్రముఖ పాత్ర పోషించారు. సూర్యరాయాంధ్ర నిఘంటువు చివరి దశలో ఆయన సంపాదకత్వం వహించారు. ఆయన రచనల్లో ముఖ్యమైనవి భారతీ శతకం, సరస్వతీ విలాసం, కొద్దిమొర్ర కువలయావళీ నాటిక మొదలై నవి. బైబిల్ మూడు సువార్తల్ని సవర భాషలోకి అనువదించారు. కేంద్ర సాహిత్య అకాడమీ వారి అభ్యర్థనపై తెలుగు సాహిత్య చరిత్రను ఇంగ్లీషులోకి అనువదించారు. ‘‘ తెలుగులో చంధోరీతులు’ అనే గ్రంథానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి పురస్కారం లభించింది. ఆయనను ఆంధ్రవిశ్వకళా పరిషత్ కళా ప్రపూర్ణ బిరుదుతో గౌరవించింది. గిడుగు ఇంగ్లీషు రచనల్లోని విశిష్టతను గుర్తించి వాషింగ్టన్‌లోని అంతర్జాతీయ అకాడమీ డి.లిట్ ప్రదానం చేసింది. సీతాపతి రాసిన రచనలన్నీ ఒక ఎత్తు కాగా, బాలల కోసం సృష్టించిన సాహిత్యం మరొక ఎత్తు. ఈయన చిలకమ్మ పెళ్లి, ఎలుకా – పిల్లి, రైలుబండి, ఈగా–సాలీడు మొదలైన రచనలు 1907–1909 మధ్యకాలంలో ‘వివేకవతి’ పత్రికలో ప్రచురిత మయ్యాయి. ఆనాడు బాలగేయాలకు అసలు ఆదరణే వుండేది కాదు. రాతలు కాకుండా పిల్లలు మెచ్చేవి చిరకాలం మనసులో నిలిచే కథలు, కబుర్లు తేలిక భాషలో చెప్పాలనేవారు సీతాపతి. తర్వాత 1940 సంవత్సరంలో సీతాపతి ‘‘భారతి’ సాహిత్య మాస పత్రికకు సంపాదకులై నప్పుడు బాలలకోసం ఉపయుక్త రచనలు చేయమని కవులకు, రచయితలకు ప్రబోధించారు. అలా ప్రేరేపితులైన,నూతనోత్సాహ భరితులైన కవులు, రచయితలు బాలల కోసం రాసిన గేయాల్ని గేయకథల్ని, చిన్న కథల్ని 1955 సంవత్సరంలో ‘బాలానందం’ అనే అనే శీర్షికతో పుస్తకరూపంలో ముద్రించారు. 1958 సం.లో బాలవినోదం అనే గేయసంపుటాన్ని ప్రచురించారు. కేంద్ర ప్రభుత్వ సహాయంతో రాష్ట్ర ప్రభుత్వం స్థాపించిన బాలసాహిత్య రచనాలయాల్ని నిర్వహించి యువ రచయితలకు శిక్షణ కూడా యిచ్చారు. ఎందరో, కవులకు రచయితలకు మార్గ దర్శకులయ్యారు. పల్నాటి యుద్ధం(1947), భక్తి మాల(1941), రైతు బిడ్డ(1939), పంతులమ్మ(1943), మాలపిల్ల (1938) తదితర తెలుగు సినిమాలలో నటించారు. ఆయన ఏప్రిల్ 19, 1969లో హైదరాబాదులో తుది శ్వాస విడిచారు.

# జీవపరిణామ సిద్ధాంతకర్త

డార్విన్ పేరును తలుచుకుంటే ఎవరికైనా వెనువెంటనే గుర్తుకు వచ్చేది పరిణామ సిద్ధాంతం. భూమిపై జీవజాలం ఏ విధంగా పరిణామక్రమం చెందినది అనే విషయముపై పరిశోధనలు చేసి, జీవ పరిణామ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు అయన. ప్రకృతిలో జీవజాతులు వేటికవే ఏక కాలంలో రూపొందినట్లు ఎంతో కాలం నుండి నమ్ముతూ వస్తున్న ప్రజానీకానికి – అదంతా వాస్తవం కాదని ఒక మాతృక నుంచి సకల జీవరాశులు క్రమానుగతంగా పరిణామం చెందుతూ ఏర్పడతాయని, ఈ చర్య అనంతంగా కొనసాగుతూ ఉంటుందని మొట్ట మొదటి సారిగా వివరించినవాడు చార్లెస్ డార్విన్ మాత్రమే. వానరుని నుంచి నరవానరుడు, నరవానరుని నుంచి నరుడు పరిణామ పరంగా ఉద్భవించాడని తెలిపి సంచలనం రేపిన ప్రకృతి శాస్త్రవేత్త చార్లెస్ డార్విన్. చార్లెస్ రాబర్ట్ డార్విన్ (ఫిబ్రవరి 12, 1809 – ఏప్రిల్ 19, 1882) ఇంగ్లాండుకు చెందిన ప్రకృతివాది. డార్విన్ 1809 ఫిబ్రవరి 12న ఇంగ్లండులోని ష్రూస్‌బరీలో జన్మించాడు. వైద్యుడైన తండ్రి అన్ని సదుపాయాలూ సమకూర్చినా చదువులో రాణించలేదు. ఆయనను మంద బుద్ధిగా ఉపాధ్యాయులు భావించేవారు. ఆయన చిన్ననాటి నుండి కీటకాలను, ఖనిజాలను సేకరిస్తూ రసాయనిక శాస్త్రంలో పరిశోధనలు చేస్తూ ఉండేవాడు. 16 యేండ్ల వయస్సులో వైద్య విద్యను చదవటం కోసం ఆయనను ఎడిన్ బర్గ్ విశ్వ విద్యాలయంలో చేర్పించారు. కాని మత్తు మందులు లేకుండా చేస్తున్న ఆపరేషన్లను చూచి, ఆ చిత్రహింసకు ఆయన కలత చెంది వైద్య విద్యపై మనసు పెట్టి చదవలేక పోయాడు. ఏదో ఒక డిగ్రీ సంపాదించాలనే తండ్రి కోరికపై కేంబ్రిడ్జ్‌లో తత్త్వశాస్త్ర అధ్య అధ్యయనంలో చేరినా అక్కడా అదే పరిస్థితి. అక్కడి ప్రొఫెసర్ ఓసారి అతడికి ‘బీగల్’ అనే ఓ నౌక కెప్టెన్ కు పరిచయం చేశాడు. వివిధ దేశాల్లో, దీవుల్లో ఉండే జీవుల పరిశీలనకు అవకాశం ఉంటుందనే ఆలోచనతో డార్విన్ తన తండ్రి వద్దంటున్నా వినకుండా ఆ ఓడ ఎక్కేశాడు. ఆ నౌకాయానంలో డార్విన్ అనేక ప్రాంతాల్లో మొక్కలు, రాళ్లు, శిలాజాలు, కీటకాలు, జంతువులను పరిశీలించి చాలా నమూనాలను సేకరించి ఇంటికి పంపుతూ వచ్చాడు. ఆ పరిశీలనల ఆధారంగానే జీవజాతుల పరిణామ క్రమంపై పుస్తకం రాశాడు. 150 సంవత్సరాల క్రితం రాసిన ఈ గ్రంథం ఇప్పటికీ ప్రామాణికంగా నిలిచి ఉంది. జీవుల్ని ఏదో అతీత శక్తి ఏకకాలంలో సృష్టించ.లేదని, అవి వివిధ దశల్లో స్వాభావిక ఎంపిక ద్వారా పరిణామం చెందాయని డార్విన్ సిద్ధాంతం చెబుతుంది. ఇది ఇప్పటి మైక్రో బయాలజీ, జెనిటిక్స్, మాలిక్యులర్ బయాలజీలను సంఘటిత పరచడంలోనూ, డీఎన్ఏ పరీక్షల్లోనూ ప్రముఖ పాత్ర వహిస్తోంది. చార్లెస్ డార్విన్ ప్రతిపాదించిన డార్విన్ జీవపరిణామ సిద్ధాంతం భూమి మీది జీవుల పరిణామ క్రమాన్ని తెలియజేస్తుంది. ఆధునిక జీవ శాస్త్రంలో “డార్వినిజం” చాలా మార్పు తెచ్చింది. మూఢ నమ్మకాలను విభేదించడంలో కూడా డార్వినిజం కీలక పాత్ర పోషించింది. మనిషి ఒక రకమైన కోతి జాతి నుంచి పరిణామం చెందుకుంటూ వచ్చాడని, మనిషిని దేవుడు సృష్టించలేదన్న సిద్ధాంతాన్ని తెర మీదకు తెచ్చింది. ఇప్పుడు కూడా సృష్టివాదం పేరుతో డార్వినిజాన్ని వ్యతిరేకించే వాళ్ళు ఉన్నారు. డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం మార్క్సిస్ట్ చారిత్రక భౌతికవాద రచనలకి కూడా ఊపిరి పోసింది. మలేషియా నుంచి రసెల్ వాలేస్ (1823– 1913) అనే వ్యక్తి పంపిన సిద్ధాంత వ్యాసం డార్విన్ వ్యాసం ఒకే విధంగా ఉన్నాయి. డార్విన్ 1844లో తన రచనను, వాలేస్ పంపిన వ్యాసాన్ని లియన్ సొసైటీ జర్నల్‌కు అందచేశాడు. 1858 జూలై 15న శాస్త్రవేత్తల సమావేశం జరిగింది. ఇరువురి వ్యాసాలు పరిశీలించారు. 1844లో డార్విన్ మొదలు పెట్టగా, వాలేస్ 1858లో రాశాడు. కనుక డార్విన్ ముందు రాసినట్టు నిర్ధారించారు. ప్రస్తుతం ప్రపంచంలో కనబడుతున్న రకరకాల ప్రాణులు మొదటి నుంచీ లేవనేది ఈ సిద్ధాంతం యొక్క ప్రధానమైన వాదన. కుక్కలూ, నక్కలూ, తోడేళ్ళూ ఒక జాతివనీ, పిల్లులూ, చిరత పులులూ, పెద్ద పులులూ, సింహాలూ మరొక జాతికి చెందినవనీ, గుర్రాలూ, గాడిదలూ, జీబ్రాలూ ఒకలాంటివే. గతంలో వీటికి తలొక “పూర్వీకుడూ” ఉండి ఉండాలి. ఇంకా వెనక్కెళితే ఈ “ఆదిమ” శునకానికీ, మార్జాలానికీ, అశ్వానికీ జన్మనిచ్చిన మరేదో మృగం ఉండి ఉంటుంది. ఇంకా ప్రాచీన యుగంలో ఈ క్షీరదాలకీ, తక్కిన చేపలూ, తాబేళ్ళూ, జలచరాలూ, పక్షులూ అన్నిటి ఆవిర్భావానికీ దారితీసిన ప్రాణి ఏదో ఉండే ఉంటుంది. వీటిలో కొన్ని శాకాహారులుగా, మరికొన్ని మాంసాహారులుగా రూపొందడానికి భౌతిక ప్రేరణలూ, పర్యావరణ పరిస్థితులే కారణాలు అయి ఉంటాయి. ఇన్నిరకాల ప్రాణులు “వాటంతట అవే” ఎలా ఉద్భవిస్తాయని వీరి వాదన సాగిపోతుంది. ఉదాహరణకు ఆఫ్రికాలో పుట్టుకొచ్చిన మానవ జాతి క్రమంగా ఉత్తర దిశగానూ, తక్కిన ప్రాంతాలకీ విస్తరించిందని శాస్త్రవేత్తలు ఊహిస్తున్నారు. ఉష్ణోగ్రత దృష్ట్యా తొలి మానవులు నల్లని రంగులో ఉండి ఉంటారని అనుకోవచ్చు. ఉత్తరాన ఎండపొడ తక్కువగా పడే ప్రాంతాలకు వెళ్ళినవారి చర్మం తెల్లగా మారక తప్పలేదు. పూర్తిగా నల్లరంగులో ఉన్న ఒక మానవ సమూహం తెల్లగా మారి పోవడానికి 20 వేల సంవత్సరాలు సరిపోతాయని అంచనా. తక్కిన జంతువుల సంగతి ఎలా ఉన్నా, ఒక్క మనిషి జాతినే తీసుకుంటే, చర్మం రంగూ, ముఖ కవళికలూ అన్నీ మెల్ల మెల్లగా మారడానికి జీవపరిణామ ప్రక్రియలే కారణమని రుజువు అవుతోంది. సరిగ్గా ఆ సమయంలోనే ఆల్ఫ్రెడ్ రస్సెల్ వాలెస్ అనే మరో శాస్త్రవేత్త కూడా డార్విన్ చెప్పిన సిద్ధాంతాన్నే వెలువరించాడు. డార్విన్ కు ఉత్తరం కూడా రాసాడు. 1858 లో వీరిద్దరూ సంయుక్తంగా ఒక పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. కూడా! 1859 లో ప్రపంచ ప్రసిద్ధి పొందిన “ది ఆరిజన్ ఆఫ్ స్పీసిస్ ఆఫ్ నేచురల్ సెలక్షన్” పుస్తకాన్ని చార్లెస్ డార్విన్ వెలువరించాడు. ఈ పుస్తకం విడుదలైన రోజునె అన్ని ప్రతులూ అమ్ముడు పోయి సరికొత్త రికార్డును సృష్టించింది.పరిణామ సిద్ధాంతం జీవజాతుల మధ్య సంఘర్షణ ఉంటుంది. సజాతి సంఘర్షణ, విజాతి సంఘర్షణ, ప్రకృతిలో సంఘర్షణ. ఈ సంఘర్షణలో నెగ్గినవే ప్రకృతి ఎన్నిక చేసిన సార్థకమ జీవులు. ఇవే మనుగడను సాగిస్తాయి. ఈ జీవులలోని వైవిధ్యాలే తరాలు మారుతూ పోగా కొత్త జాతుల ఉత్పన్నానికి మూలాధారాలు అవుతాయి. ఇది సంక్షిప్తంగా డార్విన్ పరిణామ వాదం. అయితే సృష్టి సిద్ధాంత వాదులు ఈయన వాదనను సమర్థించరు. అయితే బైబిల్ లో చెప్పినట్లు ఏడు రోజుల లోనే సమస్త సృష్టి, సకల జీవ జలాలు రూపొందించ బడినాయని చెబితే మాత్రం నమ్మడం కష్టం.చార్లెస్ డార్విన్ స్వంత దేశమైన బ్రిటన్ లో డార్వినిజం ఎన్నో ప్రశంశలు అందుకుంది. డార్వినిజం ప్రపంచంలో ఎంతో మంది భౌతిక శాస్త్రవేత్తలని, జీవ శాస్త్రవేత్తలని ప్రభావితం చేసి అధునిక భౌతిక శాస్త్ర విజ్ఞానాన్ని ఎన్నో మలుపులు తిప్పింది. అయితే కొన్ని క్రైస్తవ, ఇస్లామిక్ దేశాలలో డార్వినిజం చాలా వివాదాస్పదమైంది. సృష్టి వాదాన్ని వ్యతిరేకించడం దైవ ద్రోహం అని మతవాదుల వాదన. కొన్ని ఇస్లామిక్ దేశాలలో ఈ సిద్ధాంతాన్ని నిషేదించారు. ఈ సిద్ధాంతం తప్పని, జీవ పరిణామక్రమం జరగలేదని వాదించే వారు కూడా ఉన్నారు. ఈయన 74 యేండ్ల వయస్సులో మృతి చెందాడు. సర్ ఐజాక్ న్యూటన్ సమాధి దగ్గరే ఆయన కూడా సమాధి చేయ బడింది. డార్విన్ లేకపోయినా ఆయన ప్రతిపాదించిన జీవ పరిణామ సిద్ధాంతం ఎప్పటికీ నిలిచే ఉంటుంది.

## టెట్ తో కలిసి డీఎస్సీ

విజయవాడ, ఏప్రిల్ 18, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈసారి డీఎస్సీని పక్కా ప్రణాళికతో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. అందుకు తగ్గట్టుగానే ముందస్తు ఏర్పాట్లు చేస్తోంది. ఈసారి దరఖాస్తులను రెండు విభాగాలుగా స్వీకరించబోతున్నారని తెలుస్తోంది. డీఎస్సీకి అప్లై చేయాలనుకునే వాళ్లు కచ్చితంగా కొన్ని విషయాలపై అవగాహన కలిగి ఉండాలి. లేకుంటే తప్పులో కాలు వేస్తారు. అంతే కాకుండా అన్ని సర్టిఫికెట్లు కూడా స్కాన్ చేసి పెట్టుకోవాలి. దరఖాస్తు టైంలోనే వాటిని అప్‌లోడ్ చేయాలి. సాధారణంగా డీఎస్సీలో విజయం సాధించిన తర్వాత పోస్టింగ్ తీసుకునే టైంలో సర్టిఫికేట్ల వెరిఫికేషన్, పాఠశాల ఎంపికను పూర్తి చేస్తారు. కానీ ఈసారి ముందుగానే పాఠశాల ఎంపికను ఇస్తున్నారు. డీఎస్సీకి దరఖాస్తు చేసుకునే టైంలోనే మీరు ప్రభుత్వం, పురపాలక, పంచాయతీరాజ్, ఆదర్శపాఠశాలలు, ఏపీఆర్జేసీ, సంక్షేమ శాఖ నిర్వహించే పాఠశాల్లో దేనిలో ఆసక్తి చూపిస్తారో చెప్పాల్సి ఉంటుంది. దీనికి ప్రయార్టీ ఇస్తారు. దీని ఆధారంగా మీరు డీఎస్సీలో ఎంపికైన తర్వాత పోస్టింగ్ ఇస్తారు. తర్వాత మార్చుకోవడానికి వీలు ఉండదు. దీన్ని డీఎస్సీ అప్లికేషన్ పార్ట్ ఏలో పెడుతున్నారు. ఇక పార్ట్ బీలో మీ వివరాలు నమోదు చేసి సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఏడో తరగతి నుంచి బీఈడీ వరకు అన్ని సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేయాలి. దీంతోపాటు కుల, పీహెచ్, ధ్రువీకరించే సర్టిఫికెట్లను కూడా సిద్ధం చేసుకోవాలి. అందుకే ముందుగానే వీటిని సిద్ధం చేసుకోవడం ఉత్తమం అని అధికారులు చెబుతున్నారు. నోటిఫికేషన్ వచ్చిన తర్వాత రెవెన్యూ ఆఫీసులు కిక్కిరిసిపోతాయని అంటున్నారు. ముందుగానే అప్లై చేసుకొని సర్టంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు. మొదటి నుంచి చెబుతున్నట్టుగానే 16,347 ఉద్యోగాలతో నార్మల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తారు. ఈ మధ్య ప్రకటించిన 2,260 ప్రత్యేక విద్య టీచర్ పోస్టులను తర్వాత భర్తీ చేస్తారు. ఈ రెండింటిని కలపడం లేదని ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. ప్రిపేర్ అయ్యేందుకు స్పెషల్ బీఈడీ విద్యార్థులకు సమయం ఇచ్చేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. వారం రోజుల్లో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్న ప్రభుత్వం 45 రోజుల్లో ప్రక్రియ పూర్తి చేయనుంది. టెట్ పెట్టి చాలా కాలం అవుతున్నందున రెండూ కలిపి నిర్వహించాలని డిమాండ్ అభ్యర్థుల నుంచి వస్తోంది. కానీ ప్రభుత్వం మాత్రం కేవలం డీఎస్సీ మాత్రమే నిర్వహించాలని చూస్తోంది. ఇప్పటికే ఆలస్యమైనందున రెండింటినీ కలిపే ఆలోచన లేనట్టుగానే చెబుతోంది.

# నిధుల కొరతతో నీరసిస్తున్న వర్శిటీలు

దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేది యువత. అలాంటి యువత ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, ఉన్నత భావాలు కలిగినటువంటి వ్యక్తులుగా తీర్చిదిద్దేది విశ్వవిద్యాలయాలలోనే. ఒకప్పుడు విశ్వవిద్యాలయాలు అంటే భారతదేశంలో నలంద, తక్షశిల గుర్తుకొచ్చేవి. ప్రపంచంలోనే అంత పేరు ఉన్నటువంటి విశ్వవిద్యాలయాలు అవి. ఇప్పుడు అటువంటి పరిస్థితి లేదు. ప్రస్తుతం దేశంలోని విశ్వవిద్యాలయాలు అభివృద్ధికి నోచుకోలేకపోతున్నాయి. దానికి ప్రధాన కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాల అభివృద్ధికి సరియైన నిధులను కేటాయించడం లేదనేది వాస్తవం. ప్రస్తుతం ఉన్నటువంటి విశ్వవిద్యాలయాలు వివిధ రకాల విద్యార్థులు, వారి భావజాలలకు, సంఘర్షణలకు, రాజకీయాలకు కేంద్ర బిందువులుగా మారాయి. ఎక్కడ చూసినా ఖాళీ తరగతి గదులు, అనేక సమస్యలతో సతమతమవుతున్నటువంటి వసతి గృహాలు, పరికరాలు లేని పరిశోధన కేంద్రాలు దర్శనమిస్తాయి. నిత్యం ఘర్షణలతో అట్టుడుకుపోతున్నటువంటి విశ్వవిద్యాలయాలు కనిపిస్తాయి. దేశంలోని దాదాపుగా అన్ని విశ్వవిద్యాలయాలు అభివృద్ధికి అందనంత దూరంలో ఉన్నాయి. బోధనలోను, పరిశోధనలోను ప్రత్యేకతను కలిగినటువంటి విశ్వవిద్యాలయాలు పూర్వవైభవాన్ని, ప్రతిష్ఠను రోజురోజుకు కోల్పోతున్నాయి. కేంద్రం ప్రకటించిన నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) 2024 ర్యాంకింగ్‌లో మన రాష్ట్రం నుండి ఏ ఒక్క విశ్వవిద్యాలయానికి కూడా మంచి ర్యాంకు లేదు. మొదటి 100 ర్యాంకులలో తమిళనాడుకు చెందినవి 15 ఉండగా, కర్ణాటక నుండి 11, ఆంధ్రప్రదేశ్ నుండి 5, కేరళ నుండి 4 విశ్వవిద్యాలయాలు చోటు దక్కించుకున్నాయి.

తెలంగాణలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ, ఉస్మానియా విశ్వవిద్యాలయం చోటు దక్కించుకున్నప్పటికీ ర్యాంకుల విషయంలో గతంలో కంటే కూడా ర్యాంక్ పడిపోయింది. గతంలో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి 36వ ర్యాంకు ఉండగా, ప్రస్తుతం 43కి పడిపోయింది. కర్ణాటక రాష్ట్రం బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ 2024లో ప్రకటించిన ర్యాంకులలో మొదటి ర్యాంకులో ఉండగా, న్యూఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ యూనివర్శిటీ రెండవ స్థానంలో ఉండగా, యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్ 17వ స్థానంలో ఉంది. ర్యాంక్‌ల విషయంలో ఈ విధంగా ఉంటే విశ్వవిద్యాలయాల అభివృద్ధి విషయంలో అరకొరా నిధులతో నాణ్యమైనటువంటి విద్యా పరిశోధనలు సాధ్యం కావనేటువంటి విషయం ప్రస్ఫుటమైంది. ఈ సంవత్సరం బడ్జెట్ కేటాయింపుల్లో విశ్వవిద్యాలయాలకు మొండి చేయి చూపిస్తూ, వర్శిటీలపై పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనేటువంటి ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం ఏర్పాటు చేసిన స్కిల్ యూనివర్శిటీ మినహా, రాష్ట్రంలోని 11 విశ్వవిద్యాలయాల కలిపి 2024 2025 బడ్జెట్‌లో కనీసం రూ. 1000 కోట్లు కూడా కేటాయించకపోవడం వల్ల విశ్వవిద్యాలయాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని, అభివృద్ధికి నోచుకోలేకపోతున్నాయని విద్యావేత్తలు చెబుతున్నారు. వారు కేటాయించినటువంటి బడ్జెట్ విశ్వవిద్యాలయాల్లో పనిచేసేటువంటి ప్రొఫెసర్లు, ఉద్యోగుల జీతభత్యాలకు కూడా సరిపోవడం లేవని విమర్శలు ఉన్నాయి. విశ్వవిద్యాలయాల్లో మౌలిక వసతులు, హాస్టల్ భవనాలు సరిపోనులేకపోవడం, ఉన్నవాటికి పదేపదే రిపేర్లు రావడం, వాటికి రిపేరు చేయించేందుకు, అభివృద్ధి పనులకు నిధులు లేకపోవడం వల్ల విశ్వవిద్యాలయాల్లో అభివృద్ధి ఆశించినంత జరగడం లేదు. నిధులు లేని కారణంగా కొత్త కోర్సులు, కొత్త ప్రయోగశాలలు, కొత్త పరిశోధనలు ఆగిపోయాయి. ప్రతి విశ్వవిద్యాలయం అభివృద్ధికి సుమారు రూ. 300 కోట్ల నుంచి రూ. 600 కోట్లు నిధులు ఇవ్వాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తున్నప్పటికీ ప్రభుత్వాలు అరకొరగా మాత్రమే నిధులను కేటాయించడం వల్ల విశ్వవిద్యాలయాల ప్రతిష్ఠ మసకబారుతున్నది. ఈ విధంగా అరకొరా నిధులు పూర్తిస్థాయిలో విడుదల చేయకపోవడం వల్ల విశ్వవిద్యాలయాలు ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. తద్వారా ప్రతి సంవత్సరం జాతీయ స్థాయిలో విశ్వవిద్యాలయాలకు ప్రకటించేటువంటి ర్యాంకుల్లో విశ్వవిద్యాలయాల ర్యాంకులు దిగజారిపోతున్నాయి.

ఉదాహరణకు వందేళ్ళ చరిత్ర కలిగి ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాక్ గుర్తింపులో వెనుకబడింది. నిధుల కొరత ఒక సమస్య అయితే విశ్వవిద్యాలయాలలో వివిధ దశల్లో బోధన, బోధనేతర సిబ్బంది ఖాళీలు సుమారు 5 వేలకు పైగానే ఉన్నాయి. రెగ్యులర్ ఫ్యాకల్టీ లేక కాంట్రాక్టు, పార్ట్ టైం ఫ్యాకల్టీతో బోధనను కొనసాగిస్తున్నారు. గతంలో మాదిరిగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు లేవు. ప్రస్తుతం ప్రైవేటు విశ్వవిద్యాలయాలు ఏర్పాటు కావడంతో అవి కూడా తగ్గిపోయాయి. దీని ద్వారా కూడా విశ్వవిద్యాలయాలకు వచ్చేటువంటి ఆదాయానికి గండిపడింది. ఒకవైపు అనువైన ఫీజులు అంటూనే మరొకవైపు నచ్చిన రీతిలో ఫీజుల విధానాన్ని రూపొందించుకునేటువంటి స్వేచ్ఛను ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు ఇవ్వడంతో అడ్మిషన్లు పెరిగాయి. కొత్త కోర్సులు, కొత్త ప్రయోజనాలు కూడా దీనికి ఒక ప్రధాన కారణం. కొంతమంది విద్యార్థులు విదేశీ విద్యపై మక్కువ చూపడంతో కూడా స్వదేశంలో ఉన్నటువంటి విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు తగ్గడానికి ఇది కూడా ఒక కారణం. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాల అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులను కేటాయించాలి. రెగ్యులర్ ఫ్యాకల్టీని నియమించాలి. వీటితోపాటు విశ్వవిద్యాలయాల్లో ఉన్నటువంటి ఖాళీలను భర్తీ చేయాలి. అధ్యాపకులకు సైతం కొత్త కోర్సులు, కొత్త టెక్నాలజీకి సంబంధించినటువంటి అవగాహనను కల్పించాలి. విద్యార్థులకు తగినంత ఫెలోషిప్ అందజేయడమే కాకుండా నూతన పరిశోధనలు, నూతన ఆవిష్కరణలు కూడా జరుగుతాయి. అప్పుడే విద్యావ్యవస్థ మెరుగుపడుతుంది. ఈ విధంగా విద్యా ప్రమాణాలు పెంచినట్లయితే విద్యార్థులు వారు అనుకున్నటువంటి గమ్యాన్ని చేరగలుగుతారు. అప్పుడే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఆ దిశగా తగిన నిధులు సౌకర్యాలు పరిశోధన అవకాశాలు అందజేయడంతో పాటు, ప్రైవేటు విశ్వవిద్యాలయాలపైన నియంత్రణకు కఠినమైనటువంటి నిబంధనలు అమలు చేయాలి. అప్పుడే విశ్వవిద్యాలయాలు మెరుగుపడతాయి.

# లిక్కర్ స్కామ్... అందరూ డూమ్మాలే

విజయవాడ, ఏప్రిల్ 18,ఆంధ్రప్రదేశ్‌లో లిక్కర్ స్కాం నిందితులు సిఐడీని అసుల లెక్క చేయడం లేదు. స్కాంలో కీలక నిందితులుగా చెబుతున్న ఒక్కరంటే ఒక్కరు కూడా ఇప్పటి వరకూ పోలీసుల ఎదుట విచారణకు హాజరు కాలేదు. చాలా మమందిని విచారణకు పిలుస్తూ నోటీసులు జారీ చేస్తున్నారు. కానీ పోలీసుల నోటీసుల్ని అందుకని వాటిని గౌరవించిన వారు ఒక్కరూ లేరు. తమకు ముందుగా నిర్ణయించిన పనులు ఉన్నాయని తాము .. మీరు చెప్పిన తేదీల్లో రాలేమని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు. విజయసాయిరెడ్డికి సీఐడీ సాక్షిగా నోటీసులు జారీ చేసింది. ఆయన పద్దెనిమిదో తేదీన హాజరు కావాల్సి ఉంది. అయితే తాను పదిహేడునే వస్తానని సీఐడీ అధికారులకు సమాచారం ఇచ్చారు. హఠాత్తుగా గురువారం ఉదయం అనివార్య కారణాలతో తాను రావడం లేదని సమాచారం ఇచ్చారు. సీఐడీ అధికారులు ఈ సమాచారాన్ని సీరియస్ గా తీసుకుంటారో లేదో కానీ.. ఆయన కోసం శుక్రవారం ఎదురు చూసే అవకాశాలు ఉన్నాయి.లిక్కర్ స్కాంలో మరో నిందితుడిగా ఉన్న మిథున్ రెడ్డికి కూడా సీఐడీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. శనివారం విచారణకు రావాలని మిథున్ రెడ్డికి సీఐడీ సిట్ నోటీసులు పంపింది. ఆయనకు రిలీఫ్ ఇవ్వడానికి హైకోర్టు నిరాకరిస్తే సుప్రీంకోర్టుకెళ్లారు. అక్కడ ముందస్తు బెయిల్ లభించింది. విచారణకు సహకరించాలని సుప్రీంకోర్టు చెప్పింది. కానీ మిథున్ రెడ్డి మాత్రం శనివారం తనకు చాలా పనులు ఉన్నాయని.. ఆ పనుల్లో సీఐడీ విచారణ లేదని అంటున్నారు. రాజ్ కసిరెడ్డి కోసం సీఐడీ సిట్ అధికారులు హైదరాబాద్‌లో వెదుకుతు న్నారు. ఆయన ఇళు ,, కార్యాలయాలతో సహా బంధువుల ఇళ్లలోనూ సోదాలు చేశారు. అయితే ఆయన దొరకలేదు. ఆయనకు నాలుగోసారి నోటీసులు జారీచేశారు. హైకోర్టులో అరెస్టు నుంచి రక్షణ లభించనప్పటి నుండి రాజ్ కసిరెడ్డి పరారీలో ఉన్నారు. రాజ్ కసిరెడ్డికి ఇప్పటికే లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఆయన దేశం దాటిపోయే అవకాశాలు దాదాపుగా ఉండవు. అంతకు ముందే ఆయన విదేశాలకు వెళ్తే ఏమీ చేయలేరు..కానీ ఆయన ఎక్కడున్నారో కూడా ఎవరికీ తెలియదు.లిక్కర్ స్కాం చాలా సీరియస్ ఇష్యూ అని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. అయితే దర్యాప్తు సంస్థల్లో మాత్రం అంత దూకుడు కనిపించడం లేదు. నోటీసులు జారీ చేస్తున్నారు కానీ.. ఒక్కరంటే ఒక్కరూ హాజరు కాకపోవడం.. దర్యాప్తు సంస్థలు కూడా అతం సీరియస్ గా తీసుకోకపోవడం చర్చనీయాంశమవుతోంది.

సీబీఐకి కేసు

ఆంధ్రప్రదేశ్‌లో మద్యం విధానం పేరుతో జరిగింది ఘోరమైన దోపిడీ అని టీడీపీ మొదటి నుంచి ఆరోపిస్తోంది. మద్యం విధానం మొత్తాన్ని గుప్పిట్లో పెట్టుకుని చీప్ లిక్కర్ ను అత్యంత ఎక్కువ ధరలకు అమ్ముతూ ప్రజల్ని నిలువు దోపిడీ చేశారని అనేక సార్లు మండిపడ్డారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలో ఒక్క పాత బ్రాండ్ అమ్మకానికి లేదు. అన్నీ వైసీపీ నేతల డిస్టిలరీల్లో తయారయ్యే ఊరూపేరూ లేని మద్యాన్ని అమ్మారు. టార్గెట్లు పెట్టి మరీ అమ్మించారు. వాటిలో విష రసాయనాలు ఉన్నాయని నివేదికలు వచ్చినా పట్టించుకోలేదు. నగదు లావాదేవీలు మాత్రమే జరిపారు. మద్యం దుకాణాల్లో వైసీపీ నేతలు మాత్రమే ఉన్నారు. మద్యం తయారీ , రవాణా, అమ్మకాలు మొత్తం వైసీపీ గుప్పిట్లో ఉన్నాయి. మద్యం ఎవరు తయారు చేశారు..ఎవరి గుప్పిట్లో తయారీ ఉంది.. వంటి వివరాలన్నీ బయటకు వచ్చాయి. స్వయంగా ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి కూడా గతంలో బయట పెట్టారు. ఇప్పటికే కేంద్రానికి లెక్క లేనన్ని ఫిర్యాదులు అందాయి. ఆధారాలతో సహా టీడీపీ ఫిర్యాదు చేసింది. రఘురామ స్వయంగా ల్యాబుల్లో మద్యాన్ని టెస్టులు చేయించి రిపోర్టులు కేంద్రానికి సమర్పించారు. ఏపీ బీజేపీ అధ్యక్షురాలు ఫిర్యాదు చేశారు. గతంలో ప్రముఖ మద్యం కంపెనీలు కూడా .. కేంద్రానికి ఫిర్యాదు చేశాయి. గడిచిన ఐదేళ్లలో వివిధ శాఖల్లో జరిగిన అవినీతిపై విచారణ జరపాలని కోరినట్లు తెలిపారు. దీంతోపాటు విద్యుత్ సెక్టార్‌లో స్మార్ట్ మీటర్లు, ఖఖంల్లో భారీ కుంభకోణాలు జరిగినట్లు బీజేపీ నేతలు చంద్రబాబుకు సూచించినట్లు చెప్పారు. సాంఘీక సంక్షేమ శాఖలోనూ అవినీతి జరిగిందని, వైసీపీ అవినీతిపై సీబీఐ, ఈడీలకు ఫిర్యాదు చేస్తామని బీజేపీ నేతలు వెల్లడించారు. లిక్కర్ స్కామ్‌పై విచారణ జరపాలని ఏపీ సీఎం చంద్రబాబుకు ఆమె లేఖ రాశారు. ఈ మేరకు.. లిక్కర్ పేరుతో వైసీపీ నేతలు జేబులు నింపుకున్నారని, ఏపీలో నాణ్యమైన లిక్కర్ అందించాలని లేఖలో విజ్ఞప్తి చేశారు. పురందేశ్వరి ప్రధానంగా లిక్కర్ కేసుపైనే దృష్టి పెట్టారు. వైసీపీ ప్రభుత్వం ఓడిపోగానే బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీగా ఉన్న వాసుదేవరెడ్డి పారిపోయే ప్రయత్నం చేశారు. తనతో పాటు చాలా రికార్డుల్ని తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఆయన దొరికిపోయారు. ఆయనపై ఇప్పటికే సీఐడీ కేసు నమోదయింది. రైల్వే సర్వీస్‌కు చెందిన ఆయనను వైసీపీ నేతలు ఏపీకి పిలిపించి.. ఆయన కేంద్రంగానే మద్యం దందా చేశారు. వేల కోట్ల ఈ మద్యం స్కాంలో మొత్తం వాసుదేవరెడ్డినే ప్రధాన పాత్రధారి అనే అనుమానాలు . అయితే ఆయన కేవలం సంతకాలకే పరిమితమని.. కొంత కమిషన్ ఇచ్చి మిగతా అంతా నాటి ప్రభుత్వ పెద్దలే తీసుకునేవారని ఆయన సీఐడీ అధికారులకు వాంగ్మూలం ఇచ్చినట్లుగా తెలుస్తోంది. తన జీవితం కూడా పూర్తిగా జైలుకు పరిమితమవుతుందన్న అంచనాతో ఆయన మొత్తం వివరాలు బయట పెట్టేందుకు సిద్ధమయ్యారని అయన అప్రూవర్ గా మారుతున్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఏపీలో ఐదేళ్ల పాటు సాగిన దోపిడీ వ్యవహారం అంతా పూసగుచ్చినట్లుగా వివరించి... అసలు నిందితుల్ని జైలుకు పంపి.. తాను బయటపడేందుకు ఏపీబీసీఎల్ మాజీ ఎడీ వాసుదేవరెడ్డి సిద్ధమయ్యారని అంటున్నారు. ఏపీలో దర్యాప్తు సంస్థలు లిక్కర్ కేసుపై దర్యాప్తు చేస్తే.. అది కక్షసాధింపుగా ప్రచారం చేస్తారు. కానీ సీఐడీ విచారణలో వాసుదేవరెడ్డి వద్ద దొరికిన సాక్ష్యాలకు.. తమ వద్ద ఉన్న సాక్ష్యాలతో సీబీఐ విచారణచేయిస్తే.. అసలు కింగ్ పిన్ దొరికిపోతారని టీడీపీ నేతలు భావిస్తున్నారు. తాము కక్షసాధింపులకు పాల్పడ్డారనే అపవాదు రాకుండానేరుగా సీబీఐ విచారణకు సిఫారసు చేసే అవకాశాలు ఉన్నాయి. బీజేపీ నేతలు కూడా ఇదే స్కాంలో విచారణ కోసం పట్టుబడుతూండటంతో.. చంద్రబాబు కూడా సీబీఐకి అప్పగిస్తేనే మంచిదన్న ఆలోచనకు వచ్చినట్లుగా చెబుతున్నారు. అదే సమయంలో.. ఢిల్లీ లిక్కర్ స్కామ్ తోసంబంధం ఉన్న అరబిందో శరత్ చంద్రారెడ్డి కంపెనీ కూడా ఈ స్కామ్‌లో కీలక పాత్ర పోషించినట్లుగా ఇప్పటికే పత్రాలు బయటకు వచ్చాయి. అనుకున్నట్లుగా జరిగితే జగన్మోహన్ రెడ్డి పై సీబీఐ ఫ్రెష్ కేసులు రెడీ చేయడం ఖాయమేనని అనుకోవచ్చు.

# గోశాలలో ఏం జరుగుతోంది...

తిరుమల, ఏప్రిల్ 18, తిరుమల గోశాలలో భారీ సంఖ్యలో ఆవులు చనిపోయాయని వైసీపీ ఆరోపణలు చేస్తుంటే అలాంటివి జరగలేదని టీటీడీతోపాటు , కూటమి నేతలు స్పష్టం చేస్తున్నారు. తిరుమలలో ఉన్న శ్రీవెంకటేశ్వర గోసంరక్షణ శాలను 1956లో ఏర్పాటు చేశారు. గోవులను రక్షించేందుకు, తిరుమలలో వినియోగించే పాలు ఇతర ఉత్పత్తుల కోసం ఇక్కడ ఈ గోశాలను ఏర్పాటు చేశారు. దీని నిర్వహణ కోసం 2004లో శ్రీ వెంకటేశ్వర గోసంరక్షణ ట్రస్టును ఏర్పాటు చేశారు. దీన్ని మొదట డైరీ ఫామ్‌గా స్టార్ట్ చేశారు. తిరుపతికి సమీపంలో 400 ఎకరాల్లో ఉందీ గోశాల. ఈ గోవులకు సంబంధించిన పూర్తి బాధ్యతలు టీటీడీ చూసుకుంటుంది. ఇప్పుడు 200లకుపైగా ఆవులు ఉన్నాయనే మరో మూడు వందలు రాబోతున్నట్టు టీటీడీ అధికారులు చెబుతున్నారు. వాటి సంరక్షణకు మాత్రం పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నట్టు టీటీడీ చెబుతోంది. ఇక్కడి ఆవుల పరిరక్షణకు ప్రత్యేకంగా లేటెస్ట్ ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. వైద్య సిబ్బందిని నియమించారు. ఈ గోశాలలో రోజుకు నాలుగు వేల లీటర్ల వరకు పాలు ఉత్పత్తి అవుతున్నట్టు తెలుస్తోంది. టీటీడీకి చాలా మంది భక్తులు భారీగా విరాళాలు ఇస్తుంటారు. కొందరు నగదు రూపంలో మరికొందరు ఆభరణాల రూపంలో ఇంకొందరు భూముల రూపంలో విరాళాలు ఇస్తుంటారు. మరికొందరు భక్తులు గోవులను కూడా స్వామికి సమర్పిస్తుంటారు. టీటీడీకి ఆవులను దానం చేయడానికి ఓ ప్రక్రియ ఉంటుంది. హుండీలో డబ్బులు వేసినంత ఈజీగా ఇది ఉండదు. మీరు అవును దానం చేయాలంటే ముందుగా టీటీడీ కాల్ సెంటర్ 0877-22777777 నెంబర్‌కు పోన్ చేయాల్సి ఉంటుంది. వారికి పూర్తి వివరాలు చెప్పి అపాయింట్మెంట్ తీసుకోవాలి. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారిక వెబ్‌సైట్ లేదా టీటీడీ అధికారులను సంప్రదించవచ్చు. లేకుంటే శ్రీ వెంకటేశ్వర గోసంరక్షణ ట్రస్ట్ ను కూడా సంప్రదించి ఆవులు దానం చేయవచ్చు. టీటీడీ తీసుకొచ్చిన గోవింద తిరుపతి తిరుమల యాప్ ద్వారా కూడా వివరాలు పొందుపరిచి గోవులను దానం చేయవచ్చు. ఇలా అపాయింట్మెంట్ తీసుకున్న తర్వాత మీరు దానం చేయాలనుకునే ఆవును గోశాలకు తరలించాలి. ఇలా తరలించిన ఆవులకు అక్కడి అధికారులు రకరకాల పరీక్షలు చేస్తారు. బ్రూసెల్లోసిస్ పరీక్షల్లో నెగటివ్ వచ్చే ఆవు ఆరోగ్యంగా ఉంటేనే స్వీకరిస్తారు. అందులోనీ దేశీయ జాతి ఆవులను మాత్రమే దానంగా స్వీకరిస్తారు. గోవులతోపాటు నగదు విరాళం ఇచ్చే వాళ్లకు గోకులాష్టమిరోజున గోపూజలో పాల్గొనే అవకాశం కల్పిస్తారు. ప్రత్యేక దర్శనం కూడా ఉంటుంది.

తిరుమల స్వామి వారికి రెగ్యులర్‌గా జరిగే పూజల్లో ఈ గోశాల నుంచి ఉత్పత్తి అయ్యే పదార్థాలనే ఎక్కువగా వాడుతుంటారు. తిరుమల గోశాల నుంచి వచ్చే పంచగవ్వ ఉత్పత్తులను నమామి గోవింద పేరుతో విక్రయిస్తున్నారు.

# మరో వివాదంలో దువ్వాడ

శ్రీకాకుళం, ఏప్రిల్ 18, సిక్కోలు రాజకీయాల్లో దువ్వాడ శ్రీనివాస్ రూటే సెపరేటు. వైసీపీ నేతగా ఉన్న ఆయన రోజుకో వివాదంలో చిక్కుకుంటూ పాలిటిక్స్ లో హాట్ టాపిగ్గా మారుతున్నారు. ఇప్పటికే కుటుంబ వివాదంలో చిక్కుకొని రాష్ట్ర వ్యాప్తంగా పెను దుమారమే రేపారు. అది కాస్తా సర్దుమనిగిందకునేలోపే?తాజాగా ఆయన తీసుకున్న డాక్టరేట్ పెద్ద దుమారమే రేపింది.ఊరు పేరు లేని యూనివర్శిటి, యూజీసీ అనుమతి లేని యూనివర్శిటి నుండి డాక్టరేట్ తీసుకున్నారంటూ ఆయన ప్రత్యర్థులు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ట్రోలింగ్ చేశారట. ఆ వివాదం ముగిసేలోపే ఆయన ఇంటికి పవర్ కట్ మరో వివాదంగా మారింది. దువ్వాడ శ్రీనివాస్ ఇంటి కరెంట్ బిల్లులు కట్టలేదని పవర్ కట్ చేశారట విద్యుత్ శాఖ అధికారులు. దీంతో ఆ అధికారికి ఫోన్ చేసిన దువ్వాడ..నోటికి ఎంత వస్తే అంతలా మాట్లాడారంటా. దళిత అధికారిపై ఇలా దుర్భాషలేంటంటూ లీకైన ఆడియో ఇప్పుడు వైరల్ గా మారింది.ఇలా దువ్వాడ ఏం చేసినా అది వివాదాలకు, కాంట్రవర్సీలకు దారి తీస్తుండటం ఇటు వైసిపి అధిష్టానానికే కాదు అటు ఆయన అనుచరులకు సైతం మింగుడు పడటంలేదట. దువ్వాడను నిత్యం వివాదాలు వెంటాడుతుండడంతో పార్టీ అధిష్టానం కూడా ఆయనపై చర్యలకు దిగుతోంది.కుటుంబ వివాదంతో పార్టీకి భారీగా డ్యామేజి అవుతుందని భావించిన వైసిపి ఆయన్ని టెక్కలి నియోజకవర్గ ఇంచార్జ్ బాధ్యతల నుంచి ఇటీవల తప్పించింది. ఆ బాధ్యతలను?ఇటీవల ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేసి ఓడిపోయిన పేరాడ తిలక్ కి అప్పగించారు. దీంతో అప్పటి నుండి దువ్వాడ శ్రీనివాస్ పార్టీకి అంటీముట్టనట్టుగా వ్యవహరిస్తున్నారట. పార్టీ కార్యక్రమాలకు పిలుపునిచ్చినా కూడా వాటికి దూరంగా ఉంటూ సొంత వ్యవహారాలనే చక్కబెట్టుకుంటున్నారంట.అంతేకాదు దువ్వాడ భార్య వాణి సైతం దువ్వాడకు చెక్ పెట్టేందుకు టెక్కలి వైసీపీ ఇంచార్జ్ పేరాడ తిలక్ తో కలిసి పనిచేస్తున్నారంట. ఓ వైపు కుటుంబ వివాదాలు..మరో వైపు వరుసగా చుట్టుముడుతున్న కాంట్రవర్శిలు..ఇలా దువ్వాడకు ముందు నుయ్యి..వెనక గొయ్యిలా మారిందంటున్నారు ఆయన కేడర్. వరుస వివాదాలు వెంటాడుతున్న దువ్వాడ ప్రస్తుతం తన సహచరి దివ్వల మాదురితో కలిసి వస్త్ర వ్యాపారాన్ని ప్రారంభించారంట. అక్కడ బిజీగా ఉంటూనే కాంట్రవర్శిలకు మాత్రం కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తూనే ఉన్నారు దువ్వాడ శ్రీనివాస్.

## ఒకే రోజు రెండు చోట్ల గంజాయి స్వాధీనం

సికింద్రాబాద్ ఒకే రోజు రెండు చోట్ల బారీ స్థాయిలో గంజాయి ని స్వాధీనం చేసుకోవడంతో పాటు ఒక అంతరాష్ట్ర గంజాయి స్మగ్లర్ ను రైల్వే పోలీసులు రిమాండ్ కు తరలించారు.టీజీఏఎన్బీ అధికారులు, ఆర్పీ ఎఫ్ పోలీసులతో కలసి సంయుక్తంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో తనికీలు చేసి అనుమాన స్పదంగా ఉన్న ఒరిస్సాకు చెందిన సమీర్ బిషోయి అదుపులోకి తీసుకొని అతడి నుండి 6.15లక్షల విలువైన 12.3కిలోల గంజయిని స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు సికింద్రాబాద్ జీఆర్పీ డీఎస్పీ ఎస్ ఎన్ జావేద్ తెలిపారు. ఒడిస్సా నుండి మహారాష్ట్ర లోని దాదర్ కు తరలిస్తున్నట్లు తేలిందని, ప్రధాన నిందితుడు మున్నా నాయక్ పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు.మరొక్క కేసులో జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు సంయుక్తంగా లింగంపల్లి రైల్వే స్టేషన్ లో కోణార్క్ ఎక్స్ ప్రెస్ రైల్ లో తనికీలు చేయగా జనరల్ కోచ్ లో ఎరుపు రంగు బ్యాగ్ అనుమానాస్పద స్థితిలో కనిపించిందని హైదరాబాద్ జీఆర్పీ ఇన్ స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. బ్యాగ్ కి సంబంధించిన వ్యక్తి కోసం ఎవరు కనిపించలేదు. మధ్యవర్తుల సమక్షంలో వీడియో చిత్రీకరణతో ఓపెన్ చేసి చూడగా అందులో 13ప్యాకెట్ల గంజాయి లభించింది. 12కిలోల గంజాయి దీని విలువ సుమారు 6లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.ఒకే రోజు 12లక్షల విలువైన 24కిలోల గంజాయి స్వాదీనం చేసుకున్నారు రైల్వే పోలీసులు..

## ఆర్ ఎస్ బ్రదర్స్ షో రూమ్ ను ప్రారంభించిన ఎంపి, ఎమ్మెల్యే

విజయవాడ బీసెంట్ రోడ్ లో నూతనం గా ఏర్పాటు చేసిన ఆర్. ఎస్ బ్రదర్స్ షో రూమ్ ప్రారంభోత్సవం జరిగింది. ×ఆర్. ఎస్ బ్రదర్స్ షో రూమ్ ప్రారంభోత్సవం సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసారు. ఎంపి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యాపారస్తులకు అండగా ఉంటుంది వ్యాపారాలు బాగా జరిగితే ఎంతో మందికి ఉపాధి లభిస్తుందని అన్నారు. ×ఆర్. ఎస్ బ్రదర్స్ షో రూమ్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

## పశ్చిమ బెంగాల్ లో హిదువుల పై దాడులు అమానుషం

## బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు నిరంజన్ యాదవ్

హైదరాబాద్ పశ్చిమ బెంగాల్ లో హిందువుల పై దాడులు అమానుషమని, కావాలనే కొందరు ముష్కర మూకలు నిరసన పేరుతో హిదువుల పై దాడులు చేసి చంపడం సరైనది కాదని నిరంజన్ యాదవ్, సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రెడ్డిలు అన్నారు. శుక్రవారం సైదాబాద్ ప్రధాన రహదారి పై బిజెపి ఆధ్వర్యంలో పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ దిష్టిబొమ్మ దహన కార్యక్రమం చేపట్టారు. వందలాది మంది కార్యకర్తలు వచ్చి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నీ మమత బెనర్జీ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం నిరంజన్ యాదవ్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ లో మమత బెనర్జీ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసి వెంటనే రాష్ట్రపతి పాలన పెట్టాలని డిమాండ్ చేశారు. దాడుల వెనుక ఉన్న ఉగ్రవాదుల హస్తం బయట పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుభాష్ చందర్ జీ , సహదేవ్ యాదవ్,శ్రీకాంత్ రెడ్డి,వీరెందర్ యాదవ్,కొత్త కాపు రవీందర్ రెడ్డి, మధుకర్ రెడ్డి, దశరథ లక్ష్మి, రమణ సింగ్,నవీన్, దినేష్ గోలికర్, ఆశిష్ గోలికర్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు..

## ఎస్సీ హాస్టల్ విద్యార్థుల అందోలన

కల్వకుర్తి నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మోడల్ కాలేజ్ ఎస్సీ హాస్టల్ లో విద్యార్థుల నిరసనకు దిగారు, మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని హాస్టల్ విద్యార్థులు హాస్టల్ ముందు ఆందోళన చేపట్టారు. హాస్టల్ లో పనిచేస్తున్న వర్కర్ శ్రీశైలం విద్యార్థుల పట్ల అసభ్యకరంగా మాట్లాడుతాడని శ్రీశైలం ను వెంటనే సస్పెండ్ చేయాలని విద్యార్థులు ధర్నాకు దిగారు. హాస్టల్ వార్డెన్ కూడా సమయపాలన పాటించకపోవడంతో వర్కర్ల పనితీరు ఘోరంగా మారిందని ఇప్పటికైనా అధికారులు స్పందించి మెనూ ప్రకారం భోజనం అందేటట్లు చూడాలని విద్యార్థులు కోరారు.

## పిఠాపురంలో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు

పిఠాపురం నియోజకవర్గంలో గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారంనాడు క్రైస్తవ సోదరులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ వేడుకలను పురస్కరించుకొని జిల్లాలోని అన్ని క్రైస్తవ దేవాలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ వేడుకలు సందర్భంగా గొల్లప్రోలు పట్టణంలోని ఆర్సీఎం చర్చి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో క్రైస్తవులు హాజరై సిలువపై యేసు పలికిన ఏడు మాటలు ధ్యానించి ఏసు క్రీస్తు త్యాగాలను స్మరించుకున్నారు.

# పేదవాడి కన్నీటిని తుడవటానికి తీసుకొచ్చిన చట్టమే భూభారతి.

# పార్ట్- బి లో ఏడు లక్షలు ఎకరాలకు పరిష్కారం చూపిస్తాం.

**ములుగు జిల్లా.ప్రజాబలం ప్రతినిధి**గత ప్రభుత్వం కుట్ర పూరితంగా పార్ట్ -బి లో పెట్టిన 18 లక్షల ఎకరాలలో ఆరు నుంచి ఏడు లక్షల వరకు వ్యవసాయ భూములు ఉన్నాయని ఈ భూములకు ఈ భూభారతి చట్టంతో పరిష్కారం చూపిస్తామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయితి రాజ్,
గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క , మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, ప్రిన్సిపాల్ సెక్రటరీ ఫైనాన్స్ రామకృష్ణ రావు, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట శాసన సభ్యులు నాగరాజు, ప్రిన్సిపాల్ సెక్రటరీ సి సిఎల్ ఏ రెవిన్యూ బుద్ధ ప్రకాష్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. లతో భూభారతి పైలెట్ ప్రాజెక్టును ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేదల కన్నీటిని తీర్చేందుకే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చాం అన్నారు. ఎన్నికలకు ముందు ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని మేము ఇచ్చిన హామీని ప్రజలు విశ్వసించి ప్రజలు ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారు.ఇందిరమ్మ రాజ్యంలో భూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యంగా పనిచేస్తాం అన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టకుండా రైతులకు సేవలు అందిస్తాం అన్నారు. రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే చెప్పులు అరిగేలా అధికారుల చుట్టూ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగారని ఇప్పుడు ఇంకా ఆ అవసరం రైతులకు లేదని అధికారులే రైతుల వద్దకు వచ్చి వారి భూ సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు.

ధరణిపై గత పాలకులు ఏనాడు కూడా రెవెన్యూ సదస్సు పెట్టలేదని ఒకవేళ రెవెన్యూ సదస్సులు పెట్టి ఉంటే ఆనాడే ఆ ప్రభుత్వం పై ప్రజలు తిరగబడేవారని, గత పాలకులు చేసిన తప్పులను ఇప్పటికీ గ్రహించడం లేదని వారికి జ్ఞానోదయం కావడం లేదన్నారు.

గతంలో 2020- ధరణి చట్టాన్ని తీసుకువస్తే మేం దానిని బంగాళాఖాతంలోకి విసిరేసి సామాన్య ప్రజల కోసం 2025- భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చాం పేర్కొన్నారు.

రాష్ట్రంలో ఇంతవరకు డాక్యుమెంట్లు లేని అబాదీ ఇల్లు అని పిలుచుకునే నివాసగృహాలకు డాక్యుమెంట్లు ఇచ్చే దిశగా చర్యలు చేపడుతున్నాం అన్నారు.

భూ భారతి సమస్యల పరిష్కారానికి గాను తమ కార్యాలయం, సిసిఎల్ఎ కార్యాలయంను అనుసంధానించే టోల్
ఫ్రీ నెంబరును త్వరలో ప్రజలకు తెలియజేస్తాం అని తెలిపారు.

గిరిజన, గిరిజనేతరులు ఉండే ప్రాంతంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు లోబడి
ఒక కమిటీని నియమిస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు.

2020 ధరణి చట్టంలో సాదా బైనమ అనే అంశాన్ని గత ప్రభుత్వం తొలగించిందనీ అన్నారు. గతంలో రైతులు సాదా బైనామ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న 9 లక్షల 24 వేల దరఖాస్తులలో సక్రమంగా ఉన్న దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ చట్టం ద్వారా భూమిపై ఎవరైతే కాస్తు లో ఉంటారో వారికే పాస్ బుక్ ఇవ్వడం జరుగుతుందనీ తెలిపారు.

గ్రామాలకే రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల సమస్యలను పరిష్కరిస్తారని భరోసా కల్పించారు.

ధరణి పార్ట్ బి లో ఉన్న ఆరు నుంచి ఆరున్నర లక్షల ఎకరాల పేదవారి భూములకు భూభారతి 2025 చట్టం ద్వారా పరిష్కారం దొరుకుతుందని తెలిపారు.

నాయకుల స్వార్థం కోసం గాని, వారి ప్రయోజనాల కోసం చేసే చట్టం కాదు కేవలం పేద ప్రజల ప్రయోజనాల కోసం చేసిన చట్టమే భూభారతి చట్టం అని అన్నారు.

ప్రజా ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుంది అన్నారు.

ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతుందనీ, పేదవాడి చిరకాల కోరిక ఇందిరమ్మ ఇల్లు అని, కుల, మత, వర్ణ, వర్గ, ప్రాంత, పార్టీలకు అతీతంగా ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం అని హామీ ఇచ్చారు.

ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందరికీ అందించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాబినెట్ మంత్రులు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని అన్నారు.

జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులు స్వయంగా పేదవాడి కష్టాన్ని వారి సమస్యలను తెలుసుకోని వాటి పరిష్కారం చూపాలన్నారు.

రైతులు తొందరపడి భూభారతి చట్టం ద్వారా తమకు న్యాయం జరగలేదని ఎవరూ కూడా అపోహలకు నిరాశ నిస్పృహలకు లోను కావద్దని అన్నారు.

రైతులకు భూభారతి చట్టం అమలు విషయంలో ఏమైనా సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

**మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ**

భూభారతి చట్టంతో రైతులందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రైతులందరికీ తల్లి లాంటి భూభారతి చట్టాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు.

రైతులు ఎవరు మధ్యవర్తులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు అన్నారు.

స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. రైతును రాజు చేయాలనే ఉద్దేశంతోనే ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందని పేర్కొన్నారు.

చట్టాల అమలులో అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన
ఈ కార్యక్రమాన్ని అవినీతి రహితంగా కొనసాగించాలని సూచించారు.

తప్పులు చేసే అధికారులపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

**మంత్రి సీతక్క మాట్లాడుతూ...**

తల్లికి బిడ్డకు ఎలాంటి సంబంధం భూమికి రైతుకు అలాంటి సంబంధం.

రైతుల సమస్యలను పరిష్కరించడానికి భూ భారతి చట్టం.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.

పేదల సంక్షేమ ధ్యేయంగా రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, తల్లి బిడ్డకు ఎలాంటి సంబంధం ఉంటుందో అదే తరహాలో భూమికి రైతుకు సంబంధం ఉంటుందని మంత్రి సీతక్క అన్నారు.

గత ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకొచ్చి రైతులు ఆత్మహత్యలకు కారకులు అయ్యారని, నేడు రైతుల భూ సమస్యను పరిష్కరించడానికి సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. కాస్తులో ఉన్న నిజమైన రైతులకు భూమి హక్కు పత్రాలు కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు పోతున్నదని, భూమి రైతుకు ఆదాయం బలమని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం రైతులు పండించిన సన్నబడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వడమే కాకుండా పండించిన సన్న వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేసి బియ్యం రూపంలో తిరిగి ప్రజలకే ఉచితంగా అందిస్తున్నదని అన్నారు. ధరణి పేరుతో గత పాలకులు రైతులను దగా చేశారని, అధికారులను బెదిరించి గత ప్రభుత్వ నాయకులు అక్రమంగా వందల ఎకరాల భూములు వారి పేరు మీద నమోదు చేసుకొని కోట్లాది రూపాయల రైతుబంధు దిగమింగారిని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమంగా ఆక్రమించుకున్న భూములతో పాటు ప్రభుత్వ భూములను కాపాడేందుకే ప్రభుత్వం నూతన చట్టాన్ని తెచ్చిందని, నూతన చట్టాన్ని అధికారులు చిత్తశుద్ధితో అమలు చేయాలని సూచించారు. ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ అప్పులు తీర్చుతూ సంక్షేమ ఫలాలను అందిస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 59 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నదని వివరించారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి పలు వ్యాపారాలు చేయడానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదని ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలు గుర్తించాలని కోరారు.

ప్రిన్సిపల్ సెక్రెటరీ రామకృష్ణారావు మాట్లాడుతూ భూభారతి చట్టంతో రాష్ట్రమంతటా పండగ వాతావరణం మొదలైందని అన్నారు. ఈ చట్టంపై అవగాహన కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో అవగాహన కార్యక్రమాలు,

జిల్లా కలెక్టర్ లు స్వయంగా ప్రతి రైతుతో మాట్లాడుతూ చట్టంపై అవగాహన పెంచుతూ రైతుల భూ సమస్యలను తెలుసుకుంటున్నారని వివరించారు.

రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా , ఏ భూమి పై కాస్తు లో ఉన్నారో , వారి ఆధీనంలో ఉన్న భూమిపై హక్కు ఎలా కల్పించాలో ఈ చట్టం వివరంగా ఉందని స్పష్టం చేశారు.

మహబూబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతుల కళ్ళలో ఆనందం నింపాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు.

ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు వాగ్దానంలో అన్నింటిని అమలు చేస్తున్నామని, ఇచ్చిన వాగ్దానాలు కాకుండా నూతన పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యంతో నిరుపేదలు కడుపునిండా తిండి తింటున్నారని హర్షం వ్యక్తం చేశారు.

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఎన్ ఆర్ నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకులు ధరణి పేరుతో రైతులను దగా చేశారని, గత పది సంవత్సరాలుగా రైతులకు భూములపై హక్కులను కల్పించడంలో విఫలమయ్యారని అన్నారు. గ్రామ స్థాయిలో పనిచేస్తున్న వీఆర్వోలను అన్యాయంగా తొలగించి ఆవేదనకు
గురి చేశారు అని, దున్నేవాడికే భూమి హక్కులు ఇవ్వాలని ఉద్దేశంతో భూభారతి పోర్టల్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. తీసుకువచ్చిన నూతన చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల పాపం తగిలే గత ప్రభుత్వం ఓటమి పాలైందని అన్నారు. జిల్లాలో పనిచేస్తున్న రెవెన్యూ అధికారులు
రైతులను ఎవరికి ఇబ్బందులకు గురి చేయవద్దని కోరారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కోసం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలాన్ని ఎంపిక చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు.

2025 భూభారతి చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి కలిగి ఉండాలని సూచించారు.

నూతన చట్టంలో 14 రకాల వెసులుబాటు పొందుపరచడం జరిగిందని అన్నారు.

భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలను స్థానిక రెవెన్యూ ,
ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ సత్వరమే పరిష్కరించే అవకాశం ఉన్నందున
ఈ చట్టంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

మ్యూటేషన్ ద్వారా వచ్చే సమస్యలను పరిష్కరించడం కోసం స్థానిక రెవెన్యూ అధికారులు దరఖాస్తు చేసుకున్న గ్రామాన్ని సందర్శించి వివరాలను పరిశీలించిన అనంతరం రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు.

భూమి సర్వే నెంబర్ , సరిహద్దులు , పూర్తి వివరాలు ఏర్పాటు చేసి ప్రతి భూమికి భూధార్ నెంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

భూధార్ నెంబర్ ద్వారా అనేక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని
స్పష్టం చేశారు. ఈ చట్టంతో ప్రతి సమస్యకు పరిష్కారం చేయడానికి అధికారాలు చట్టబద్ధంగా స్థానిక తహసిల్దార్, ఆర్డీవో , జిల్లా కలెక్టర్ అధికారులకు ఇవ్వడం జరిగిందని అన్నారు.

భూభారతి చట్టం అమలులో జిల్లా యంత్రాంగం కలెక్టర్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో శ్రద్ధ గా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారం కోసం రైతులు ఎవరూ కూడా మధ్యవర్తులతో దళారులతో మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమములో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, రెవిన్యూ సదస్సుల ప్రత్యేక అధికారి కిరణ్ ప్రకాష్, ఆర్ డి ఓ వెంకటేష్, జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సా%శీ%స్కృతిక కళాకారులు, రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి పోర్టల్ పై హర్షం వ్యక్తం చేసిన రైతులు




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు.
వెంకటాపూర్ మండలానికి చెందిన రైతు మొగిలి మాట్లాడుతూ గతంలోని పాలకులు ఏర్పాటు చేసిన ధరణి తో అనేక ఇబ్బందులకు గురయ్యామని, తమభూమి తమ పేరు మీదికి మార్చుకోవడానికి చెప్పులు అరిగేలా కార్యాలయాల చుట్టూ తిరిగామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంతో తమ ఇబ్బందులు తొలిగిపోయే అవకాశం ఉందని ఆశా భావం వ్యక్తం చేశారు.

తైనేని సరోజన.

తమ పేరు మీదికి తమ భూమిని మార్చాలని కోరుతూ గత పది సంవత్సరాలుగా అన్ని కార్యాలయాల చుట్టూ తిరిగినప్పటికీ తన సమస్య పరిష్కారం కాలేదని మరో మహిళ రైతు తైనేని సరోజినీ ఆవేదన వ్యక్తం చేశారు.

గతంలో సాదా బైనమా ద్వారా పత్రాలు ఇచ్చినప్పటికీ ధరణి పోర్టల్ లో పేరు నమోదు కాకపోవడంతో రైతుబంధు అందలేదని, బ్యాంకులవారు రుణాలు ఇవ్వలేదని అన్నారు. తన ఇబ్బందులను గుర్తించి నూతన భూ భారతి లో పట్టా అందజేయాలని కోరారు.

పర్వతాలు...

తాను సాగు చేసుకుంటున్న భూమిలో పలు రకాల పంటలు పండిస్తున్నప్పటికీ నేటి వరకు తన పేరుపై పట్టా కాలేదని మరో రైతు పర్వతాలు తెలిపారు. తాను మోకాపై ఉన్నప్పటికీ ఇతరుల పేరుపై భూమి ఉందని, ఇప్పటికైనా తన పేరుపై పట్టా చేయాలని కోరారు.





**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి** ములుగు జిల్లా పర్యాటన లో భాగంగా జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో హెలికాప్టర్ ద్వారా చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, ప్రిన్సిపాల్ సెక్రటరీ ఫైనాన్స్ రామకృష్ణ రావు లకు రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క , పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి , భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, తదితరులు పూల మొక్కలు అందజేసి సాదర స్వాగతం పలికారు.

# యాక్టివ్ పాలిటిక్స్ లోకి విజయసాయి

నెల్లూరు ఏప్రిల్ 18, రాజకీయ సన్యాసం తీసుకుంటానని స్వయంగా ప్రకటించి వైసీపీకి రాజీనామా చేసిన ఆపార్టీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి రాజకీయ పునరాగమనంపై ఏపీ రాజకీయాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. కేంద్రంలోని బీజేపీ పెద్దలతో సన్నిహిత సంబంధాలు ఉన్న విజయసాయిరెడ్డి ప్రస్తుతం వ్యవసాయం చేసుకుంటున్నారు.అయితే విజయసాయిరెడ్డి ఇన్నాళ్లు పొలిటికల్ కెరియర్ పై ఆడిన దోబూచులాటకు అతి త్వరలోనే ఎండ్ కార్డ్ పడే అవకాశం ఉంది. సాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానాన్ని భర్తీ చేసేందుకు ఇప్పటికే షెడ్యూల్ విడుదలైంది. ఏప్రిల్ 22వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేస్తారు. వచ్చే మే నెల 9న ఎన్నిక నిర్వహిస్తారు. విజయసాయిరెడ్డి..రాజ్యసభ సస్పెన్స్ ఎపిసోడ్ విషయంలో ఓ స్పష్టత రానుంది. ఎందుకంటే వైసీపీకి, ఎంపీ పదవికి రాజీనామా చేసిన తర్వాత తాను వ్యవసాయం చేసుకుంటానని సాయిరెడ్డి చెప్పినా బీజేపీ నుంచి ఆయన కచ్చితంగా రాజ్యసభకు వెళ్తారనే టాక్ రాజకీయవర్గాల్లో తెగ జరుగుతోంది. ఇటీవల కొద్ది రోజుల క్రితం మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా ఇదే తరహాలో కామెంట్ చేయడంతో మరింత ఆసక్తికరంగా మారింది.ఈ విషయమై ఇప్పటి వరకు బీజేపీ మాత్రం ఎలాంటి ప్రకటనగానీ..మాటగానీ మాట్లాడలేదు. కానీ కమలం పార్టీలో కూడా ఇవే తరహా గుసగుసలు, చర్చలు తెగ వినిపిస్తున్నాయంట. దీంతో సాయిరెడ్డి రాజ్యసభకు వెళ్లడం ఖాయమనే టాకే చాలా మందిలో వ్యక్తమవుతోందట. వాస్తవానికి వైసీపీకి రాజీనామా చేసిన సమయంలోనే విజయసాయిరెడ్డి బీజేపీలో చేరతారని ప్రచారం జరిగింది. కానీ, ఆయన అప్పట్లో ఆ ప్రచారాన్ని ఖండించారు.దక్షిణ భారతదేశంలో బలపడాలని చూస్తున్న బీజేపీ.. ఏపీలో వీలైనంత ఎక్కువ మందిని సమీకరించుకోవాలని ప్లాన్ చేస్తోందన్న టాక్ నడుస్తోంది. దీంతో విజయసాయిరెడ్డిని బీజేపీలో చేర్చుకుని ఆయన రాజీనామా చేసిన స్థానం నుంచే మళ్లీ రాజ్యసభకు పంపాలని కమలం పార్టీ ప్లాన్ చేస్తోందన్న టాక్ రాజకీయవర్గాల్లో వినిపిస్తోంది. ఆయనను బీజేపీలో చేర్చుకుని ఏపీలో వైసీపీ అసమ్మతి నేతలను పార్టీలోకి లాగాలని బీజేపీ ప్లాన్ చేస్తోందట.అంతేకాదు..ఈ ప్రాంతంలో పలుకుబడి ఉన్న నేతలను పార్టీలో చేర్చుకుని వచ్చే ఎన్నికల నాటికి ప్రధాన పోటీదారుగా అవతరించాలని కమలం పార్టీ ప్రణాళికలు రచిస్తోందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అయితే టీడీపీని, జనసేనను విపరీతంగా విమర్శించిన సాయిరెడ్డికి రాజ్యసభ టిక్కెట్ ఇస్తామని బీజేపీ చెబితే దానికి కూటమి అధినేత అయిన చంద్రబాబు ఒప్పుకుంటారా లేదా అన్న చర్చ జరుగుతోంది. ఒకవేళ ఓకే చెప్తే బీజేపీ తరపున విజయసాయిరెడ్డి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం ఉందంటూ రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.వైసీపీలో ఉండగా, విజయసాయిరెడ్డిపై అనేక ఆరోపణలు వచ్చాయి. వాటిపై ఓ పక్క సిట్..మరో పక్క సీఐడి విచారణ కొనసాగుతోంది. లిక్కర్ స్కాంలో తనకు సంబంధం లేదని, ఆ స్కాంలో కర్త, కర్మ, క్రియ అంతా వైసీపీ నేత కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అంటూ అప్పట్లోనే పెద్ద బాంబు పేల్చారు విజయసాయిరెడ్డి. ఇలా వైసీపీ నేతలను ఇరికించేలా ప్రకటనలు చేయడం వెనుక ప్రత్యేక వ్యూహం ఉందని రాజకీయ విశ్లేషకులు అనుమానిస్తున్నారు.గత ప్రభుత్వంలో చోటుచేసుకున్న కుంభకోణాలపై తాను సహకరిస్తానని కూటమి ప్రభుత్వానికి సంకేతాలివ్వడం..ఇవన్నీ తాను బీజేపీలో చేరేందుకు చేస్తున్న వ్యూహాల్లో భాగమే అన్న చర్చ నడుస్తోంది. అయితే ఈనెల 17న మరోసారి సిట్ ముందు విచారణకు హాజరుకాబోతున్న విజయసాయిరెడ్డి విచారణ తర్వాత ఆరోజు ఏ బాంబు పేల్చుతారో అన్న ఉత్కంఠ కూడా ఉంది. మొత్తానికి విజయసాయిరెడ్డి యూటర్న్ తీసుకొని యాక్టివ్ పాలిటిక్స్ లోకి వస్తారా లేదా అన్నది కొద్దిరోజుల్లోనే తేలిపోనుందనే టాక్ ఏపీ రాజకీయాల్లో నడుస్తోంది.

## తంబళ్లపల్లిలో తమ్ముళ్ల డిష్యూం.. డిష్యూం

తిరుపతి, ఏప్రిల్ 18, అన్నమయ్య జిల్లా టీడీపీలో వర్గ విభేదాలు ఒక్కసారిగా బయటపడ్డాయి. కొంతకాలంగా రెండువర్గాల మధ్య నివురుకప్పిన నిప్పులా ఉన్న వర్గ విభేదాలు ఇప్పుడు రచ్చకెక్కడం జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిగ్గా మారాయి.జిల్లా ఇంచార్జ్ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఎదుటే ఢీ అంటే ఢీ అంటూ రెండువర్గాలకు చెందిన తెలుగు తమ్ముళ్లు ఘర్షణకు దిగారు. తంబళ్లపల్లె నియోజకవర్గానికి చెందిన టీడీపీ శ్రేణుల సమావేశానికి మంత్రి జనార్దన్ రెడ్డి హాజరయ్యారు. ఓవైపు మాజీ ఎమ్మెల్యే శంకర్ వర్గీయులు, మరోవైపు టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన జయచంద్ర రెడ్డి వర్గీయులు పోటాపోటీగా నినాదాలు చేశారట. అయితే రెండు వర్గాలకు ఎంతగా నచ్చజెప్పినప్పటికీ వారు వినకపోవడంతో మంత్రి వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారంట. ఈ వివాదాన్ని టీడీపీ హై కమాండ్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలుస్తోంది.తంబళ్లపల్లి టీడీపీలో వర్గ విభేదాలు ఎందుకొచ్చాయి? సొంతపార్టీలోనే ఒకరంటే మరొకరికి పడని పరిస్థితి ఎందుకు వచ్చిందనేది ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిగ్గా మారింది. ఈ వివాదం ఎందుకు మొదలైంది..? ఎక్కడ మొదలైందనేది ఓసారి చూస్తే ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లా, ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలో కొనసాగుతున్న అసెంబ్లీ నియోజకవర్గం తంబళ్లపల్లి. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 14 అసెంబ్లీ స్థానాల్లో 12 చోట్ల టిడిపి విజయం సాధించగా..పుంగనూరు, తంబళ్లపల్లి ఈ రెండు స్థానాలను మాత్రం కోల్పోయింది.పుంగనూరులో వైసీపీ నుంచి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విజయం సాధించగా?తంబళ్లపల్లిలో పెద్దిరెడ్డి స్వయాన సోదరుడు ద్వారకనాథ రెడ్డి విజయం సాధించారు. 2014లో టీడీపీ తరపున శంకర్ యాదవ్ ఇక్కడ ఎమ్మెల్యేగా గెలుపొందగా..2019, 2024 ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు వైసిపి ఈ స్థానాన్ని దక్కించుకుంది. అప్పటి వరకు నియోజకవర్గ టిడిపి ఇంన్చార్జిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ టికెట్ ఆశించినా జయచంద్ర రెడ్డి అనే కొత్త నేతకు టికెట్ ఇవ్వడంతో ఆయన 10వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆ తర్వాత జయ చంద్రా రెడ్డి, శంకర్ యాదవ్ మధ్య విభేదాలు మొదలయ్యాయట.ఎన్నికల తర్వాత తంబళ్లపల్లి వ్యవహారం టీడీపీ అధిష్టానానికి పెద్ద తలనొప్పిగా మారిందట. శంకర్ యాదవ్, జయ చంద్రారెడ్డిలు ఇద్దరు ఒకే పార్టీలోనే ఉన్నా రెండు వర్గాలుగా విడిపోవడంతో కొంత సమస్యగా మారింది. ఇద్దరూ తమ వర్గాలను అదుపులో పెట్టే ప్రయత్నం చేసినప్పటికీ అప్పుడప్పుడూ వారు బలప్రదర్శనకు ప్రయత్నిస్తూనే ఉన్నారంట.దీంతో ఇద్దరు నేతల మధ్య రాజీ కుదిరించేందుకు పార్టీ అధిష్టానం ప్రయత్నిస్తోంది. అన్నమయ్య జిల్లా మంత్రిగా ఉన్న రాంప్రసాద్ రెడ్డి తంబళ్లపల్లి వ్యవహారాన్ని చెక్కదిద్దేందుకు ప్రయత్నిస్తున్నారు. పార్టీ కోసం ఇద్దరూ కలిసి పనిచేయకపోతే అధిష్టానం కఠిన చర్యలు తీసుకుంటుందని పార్టీ పెద్దలు సర్ధిచెప్పే ప్రయత్నం చేస్తున్నారంట. ఈ వ్యవహారాన్ని చిలికి చిలికి గాలివానలాగా మార్చొద్దని పార్టీ కోసం ఇద్దరూ సర్దుకుపోవాలని సూచిస్తున్నారంట.తంబళ్లపల్లిలో పార్టీని గాటిన పెట్టేందుకు టిడిపి అధిష్టానం సీరియస్ గా ప్రయత్నిస్తోంది. అయితే ఈ ఇద్దరిలో ఎవరో ఒకరిని జిల్లా పార్టీ ఇన్చార్జిగా ప్రకటించడమా లేక ఇద్దరినీ కాదని మరొక నేతను తెరపైకి తేవడమా లాంటి ప్రత్యామ్నాయాలపై పార్టీ హైకమాండ్ దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న

## –నేడు ఆయన వర్ధంతి



గౌతు లచ్చన్న భారతదేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి . లచ్చన్న సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్దార్. సర్దార్ గౌతు లచ్చన్న, వి.వి.గిరి, నేతాజి సుభాష్ చంద్రబోస్, జయంతి ధర్మతేజ, మొదలగు అనేకమంది జాతీయ నాయకులతో కలిసి భారత దేశ స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొని, అనేక పర్యాయాలు జైలుకు వెళ్ళాడు. ప్రకాశం పంతులు, బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి నిర్వహించిన లచ్చన్న, మద్యపాన నిషేధం విషయంలో ప్రకాశం పంతులుతో విభేదించి, అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి, ప్రకాశం ప్రభుత్వ పతనానికి కారణభూతుడయ్యాడు. చిన్న రాష్ట్రాలు కావాలన్నాడు. తెలంగాణా కొరకు మర్రి చెన్నారెడ్డితో చేతులు కలిపాడు. తెలంగాణా రాష్ట్ర అవసరాన్ని, ఔచిత్యాన్ని వివరిస్తూ పుస్తకం వ్రాశాడు. ఇందిరాగాంధి అత్యవసర పరిస్థితి విధించినప్పుడు వ్యతిరేకించి, స్వేచ్ఛ కోసం పోరాడాడు. చౌదరి చరణ్ సింగ్, జయప్రకాష్ నారాయణ, మసాని లతో పనిచేశాడు. సర్దార్ గౌతు లచ్చన్న ఉత్తర కోస్తా కళింగసీమలో ఉద్దానం ప్రాంతాన (నాటి గంజాం జిల్లా) సోంపేట తాలూకాలో బారువా అనే గ్రామంలో 1909 ఆగష్టు 16 వ తేదీన ఒక సాధారణ బీద గౌడ కుటుంబములో గౌతు చిట్టయ్య, రాజమ్మ దంపతులకు 8 వ సంతానంగా పుట్టాడు. లచ్చన్న తాత, తండ్రులు గౌడ కులవృత్తే వారికి కూడుబెట్టేది.ఈతచెట్లను కోత వేసి కల్లు నుత్పత్తి చేయడం, అమ్మడం చుట్టు ప్రక్క గ్రామాల్లో గల కల్లు దుకాణాలకు కల్లు సరఫరా చేయడం వారి వృత్తి. మెట్రిక్యులేషన్ చదువుతుండగానే 21వ ఏట గాంధీజీ పిలుపువిని విద్యకు స్వస్తి చెప్పి స్వాతంత్ర్యోద్యమంలో దూకాడు. 1930 లో మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహానికి పిలుపినిచ్చాడు. దీనికి ప్రభావితుడైన లచ్చన్న బారువా సమీపంలో ఉన్న సముద్రపు నీరుతో ఉప్పు తయారుచేసి ఆ డబ్బుతో ఆ ఉద్యమాన్ని నడిపాడు. విదేశీ వస్తు బహిష్కరణోద్యమంలో పాల్గొని అందరూ చూస్తుండగానే తన విలువైన దుస్తులను అగ్నికి అహుతి చేశాడు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొంటున్నప్పుడు లచ్చన్నను అరెస్టు చేసి టెక్కలి, నరసన్నపేట సబ్ జైళ్లల్లో నలభై రోజులు ఉంచారు. కోర్టు తీర్పు మేరకు మరో నెల రోజుల శిక్షను అతను బరంపురం జైల్లో అనుభవించవలసి వచ్చింది. వివిధ పార్టీలో పనిచేసిన లచ్చన్న ఆ తరువాత అన్ని రాజకీయ పార్టీలతో తెగతెంపులు చేసుకుని, పార్టీలకు అతీతంగా బడుగు వర్గాల సంక్షేమానికి కృషి చేస్తూ వచ్చాడు. మన దేశంలో సర్దార్లంటే ఇద్దరే. ఒకరు సర్దార్ వల్లభభాయి పటేల్. మరొకరు సర్దార్ గౌతు లచ్చన్న. ఒకరిది దేశస్థాయి, మరొకరిది రాష్ట్ర స్థాయి. సర్దార్ అంటే సేనాని. స్వాతంత్ర్యోద్యమ పోరాట వీరునిగా ఎన్నో ఉద్యమాలు నడిపిన కురువృద్ధుడు సర్దార్ గౌతు లచ్చన్న. జమీందారీ వర్గాల వ్యతిరేక పోరాట వీరునిగా మంచి మనిషీ ప్రజాహృదయాలలో ఆయన స్థానం చెక్కు చెదరనిది. అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న 2006 ఏప్రిల్ 19 న కన్ను మూశాడు.

# ఏపీ బీజేపీ కొత్త ఛీఫ్...

ఏపీ బీజేపీ అధ్యక్ష పదవి కోసం పార్టీలో పోటా పోటీ వాతావరణం నెలకొంది. రాష్ట్ర బిజెపి నేతలు ఎవరికి వారుగా ప్రయత్నాలు చేస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉండడం.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నడుస్తుండడంతో ఏపీ బీజేపీ అధ్యక్ష పదవికి విపరీతమైన పోటీ నెలకొంది. దీంతో హై కమాండ్ అన్ని సమీకరణలను పరిగణలోకి తీసుకొని ఒక నిర్ణయానికి రానుంది. అయితే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు చెందిన నేతలు ఆశావహులుగా ఉన్నారు. ఎవరికి వారుగా ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఈసారి రాయలసీమకు అధ్యక్ష పదవి దక్కే అవకాశం ఉంది. అది కూడా ఎవరూ ఊహించని నేతకు అధ్యక్ష పదవి వరించనున్నట్లు సమాచారం.ఏపీ బీజేపీ చీఫ్ గా పురందేశ్వరిఎంపికై రెండు సంవత్సరాలు పూర్తవుతోంది. ఆమె స్థానంలో కొత్త అధ్యక్షుడు ఎంపిక అనివార్యంగా మారింది. దీంతో రకరకాల పేర్లు తెరపైకి వస్తున్నాయి. ఎవరి ప్రయత్నాలు వారు ఉన్నారు. అదే సమయంలో ఒక ఏడాది పాటు పురందేశ్వరి పదవి కొనసాగింపు పైన చర్చ జరుగుతోంది. మొన్న మధ్యన అమిత్ షా ఏపీకి వచ్చారు. ఆ సమయంలో పురందేశ్వరి ప్రత్యేక విన్నపం చేసినట్లు తెలుస్తోంది. ఏడాది పాటు తన పదవిని కొనసాగించాలని ఆమె కోరినట్లు అప్పట్లో ప్రచారం నడిచింది. అయితే ఇప్పుడు మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఆమెకు కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకుంటారని ప్రచారం జరుగుతోంది. దీంతో ఆమె స్థానంలో కొత్త అధ్యక్షుడు రావడం ఖాయమని తేలింది. అయితే ఎవరిని ఎంపిక చేయాలి అన్నదానిపై బిజెపి హై కమాండ్ వడబోత చేస్తున్నట్లు తెలుస్తోంది.అయితే ఈసారి బీసీలకు కానీ.. రెడ్డి సామాజిక వర్గానికి కానీ బిజెపి అధ్యక్ష పదవి ఇవ్వాలన్నది హై కమాండ్ ఉద్దేశం. ఈ నేపథ్యంలో ఉత్తరాంధ్రకు చెందిన మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్పేరు ప్రముఖంగా వినిపించింది. మరోవైపు శ్రీకాకుళం జిల్లాకు చెందిన పూడి తిరుపతిరావు సైతం పదవిని ఆశిస్తున్నారు. సుదీర్ఘకాలం ఆయన బిజెపిలో కొనసాగుతూ వచ్చారు. మరోవైపు జివిఎల్ నరసింహం పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. ఆయన సైతం సుదీర్ఘకాలం బిజెపిలో పని చేశారు. రాజ్యసభ సభ్యుడిగా కూడా ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లో ఎంపీ టికెట్ ఆశించారు. కానీ వివిధ సమీకరణల్లో ఆయనకు ఛాన్స్ దక్కలేదు. ఇప్పుడు అధ్యక్ష పదవి పై సైతం ఆశలు పెట్టుకున్నారు. రెడ్డి సామాజిక వర్గానికి అధ్యక్ష పదవి ఇవ్వడం ద్వారా రెండు రకాల ప్రయోజనాలు ఆశిస్తోంది బిజెపి హై కమాండ్. రాయలసీమలో పార్టీ బలోపేతంతో పాటు రెడ్డి సామాజిక వర్గం అభిమానాన్ని చూరగొనాలని చూస్తోంది. అయితే ఆ స్థాయిలో చూస్తే మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి కనిపిస్తున్నారు.

అయితే ఆయన ఇటీవలే బిజెపిలో చేరారు. కొత్తగా చేరిన కిరణ్ కుమార్ విషయంలో అభ్యంతరాలు వస్తున్నాయి. మరోవైపు విష్ణువర్ధన్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. బిజెపి అనుబంధ సంఘాలతో ఆయనకు మంచి సంబంధాలు ఉన్నాయి. కానీ ఆయన టిడిపికి వ్యతిరేకం అన్న ముద్ర ఉంది. ప్రస్తుతం పొత్తు సజావుగా కొనసాగుతున్న వేళ విష్ణువర్ధన్ రెడ్డికి ఇస్తే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని బిజెపి పెద్దలు భావిస్తున్నట్లు సమాచారం. అయితే అనూహ్యంగా పులివెందులకు చెందిన సింగారెడ్డి రామచంద్రారెడ్డి పేరు దాదాపు ఖరారు చేసినట్లు తెలుస్తోంది. కడప జిల్లాకు చెందిన సీఎం రమేష్ రామచంద్ర రెడ్డి కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అనకాపల్లి ఎంపీగా ఉన్న ఆయనకు హై కమాండ్ వద్ద మంచి పలుకుబడి ఉంది. పైగా జగన్మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గం కావడంతో హై కమాండ్ సైతం ఆమోదం ముద్ర వేసినట్లు తెలుస్తోంది. సింగారెడ్డి రామచంద్రారెడ్డి పేరును కొద్ది రోజుల్లో అనౌన్స్ చేస్తారని ప్రచారం జరుగుతోంది.

## భారతదేశ తొలి అంతరిక్ష ఉపగ్రహం ఆర్యభట్ట

## –సోవియట్ భూభాగం నుంచి ప్రయోగించింది

## ఈరోజే

ఆర్యభట్ట భారతదేశం తయారుచేసిన మొట్టమొదటి కృత్రిమ ఉపగ్రహం. ప్రాచీన భారత ఖగోళశాస్త్రవేత్త, గణితశాస్త్రజ్ఞుడు, జ్యోతిష్కుడూ అయిన ఆర్యభట్ట జ్ఞాపకార్థం ఈ ఉపగ్రహానికి ఆర్యభట్ట అని నామకరణం చేసారు.

1975 సంవత్సరం నాటికి భారతదేశానికి ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టే సాంకేతిక విజ్ఞానం అందుబాటులో లేదు.అందువలన అప్పటికి భారతదేశానికి మిత్రదేశమైన సోవియట్ యూనియన్ సహకారంతో వారి దేశంలోని అతరిక్ష ప్రయోగ కేంద్రం నుండి ఆర్యభట్ట ఉపగ్రహాన్ని ప్రయోగించారు. అంతరిక్ష విజ్ఞానంలో పరిణతి, అభివృద్ధి సాంధించటం కోసం, ఆర్యభట్ట ఉపగ్రహాన్ని భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) తయారు చేసింది. ఆర్యభట్ట ఉపగ్రహాన్ని సోవియట్ యూనియన్ లోని కాపుస్టిన్ యార్ లోని అంతరిక్ష వాహన ప్రయోగ కేంద్రం నుండి కాస్మోస్-3యం అనే ఉపగ్రహ వాహక రాకెట్ సహాయంతో 1975 ఏప్రిల్ 19 న విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టారు.

ఈ ఉపగ్రహ ప్రయోగం నిమిత్తమై ఇండియా, సోవియట్ యూనియన్ మధ్య యు ఆర్ రావు సారథ్యంలో 1972 లో అంగీకారం కుదిరింది. ఉపగ్రహం ప్రయోగించినందుకు ప్రతి ఫలంగా సోవియట్ యూనియన్ భారత రేవుల నుండి, ఓడల నుండి లాచింగ్ వాహనాల జాడలు పట్టుటకు (ట్రాకింగు) వారికి భారతదేశం అనుమతి ఇచ్చింది.

96.46 నిమిషాల ప్రదక్షిణ కాలం పట్టు కక్ష్యలో, 611 కిలోమీటర్ల అపోజీ (భూమినుండి ఎక్కువదూరం), 568 కిలోమీటర్ల పెరిజీ (భూమినుండి దగ్గరిదూరం) ఎత్తులో, 50.6 డిగ్రీల ఏటవాలులో ఉండే కక్ష్యలో ఆర్యభట్ట ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టారు. ఈ ఉపగ్రహ ప్రయోగ ఉద్దేశం ఎక్సు కిరణాల అధ్యయనం , భౌతిక, రసాయనిక విధానాధ్యయనం, సూర్య సంబంధిత విజ్ఞాన అధ్యాయనం. ఈ ఉపగ్రహం 1.5 మీటర్ల వ్యాసంతో, 26 పార్శ్వాలు కలిగి ఉంటుంది. ఉపగ్రహపు పైని, క్రింది భాగాలు మినహాయించి అన్ని పార్శ్వాల మీద సౌర ఫలకాలు అమర్చారు. ప్రయోగించిన నాలుగు రోజుల తరువాత, 60 ప్రదక్షణలు పూర్తయిన తరువాత, ఉపగ్రహంలో విద్యుదుత్పత్తిలో లోపం వలన, ఇది పనిచెయ్యడం మానివేసింది. సోవియట్ యూనియన్ మీడియా వార్తల ప్రకారం ఈ ఉపగ్రహం అటు తరువాత కూడా కొంతకాలం వరకు పనిచేసి సమాచారాన్ని పంపినట్లు తెలుస్తున్నది. ఈ ఉపగ్రహం తిరిగి 1992 ఫిబ్రవరి 11 న భూవాతావరణంలో ప్రవేశించింది.

## ఒక్కక్కరుగా భారత్ కు బడా చీటర్స్

బ్యాంకులను మోసం చేసి దేశం నుంచి పరారైన కేసులో వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీ బెల్జియంలో అరెస్టయ్యారు. సీబీఐ వినతి మేరకు అతడిని అరెస్ట్ చేశారు బెల్జియం పోలీసులు. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను ముంచిన స్కామ్ 2018లో వెలుగులోకి రాగానే.. మెహుల్ చోక్సీ, నీరవ్‌మోదీలు దేశం విడిచి పారిపోయారు. ఆంటిగ్వా-బార్బుడాకు చోక్సీ పారిపోగా.. నీరవ్ మోదీ బ్రిటన్ జైలులో ఉన్నాడు.కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ విజ్ఞప్తి మేరకు వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీని బెల్జియంలో అరెస్టు చేశారు. ఆలిండియా రేడియో ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేసింది.వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీ, ఆయన బంధువు నీరవ్ మోదీ పంజాబ్ నేషనల్ బ్యాంకు నుంచి వేల కోట్ల రూపాయల అప్పులు తీసుకుని ఎగ్గొట్టినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.ఈ జాబితాలో మరికొందరు వ్యాపారవేత్తల పేర్లు కూడా ఉన్నాయి. వారు వివిధ కేసుల్లో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అలాంటి వారిని తిరిగి భారత్ రప్పించడం కోసం దర్యాప్తు సంస్థలు ప్రయత్నిస్తున్నాయి..2018 ప్రారంభంలో, పంజాబ్ నేషనల్ బ్యాంకులో వేల కోట్ల రూపాయల కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఆ తర్వాత మెహుల్ చోక్సీ, నీరవ్ మోదీ సహా అనేక మందిపై బ్యాంకు ఫిర్యాదు చేసింది. నిందితుల బ్యాంకు అధికారులతో కుమ్మక్కై, కుట్రపన్ని బ్యాంకుకు నష్టం కలిగించారని బ్యాంకు ఆరోపించింది.బ్యాంకు అంతర్గత విచారణ పూర్తయిన తర్వాత, 2018 ఫిబ్రవరిలో ఈ మోసం గురించి పంజాబ్ నేషనల్ బ్యాంక్ బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు సమాచారం అందించింది.మెహుల్ చోక్సీ ఒకప్పుడు భారత వజ్రాల వ్యాపారానికి పోస్టర్ బాయ్.పంజాబ్ నేషనల్ బ్యాంకులో జరిగిన వేల కోట్ల రూపాయల స్కామ్‌లో నీరవ్ మోదీ కూడా నిందితుడిగా ఉన్నారు. 2018 జనవరిలో నీరవ్ భారత్ నుంచి పరారయ్యారు.లండన్‌లోని హోబర్న్‌లో ఉన్న మెట్రో బ్యాంక్ బ్రాంచ్‌లో అకౌంట్ ఓపెన్ చేసేందుకు వెళ్లినప్పుడు, 2019 మార్చి 19న నీరవ్ మోదీ అరెస్టయ్యారు. నీరవ్ మోదీ అప్పగింత కేసు లండన్‌లోని వెస్ట్‌మినిస్టర్ మేజిస్ట్రేట్ కోర్టులో 2020 మే నుంచి నడుస్తోంది.నీరవ్ మోదీ కుటుంబం తరాలుగా వజ్రాల వ్యాపారంలో ఉంది. భారత్‌లో రిటైల్ జ్యువెల్లరీ కంపెనీ అయిన గీతాంజలి గ్రూప్ అధిపతి మెహుల్ చోక్సీతో నీరవ్ మోదీ దాదాపు 10 ఏళ్లు కలిసి పనిచేశారు.ఆ తర్వాత, భారత్‌లో ఫైర్‌స్టార్ డైమండ్ అనే కంపెనీని స్థాపించారు.కింగ్‌ఫిషర్ కంపెనీ యజమాని విజయ్ మాల్యా భారతీయ బ్యాంకులకు 9 వేల కోట్ల రూపాయలకు పైగా అప్పు ఉన్నట్లు భారత ప్రభుత్వం చెబుతోంది.కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ కంపెనీ కోసం బ్యాంకుల నుంచి వేల కోట్ల రూపాయలు రుణాలుగా తీసుకుని, వాటిని తిరిగి చెల్లించకుండా విదేశాలకు వెళ్లిపోయినట్లు మాల్యాపై ఆరోపణలు ఉన్నాయి. ఆర్థిక ఇబ్బందుల కారణంగా కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ మూతపడింది.విజయ్ మాల్యా 2016 మార్చిలో బ్రిటన్‌కు వెళ్లారు. అప్పటి నుంచి ఆయన లండన్‌లోనే నివసిస్తున్నారు. మాల్యాను భారత్‌కు తిరిగి తీసుకొచ్చేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థలు బ్రిటన్ కోర్టులో న్యాయపోరాటం చేస్తున్నాయి.నిజానికి, భారత్ – బ్రిటన్ 1992లో అప్పగింత ఒప్పందంపై సంతకాలు చేశాయి. కానీ, అప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్కరిని మాత్రమే అలా రప్పించారు.ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) మాజీ చీఫ్ లలిత్ మోదీ 2010 నుంచి బ్రిటన్‌లో నివాసముంటున్నారు.ఐపీఎల్ చీఫ్‌గా ఉన్న సమయంలో, ఐపీఎల్ వేలంలో రిగ్గింగ్‌కు పాల్పడ్డారని లలిత్ మోదీపై ఆరోపణలు ఉన్నాయి.అయితే, ఈ ఆరోపణలను ఆయన ఖండిస్తూ వస్తున్నారు. మరోవైపు, ఆయన్ను తిరిగి రప్పించడానికి భారత్ ఎన్నో విఫల యత్నాలు చేసింది.2008లో, ఐపీఎల్ ఏర్పాటులో లలిత్ మోదీ కీలకపాత్ర పోషించారు. అది ఇప్పుడు వేల కోట్ల రూపాయల ఇండస్ట్రీగా మారింది.2010లో, రెండు జట్ల ఫ్రాంచైజీల వేలంలో అవకతవకలకు పాల్పడ్డారనేది లలిత్ మోదీపై ఉన్న ప్రధాన ఆరోపణ.

అనుమతులు లేకుండా ప్రసార, ఇంటర్నెట్ హక్కులను విక్రయించారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.లలిత్ మోదీ క్రికెట్ వ్యవహారాల్లో పాల్గొనకుండా 2013లో, భారత క్రికెట్ నియంత్రణ బోర్డు (బీసీసీఐ) శాశ్వత నిషేధం విధించింది.బ్యాంకులను రూ.5,700 కోట్లకు మోసం చేయడం, మనీలాండరింగ్ వంటి కేసుల్లో ప్రధాని నిందితుడిగా ఉన్నారు గుజరాత్‌కు చెందిన బడా వ్యాపారవేత్త నితిన్ సందేసరా. స్టెర్లింగ్ బయోటెక్ కంపెనీ యజమాని అయిన నితిన్ జె.సందేసరాను పరారీలో ఉన్న ఆర్థిక నేరస్తుడిగా ప్రకటించారు. ఈయనతో పాటు హితేశ్ నరేంద్రభాయ్ పటేల్, దీప్తి సందేసరా, చేతన్ సందేసరా కూడా ఈ కేసులో నిందితులుగా ఉన్నారు.2017లో, కేంద్ర దర్యాప్తు సంస్థలు దర్యాప్తు ప్రారంభించడానికి కొద్దిరోజుల ముందు ఈ కుటుంబం భారత్ నుంచి పారిపోయింది. దుబయ్ మీదుగా నైజీరియాకు వెళ్లిపోయింది. సందేసరా కుటుంబం నైజీరియా, అల్బేనియా దేశాల పౌరసత్వం పొందింది.

# ఇద్దరు చిన్నారులను నరికి చంపిన తల్లి

**అపార్ట్మెంటు 6వ అంతస్తు నుండి దూకి ఆత్మహత్య**

**ఘటన స్థలంలో కొబ్బరిబొండాలు నరికే కత్తి లభ్యం**

**రక్తపు మడుగులో చిన్నారులు**





**కుత్బుల్లాపూర్ ప్రజాబలం ప్రతినిధి:** జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాజీ లేఔట్ లో గల సహస్ర మహేష్ హైట్స్ అనే అపార్ట్మెంటులో అమానుషమైన ఘటన జరిగింది. గురువారం, తేజ (30) అనే మహిళ వాళ్ళ ఇద్దరు కుమారులైన హర్షిత్ రెడ్డి (11) ఆశిష్ రెడ్డి (8)లను కొబ్బరిబోండం నరికే కత్తితో నరికగా హర్షిత్ అక్కడికక్కడే చనిపోయాడు, రెండవ అబ్బాయి హాస్పిటల్లో చికిత్సపొందుతూ మరణించాడు. ఇద్దరు కుమారులను నరికినన్తరం తల్లి తేజ సైతం అపార్ట్మెంట్ యొక్క 6వ అంతస్తు నుండి దూకి ఆత్మహత్యకు పాలుపడడంతో అక్కడికక్కడే మృతి చెందింది. దీని వెనుక కుటుంబ కలహాలు ఉన్నాయా లేదా మానసిక స్థితి బాగోలేకపోవడమా అనే విషయాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



# ఇద్దరు చిన్నారులను కాపాడిన తిరుమల పోలీసులు

తిరుమల వరాహస్వామి అతిథి గృహం పార్కింగ్ వద్ద ఊపిరి ఆడకకుండా కారులో ఉన్న చిన్నారులను పోలీసులు కాపాడారు. టాక్సీ డ్రైవర్లు కారులో ఉన్న చిన్నారులను గుర్తించారు. వెంటనే తిరుమల ట్రాఫిక్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కారు అద్దాలను పగలకొట్టి చిన్నారులను రక్షించారు. వెంటనే తిరుమల అశ్విని ఆస్పత్రికి తరలించారు. చిన్నారుల తల్లిదండ్రులు నడకమార్గంలో రావడంతో పెద్దనాన్న గంగయ్య పిల్లలను నిర్లక్ష్యంగా కారులో వదిలివెళ్లినట్లు గుర్తించారు. చిన్నారులను నిర్లక్ష్యంగా వదిలివెళ్లిన చిన్నారుల పెద్దనాన్నపై ట్రాఫిక్ సిబ్బంది పోలీసులకు పిర్యాదు చేసారు.

# పాతబస్తీలో మెట్రో సవాల్

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** ఏప్రిల్ 18, హైదరాబాద్‌లో మెట్రో రైలు పట్టాలెక్కిన నాటి నుంచి నగరంలో ట్రాపిక్ రూపురేఖలే మారిపోయాయి. మెట్రో నడిచే మార్గాల్లో అభివృద్ధి సైతం అంతే వేగంగా పెరిగిపోయింది. రియల్ ఎస్టేట్ ప్రభావం సైతం ఊహించని స్థాయికి చేరింది. వ్యాపార, వాణిజ్య సముదాయాలు, పెరిగిన ఉపాధి అవకాశాలు.. ఇలా ఒక్కమాటలో చెప్పాలంటే మెట్రో ఏర్పాటుకు ముందు హైదరాబాద్, ఏర్పాటు తరువాత హైదరాబాద్ అనేంతలా నగరంలో ఊహించని మార్పులు చకచకా జరిగిపోయాయి. ఫేజ్ వన్‌లో నగరంలోని ప్రధాన మార్గాలను కలుపుతూ మెట్రో స్టేషన్ల నిర్మాణం జరిగింది. దాదాపు ట్రాఫిక్ సమస్య విపరీతంగా ఉండే ప్రాంతాల్లో మెట్రో ఏర్పాటుతో ప్రయాణికులకు ట్రాఫిక్ కష్టాలు చాలావరకూ తగ్గాయి. అయితే నిత్యం రద్దీగా ఉండే హైదరాబాద్ నగరంలోని పాతబస్తీ ఏరియా మీదుగా మాత్రం మెట్రో ఏర్పాటు జరగలేదు. రాజకీయ, ఆర్థిక కారణాలతో మెట్రోకు ఇన్నాళ్లు మోక్షం కలగలేదు. తాజాగా మెట్రో ఏర్పాటుకు మోక్షం లభించడంతో ఓల్డ్ సిటీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ మెట్రో నిర్మాణం మొదటి దశలోనే ఓల్డ్ సిటీ మీదుగా లేన్ వేసేందుకు సన్నాహాలు జరిగాయి. అప్పట్లో ఎంజీబిఎస్ నుంచి ఫలక్‌నూమా వరకూ 7.5 కిలోమీటర్ల మేర మెట్రోరైలు మార్గాన్ని నిర్మించేందుకు ఏర్పాట్లు జరిగాయి. కానీ కొన్ని రాజకీయ పరిణామాలు, ప్రభుత్వంపై ఒత్తిడితో ఓల్డ్ సిటీ మెట్రోకు మోక్షం లభించలేదు. రేవంత్ రెడ్డి సర్కారు అధికారం చేపట్టిన తరువాత తాజాగా ఒల్డ్‌సిటీలో మెట్రోనిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. మెట్రో రూట్‌లో స్వల్ప మార్పులు చేసిన రేవంత్ రెడ్డి సర్కార్.. ఫైనల్‌గా ఎంజీబిఎస్ నుంచి చంద్రాయణగుట్ట వరకూ 7.5 కిలోమీటర్ల మార్గంలో నయా మెట్రో నిర్మాణానికి చకచక చర్యలు తీసుకుంటోంది. ఈ మార్గంలో మెట్రో నిర్మాణం వల్ల ప్రభావితమయ్యే 1100పైగా ప్రైవేటు ఆస్తులను ఇప్పటికే అధికారులు గుర్తించారు. వీటిలో 205 ఆస్తులకు నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేశారు. మెట్రో ఏర్పాటుతో భూములు, ఆస్తులు కోల్పోతున్న, నిర్మాణాలు పాక్షికంగా ధ్వంసమవుతున్న కుటుంబాలను గుర్తించి వారికి 212కోట్ల రూపాయలు చెల్లించారు. మెట్రో నిర్మాణానికి ముందు ఓల్డ్ సిటిలో రోడ్లు విస్తరించే పనిలో పడింది ప్రభుత్వం. ఇందులో భాగంగా విద్యుత్ లైన్లు, టెలిఫోన్ కేబుళ్లను తొలగించి లైన్ క్లియర్ చేస్తున్నారు. మెట్రో అధికారులతోపాటు పోలీస్, రెవెన్యూ సిబ్బంది సమక్షంలో పనులు వేగంగా సాగుతున్నాయి. విస్తరణ పూర్తైన వెంటనే కేంద్రం అనుమతి తీసుకుని మెట్రో నిర్మాణ పనులు మరింత వేగవంతం చేస్తారు. ఓల్డ్‌సిటీలో మైనార్టీ, హిందూ మతాలు సెంటిమెంట్‌కు ముడిపడిన ప్రార్థనాస్థలాలు, ఆస్తులు కీలకంగా మారాయి. చారిత్రాత్మక కట్టడాలకు మతపరమైన స్థలాలకు ఇబ్బందిలేకుండా విస్తరణ పనులు చేయడమనేది మెట్రో? సిబ్బందికి పెను సవాలుగా మారింది. విస్తరణలో భాగంగా అడ్డుగా ఉన్న నిర్మాణాలు తొలిగించడంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే మెట్రో సిబ్బందికి ఉన్నతాధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. మెట్రో మార్గం విస్తరణలో భాగంగా 1100 ఆస్తులను తొలిగించాల్సి ఉంది. వీటిలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన అధికారులకు సహకరించే వాళ్లు చాలా తక్కువ మంది ఉన్నారు. మిగతావారిని ఒప్పించి ,రోడ్ల విస్తరణ చేయడం ప్రభుత్వానికి ఎదురయ్యే మరో ఛాలెంజ్. ఇవన్నీ సమస్యాత్మక ప్రాంతాలు కావడం మరో సమస్య. అందుకే ఆచితూచి అడుగులు వేయాల్సి వస్తోంది. స్వచ్ఛంధంగా ఆస్తులను మెట్రో నిర్మాణానికి ఇచ్చేందుకు ముందుకు రావాలంటూ ప్రభుత్వం స్థానికులను కోరుతోంది. అవగాహన కల్పిస్తోంది. ఇలా భూసేకరణ సవాళ్లు అధిగమించి, మెట్రో రైలును ఓల్డ్ సిటీలో పట్టాలెక్కించడమే ఇప్పుడు అధికారుల ముందు ఉన్న బిగ్ ఛాలెంజ్. మెట్రో నిర్మాణానికి భూసేకరణ అడ్డంకులు తొలగి, సాధ్యమైనంత వేగంగా మెట్రో నిర్మాణం పూర్తైతే ఓల్డ్ సిటీ రూపురేఖలు మారిపోతాయి. ఆర్థిక అభివృద్ధితోపాటు రియల్ ఎస్టేట్ పీక్స్‌కు చేరుకుంటుంది. కొత్తగా నిర్మించబోతున్న ఎంజీబిఎస్ టూ చంద్రయాణగుట్ట మెట్రో మార్గంలో మొత్తం నాలుగు మెట్రో స్టేషన్లు ఏర్పాటు చేయబోతున్నారు. ఎంజీబీఎస్ నుంచి మొదలైన మెట్రో రైలు సాలర్జంగ్ మ్యూజియం, చార్మినార్, శాలిబండ, ఫలక్ నూమా స్టేషన్ల మీదుగా చంద్రాయణగుట్ట చేరుకుంటుంది. మెట్రో అందుబాటులోకి వస్తే ఓల్డ్ సిటీవాసులకు చుక్కలు చూపిస్తున్న ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టినట్లే. పర్యాటకుల తాకిడి పెరిగి టూరిజం మరింతగా అభివృద్ధి చెందుతుంది.

**కోర్టును ఆశ్రయించిన . యాక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్**

హైదరాబాద్ పాతబస్తీ మెట్రో కారిడార్ నిర్మాణంలో చారిత్రక కట్టడాలకు నష్టం కలిగించవద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. యాక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం పురవాస్తు శాఖ గుర్తించిన కట్టడాలను కూల్చొద్దని ఆదేశించింది. హైదరాబాద్ పాతబస్తీ మెట్రో కారిడార్ నిర్మాణంలో పురావస్తు కట్టడాలను కూల్చడంపై దాఖలైన పిల్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. పాతబస్తీలో మెట్రో కారిడార్ ఏర్పాటులో భాగంగా పురాతన కట్టడాలను కూల్చి వేస్తున్నారంటూ యాక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ హైకోర్టును ఆశ్రయించింది. పురాతన కట్టడాలను కూల్చడం లేదని అదనపు అడ్వకేట్ జనరల్ కోర్టుకు వివరించారు. మెట్రో కారిడార్ నిర్మాణంలో ఆర్కియాలజీ గుర్తించిన కట్టడాల జోలికి పోవద్దని ధర్మాసనం ఆదేశించింది. మెట్రో అలైన్‌మెంట్‌లో తొలగించే కట్టడాల వివరాలతో పూర్తి అఫిడవిట్ సమర్పించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ వ్యవహారంపై కేసు విచారణ ఏప్రిల్ 22కు వాయిదా పడింది. హైదరాబాద్ పాతబస్తీలో మెట్రో లైన్ నిర్మాణం కోసం కొద్ది రోజుల క్రితం పనులు ప్రారంభమయ్యాయి. ఇళ్లను తొలగించే ప్రాంతంలో బాధితులకు పరిహారం చెల్లించి కట్టడాలను తొలగిస్తున్నారు. ఈ క్రమంలో చారిత్రక కట్టడాలకు నష్టం కలుగుతోందని పిల్ దాఖలైంది

# జలమండలి మోటార్ ఫ్రీ టాప్ డ్రైవ్ మోటర్ పంపులు సీజ్

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** ఏప్రిల్ 18, నీటి పంపింగ్ కోసం మోటార్లను వాడుతున్న వారిపై జలమండలి అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. 'మోటార్ ఫ్రీ టాప్ డ్రైవ్' పేరుతో నగరంలోని పలు ప్రాంతాల్లో తనిఖీలు చేపడుతున్నారు. బుధవారం 32 మోటార్లను స్వాధీనం చేసుకోగా.. 38 మందికి జరిమానా విధించారు. జలమండలి సరఫరా చేసే నీటిని అక్రమంగా మోటార్లతో తోడుతున్న వారిపై జలమండలి అధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. రెండు రోజులుగా మోటార్ ఫ్రీ టాప్ డ్రైవ్ పేరుతో ఎక్కడికక్కడ తనిఖీలు చేపడుతున్నారు. నగరంలోని ఓ అండ్ ఎం డివిజన్ – 6, ఎస్ఆర్ నగర్ లోని మధురానగర్ పరిసర ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా హాస్టళ్లు, వాణిజ్య సముదాయాలు ఉన్న ప్రాంతంలో లో–ప్రెషర్ తలెత్తుతున్న ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి తనిఖీలు చేశారు. కొంతమంది వినియోగదారుల ఇండ్లలో అక్రమంగా మోటార్లు వినియోగిస్తున్నట్లు గుర్తించారు. ఎండీ అశోక్ రెడ్డి ఓ హాస్టల్ ప్రాంగణంలోకి వెళ్ళగా.. ఆ యజమాని తన నల్లాకు వ్యవసానికి వినియోగించే 2 హెచ్ పి మోటర్ తో నీటిని తోడడంతో యజమానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పది ఇళ్లకు సరిపడా నీటిని ఒక్కడే వాడితే మిగతా వాళ్ళు ఏమైపోవాలని ప్రశ్నించారు. మరోసారి ఇలాంటి తప్పు చేస్తే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. అలాగే ఆ హాస్టల్ కు నెలవరకు నీటిని నిలిపివేసి?. ట్యాంకర్ సైతం బుక్ చెయ్యకుండా బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని అధికారులను ఆదేశించారుఇదే ప్రాంతంలో మరో భవనానికి సైతం వ్యవసాయ మోటార్ వాడుతూ పట్టుపడగా కనెక్షన్ తొలగించారు. నెల వరకు ట్యాంకర్ కూడా సరఫరా నిలిపివేయమని ఎండీ అధికారులకు సూచించారు. ఈ డ్రైవ్ ను ఎస్ ఆర్ నగర్ ప్రాంతంలో వారం పాటు కొనసాగించాలన్నారు. ప్రతిరోజూ వాటర్ సప్లై సమయంలో తనిఖీ చేసి మోటార్లు వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# ఐపీఎల్ లో ఫిక్సింగ్...అనుమానాలు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** ఏప్రిల్ 18, ఐపిఎల్ 2025లో మ్యాచ్ ఫిక్సింగ్ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయా? తెర వెనక ఐపీఎల్ జట్లను నయానా భయానా లొంగదీసుకోవటానికి హైదరాబాద్ కేంద్రంగా లాబీయింగ్ నడుస్తోందా? హైదరాబాద్?లోనే ఓ బడా వ్యాపారవేత్త ఈ ఐపీఎల్ మ్యాచ్ ఫిక్సింగ్ కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశాడా? అంటే అవుననే సమాధానం వస్తుంది. ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అన్ని ఐపీఎల్ జట్ల ఆటగాళ్లకు బీసీసీఐ వార్నింగ్ ఇచ్చింది. ఐపీఎల్ సీజన్ వచ్చిందంటే చాలు.. ఏదో ఒక వివాదం లేకుండా సీజన్ పూర్తి కాదు. తాజాగా జరుగుతున్న సీజన్ అందుకు మినహాయింపు కాదు. గతంతో పోలిస్తే ఇటీవల కాలంలో ఐపీఎల్ సీజన్‌లో వెలుగు చూస్తున్న వివాదాలు కొంత తగ్గాయన్న మాట వినిపిస్తోంది. అందుకు చెక్ పడేలా.. తాజాగా బీసీసీఐ నేరుగా రంగంలోకి దిగటం.. స్పష్టమైన హెచ్చరికను జారీ చేయటం సంచలనంగా మారింది. ఐపీఎల్ ఎడిషన్ 18 రసవత్తరంగా సాగుతోంది. ఇప్పటికే దాదాపు అన్ని జట్లు సగం మ్యాచులు ఆడేశాయి. మరో ఆఫ్ సీజన్ మిగిలి ఉంది. ఎలాంటి అవాంతరాలు లేకుండా ఫస్ట్ హాఫ్ సక్సెస్?ఫుల్?గా కంప్లీట్ అయ్యింది. ఓ వైపు పరుగుల వరద పారుతుండగా.. కొన్ని మ్యాచుల్లో బౌలర్ల అద్భుత ప్రదర్శనతో ఓడిపోయే మ్యాచ్?లను కూడా టర్న్ చేశారు. ఇలా ఎలాంటి ఆటంకాలు లేకుండా సాగుతోన్న ఐపీఎల్?లో మ్యాచ్ ఫిక్సింగ్ వ్యవహారం ప్రకంపనలు సృష్టిస్తోంది. ఐపీఎల్?లో మ్యాచ్ ఫిక్సింగ్ చేసేందుకు కొన్ని శక్తులు ప్రయత్నాలు చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

హైదరాబాద్‌కు చెందిన ఒక వ్యాపారి చట్టవ్యతిరేక పనులు చేసేలా వ్యక్తుల్ని ఒత్తిడికి గురి చేస్తున్నట్లుగా బీసీసీఐ వెల్లడించింది. ఈ సందర్భంగా ఐపీఎల్‌తో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేసింది. ఆ వ్యాపారి విషయంలో జాగ్రత్తగా ఉండండి. క్రికెటర్లు.. కోచ్‌లు.. సహాయ సిబ్బంది.. వ్యాఖ్యాతలు.. ఐపీఎల్‌తో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరికలు జారీ చేసింది. అలాగే అతనికి దూరంగా ఉండాలని ఐపీఎల్ జట్లకు.. బీసీసీఐ హెచ్చరించడం సంచలనంగా మారింది. అయితే గతంలో క్రికెట్ బెట్టింగ్స్, మ్యాచ్ ఫిక్సింగ్?లు చేసిన అనుభవం ఆ వ్యాపారవేత్తకు ఉందని.. అతడికి పంటర్లు, బుకీలతో దగ్గరి సంబంధాలు ఉన్నాయని బీసీసీఐ పేర్కొంది. అతడు మళ్లీ యాక్టివ్ అయ్యాడని, మ్యాచ్ ఫిక్సింగ్ చేసేందుకు జట్టు యజమానులుఆటగాళ్లను కలిసేందుకు ట్రై చేస్తున్నాడని.. అతడితో జాగ్రత్తగా ఉండాలని సూచించింది. డబ్బే కాకుండా విలువైన వస్తువులు, గిఫ్ట్?లు ఎరగా వేస్తాడనీ, కుటుంబ సభ్యులకు కూడా విలువైన గిఫ్టులు పంపి రొంపిలోకి లాగుతాడని హెచ్చరించింది. అతడితో జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఇప్పటికే అతడు ఎవరినైనా సంప్రదిస్తే తమకు సమాచారం అందించాలని సూచించింది. బుకీల వలలో చిక్కుకుని భవిష్యత్ పాడు చేసుకోవద్దని హెచ్చరించింది.

ఎవరీ హైదరాబాదీ వ్యాపారి? అన్న చర్చ ఇప్పుడు జోరుగా సాగుతోంది. గతంలో ఎప్పుడూ ఈ విధంగా ఒక బిగ్ షాట్ ను ఉద్దేశించి ఈ తరహా వార్నింగ్ లు ఇచ్చింది లేదని చెబుతున్నారు. ఐపీఎల్ వ్యక్తులతో స్నేహం చేయటానికి.. సంబంధాలు పెంచుకోవటానికి సదరు వ్యాపారి ప్రయత్నిస్తున్నట్లుగా బీసీసీఐ పేర్కొంది. ఖరీదైన బహుమతులతో బుట్టలో వేసుకోవటం అనే వ్యూహాన్ని అమలు చేస్తున్న సదరు వ్యాపారి.. ఇప్పటికే పలువురికి ఖరీదైన బహుమతుల్ని ఇచ్చి కొందరితో పరిచయాలు పెంచుకున్నట్లుగా తెలుస్తోంది. ఈ వ్యవహారం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.

# రజతోత్సవ సభకు అడ్డంకులెన్నో

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** ఏప్రిల్ 18, ఃఖీూ రజతోత్సవ సభ గులాబీ దళంలో గుబులు రేపుతోందట. 2001 ఏప్రిల్ 27న పురుడు పోసుకున్న నాటి తెలంగాణ రాష్ట్ర సమితే నేటి భారత రాష్ట్ర సమితి.. ఃఖీూగా అవతరించింది. తన 24 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తిచేసుకొని ఈ నెల 27న 25వ ఏట అడుగు పెడుతోంది. ఈ పాతికేళ్ల పండుగ ఉత్సవాలను 10 లక్షల మందితో బహిరంగ సభను ఘనంగా నిర్వహించి సక్సెస్ చేయాలని గులాబీ బాస్ కేసీఆర్ నిర్ణయించారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బహిరంగ సభకు ప్లాన్ చేసి ఆ బాధ్యతలను హరీశ్ రావుకు అప్పగించారు కేసీఆర్. ఇంతవరకు బాగానే ఉన్నా ఇక్కడే అసలు సమస్య మొదలైందట. సభా నిర్వహణ కోసం అప్పటివరకు యాక్టివ్‌గా తిరిగిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సభ ఏర్పాట్ల విషయంలో చుట్టపు చూపుగా మారిపోయారట. ఇక సభ నిర్వహించే వరంగల్ లోనే మకాం వేస్తానని చెప్పిన హరీశ్ రావు ఇంత వరకు సభా నిర్వహణ ప్రాంతానికిగానీ, వరంగల్ నగరానికిగాని రానే రాలేదట. హరీశ్ దరావు ఒక్కసారిగా రజతోత్సవ సభా నిర్వహణ బాధ్యతల నుంచి తెరమరుగయ్యారనే చర్చ జిల్లా రాజకీయాల్లో హాట్ హాట్ గా సాగుతోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ కీలక నేత, ఎమ్మెల్సీ కవిత కూడా సభా నిర్వహణ విషయంలో కీలక పాత్ర పోషిస్తారని ఇంటర్నల్ సమావేశాల్లో కేసీఆర్ ఆదేశించారని గులాబీ శ్రేణుల్లో గుసగుసలు విన్పిస్తున్నా.. వాళు కూడా ఇప్పటివరకు ఓరుగల్లు మొహం చూడలేదు. ఈ పరిణామం అటు గులాబీ శ్రేణుల్లోనూ, ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లోనూ హాట్ టాపిక్‌గా మారింది. రజతోత్సవ సభా వేదిక ఎల్కతుర్తికి షిఫ్ట్ అయ్యాక ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నిర్వహణ బాధ్యతల విషయంలో అనూహ్యంగా ఒక్కసారిగా తెరపైకి వచ్చారు. వీళ్లు వచ్చీ రాగానే అనుమతి విషయంలో ఆదిలోనే అడ్డంకి ఎదురైంది. దీంతో పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగి సభ అనుమతి కోసం హైకోర్టు మెట్లు ఎక్కగా? ఆ లోపే వరంగల్ కమిషనరేట్ సభకు అనుమతి ఇస్తున్నట్లు ప్రకటించింది. ఈ విషయంలో కేసీఆర్ వరంగల్ నాయకులపై అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారట. నాయకుల తీరు వల్ల అనుమతి కోసం హైకోర్టు మెట్లెక్కే పరిస్థితి వచ్చిందని వారిపై ఫైర్ అయ్యారట. ఇక లాభంలేదంటూ పార్టీ అధినేత కేసీఆరే ఇప్పుడు వరంగల్ సభ నిర్వహణ బాధ్యతలను స్వయంగా అంతా తానై పర్యవేక్షిస్తున్నారు. పార్టీ రజతోత్సవ సభలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటే ఆ స్థాయి ప్రాచుర్యం ఇంత వరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాకపోవడంపై అధినేత కేసీఆర్ తీవ్ర అసహనంతో ఉన్నారంట. ఓరుగల్లు నేతలకు ఒకరంటే మరొకరికి పొసగక పోవడంతో తీవ్ర అసహనంతో ఉన్న కేసీఆర్.. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి. ఈ ముగ్గురికి తలా ఓ రెండు నియోజకవర్గాలను మాత్రమే అప్పగించారంట. మరో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌కు మహబూబాబాద్ బాధ్యతలిచ్చారు. మొత్తం 10 లక్షల జనసమీకరణ కోసం ఇప్పటికే నియోజకవర్గాల వారీగా నేతలకు టార్గెట్లు పెట్టారు. ఏది ఏమైనా పార్టీ శ్రేణులన్నీ కలిసికట్టుగా కదిలి ఎల్కతుర్తి సభను విజయవంతం చేస్తాయా? రాష్ట్రంలో పార్టీకి ఏ మాత్రం ఆదరణ తగ్గలేదని నిరూపించాలనుకున్న కేసీఆర్ ప్లాన్ వర్కవుట్ అవుతుందా? వేచి చూడాలి..

# బహదూర్ పల్లి లో తాగుబోతుల హల్ చల్

మేడ్చల్ దుండిగల్ పోలీసు పరిధిలోని బహదూర్ పల్లిలో తాగుబోతులు హల్ చల్ చేసారు. శుక్రవారం తెల్లవారు జామున 5 గంటలకు అయోధ్య విల్లాల్లోకి చొరబడి కారు అద్దాలు ధ్వంసం చేసారు. అడ్డు వచ్చిన మహిళలను,స్థానికుల పై బూతు పురాణం లంకించుకున్నారు. అడ్డుకున్న సెక్యూరిటీ గార్డు ను చితకబాది,ఇష్టాను సారంగా పిడి గుద్దులు గుద్ది కాళ్లతో తన్ని పరారైయారు. సూరారం కాలనీకి చెందిన మన్నే బాలేష్, వారాల నర్సింహ వారసులు అజయ్, నితిన్, లాలూ, తిరుమలేష్ గా గుర్తించారు. సీసీ ఫుటేజీ ని దుండిగల్ పోలీస్ లు పరిశీలించారు. ఘటనతో మహిళలు, కాలనీ వాసులు భయాందోళనలో వున్నారు. డ్రగ్స్ తీసుకొని హల్చేల్ చేసినట్లు బాధితులు ఆరోపించారు. నిందితులను కఠినంగా శిక్షించాలంటూ స్థానికులు డిమాండ్ చేసారు. సెక్యూరిటీ గార్డుపై కాళ్లతో తన్ని ఇష్టానుసారంగా పిడిగుద్దులు గుద్దడంతో నేపాల్ కు చెందిన సెక్యూరిటీ గార్డెన్ అసోసియేషన్ సభ్యులు నిరసన వ్యక్తం చేసారు.

# మామిడిని దెబ్బతీసిన అకాల వర్షాలు

**వరంగల్ ప్రజాబలం ప్రతినిధి: ఏప్రిల్ 18**, ఉమ్మడి వరంగల్ జిల్లా మామిడి రైతులను అకాల వర్షాలు కోలుకోలేని దెబ్బ తీశాయి. వీచిన ఈదురుగాలులకు ఉమ్మడి జిల్లాలోని చాలా చోట్ల మామిడి కాయలు రాలిపోయాయి. పంట చేతికొచ్చే సమయంలో కాయలన్నీ నేలరాలడంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వందల ఎకరాల్లో మామిడి కాయలు నేలరాలగా.. అధికారులు పంట నష్టంపై వివరాలు సేకరించే పనిలో పడ్డారుమామిడి తోటలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో దాదాపు 34 వేల ఎకరాల్లో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇందులో అత్యధికంగా మహబూబాబాద్ జిల్లాలోనే ఎక్కువ శాతం మామిడి తోటలు ఉన్నాయి. ఈ జిల్లాలో మొత్తంగా 14,560 ఎకరాల మేర మామిడి తోటలు ఉండగా, హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో 9,600, జనగామ జిల్లాలో 6,700, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 1,500, ములుగు జిల్లాలో 750 ఎకరాల పైగా మామిడి తోటలు విస్తరించి ఉన్నాయి.

ఏటా పూత పూసింది మొదలు.. కాయలు కోతకు వచ్చే వరకు మామిడి రైతులు పెట్టుబడి రూపంలో రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. అయినా వాతావరణ పరిస్థితులు అనుకూలించక పూత రాలడం, అకాల వర్షాలు, వడగండ్ల వానలు దిగుబడిని చాలావరకు దెబ్బ తీస్తున్నాయి. ఫలితంగా ఏటా మామిడి రైతులకు నష్టాలే మిగులుతుండగా, ఈసారి కూడా పరిస్థితి అలాగే ఉందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం పెట్టుబడులు కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదని వాపోతున్నారుఇప్పటికే మామిడి పంట్ల సీజన్ నడుస్తుండటంతో చాలా చోట్లా కాయలు కోతకు వచ్చాయి. ఈ క్రమంలోనే నాలుగైదు రోజుల కిందట ఉమ్మడి జిల్లాలోని మహబూబాబాద్, జనగామ, వరంగల్ జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ఇందులో ప్రధానంగా కోతకు వచ్చిన మామిడి కాయలు రాలాయి. ఇదిలాఉంటే మంగళవారం అర్ధరాత్రి కురిసిన ఈదురుగాలుల వానకు నష్టం మరింత ఎక్కువైంది. ప్రధానంగా మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలతో పాటు హనుమకొండ జిల్లాలోని పరకాల, నడికూడ, శాయంపేట మండలాల్లో కురిసిన వర్షానికి చాలాచోట్ల మామిడి పంటలు దెబ్బతిన్నాయి. చెట్లకు ఉన్న కాయలన్నీ నేలరాలడంతో అన్నదాతల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది.ఉమ్మడి వరంగల్ జిల్లాలో మంగళవారం అర్ధరాత్రి వీచిన ఈదురు గాలులు, భారీ వర్షాలకు చాలా చోట్లా పంటలు దెబ్బతిన్నాయి. పరకాల, శాయంపేట, ఆత్మకూరు, నడికూడ మండలాల్లో నష్ట తీవ్రత ఎక్కువగా ఉంది. చాలా చోట్లా కోతకు వచ్చిన వరి నేలవాలగా, కల్లాల్లో ఆరబోసిన వడ్లు తడిసి ముద్దయ్యాయి. ఇక మొక్కజొన్న కూడా నేలవాలగా, మామిడి తోటల్లో చాలావరకు కాత నేలరాలి తీవ్ర నష్టం వాటిల్లింది. దీంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. కాగా పంట నష్టంపై నివేదిక తయారు చేసేందుకు వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు ఫీల్డ్ విజిట్ చేస్తున్నారు. ఎక్కడెక్కడ.. ఏఏ పంటలు.. ఎంత మేర దెబ్బతిన్నాయో రిపోర్ట్ తయారు చేస్తున్నారు. నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని ఆఫీసర్లు చెబుతుండగా, నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నదాతలు వేడుకుంటున్నారు.

# ఉప ఎన్నికల బరిలో కవిత



**కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి: ఏప్రిల్ 18**, పార్టీ మారితే పవర్ వస్తుందనుకున్న ఎమ్మెల్యేలను అనర్హత వేటు టెన్షన్ వెంటాడుతోంది. వేటు పడితే మాత్రం ఉప ఎన్నిక జరగడం ఖాయం. అయితే ఓ నియోజకవర్గంలో బై ఎలక్షన్ వస్తే మాత్రం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రంగంలోకి దిగబోతున్నారనే చర్చ ఇప్పుడు జోరందుకుంది. పార్టీ క్యాడర్ సైతం కవిత పోటీ చేయాలని డిమాండ్ చేస్తోందట.అదే జరిగితే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల కంటే..వారిద్దరి మధ్య జరిగే బై ఎలక్షన్ పోరు తెలంగాణ రాజకీయాలను మరింత హీటెక్కించడం ఖాయంగా కన్పిస్తోంది. ఇంతకీ అనర్హత వేటు లిస్టులో ఉన్న ఆ ఎమ్మెల్యే ఎవరు? ఎమ్మెల్సీ కవిత పోటీ చేస్తే సిట్టింగ్ సీటు దక్కుతుందా? ఇంతకీ కవిత పోటీకి దిగాలని కోరుతున్న ఆ నేత ఎవరు? వాచ్ దిస్ స్టోరీ.కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఇప్పుడు బై ఎలక్షన్ టెన్షన్ పట్టుకుంది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొత్తలో జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కండువాను మార్చేశారు. బీఆర్ఎస్ పార్టీకే కాదు..ఎమ్మెల్సీ కవితకు వీర విధేయుడిగా ఉన్న సంజయ్ కుమార్ పార్టీ మారుతాడని ఎవరూ ఊహించ లేదు. ఐతే ఎమ్మెల్యేల పార్టీ మార్పును సవాల్‌గా తీసుకున్న బీఆర్ఎస్ సుప్రీంకోర్టులో కేసు వేసింది. దీనిపై ప్రస్తుతం సుప్రీం ధర్మాసనం విచారిస్తోంది.దీంతో సంజయ్‌కు బై ఎలక్షన్ టెన్షన్ పట్టుకుందట. ఎందుకంటే ఓ వైపు బీఆర్ఎస్ నుంచి విమర్శలు రోజురోజుకి తీవ్రతరం అవుతుంటే.. మరో వైపు కాంగ్రెస్ నాయకులు సంజయ్ రాకను ఇప్పటికీ బహిరంగంగానే వ్యతిరేకిస్తున్నారు..అంతేకాదు జగిత్యాలలో మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి సంజయ్‌కి అస్సలు పొసగడంలేదనేది బహిరంగరహస్యం. అధిష్టానం ఇద్దరి మధ్య రాజీకుదర్చాలని ప్రయత్నించినా జీవన్ రెడ్డి మాత్రం వెనక్కి తగ్గడంలేదటఇలాంటి పరిస్థితుల్లో జగిత్యాలలో ఉప ఎన్నిక వస్తే పరిస్థితి ఏంటనే టెన్షన్‌లో సంజయ్ ఉన్నారని లోకల్ టాక్. 2014 ఎన్నికల్లో జగిత్యాలలో బీఆర్ఎస్ తరపున పోటీచేసిన సంజయ్..కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. ఆ తర్వాత 2018 ఎన్నికల్లో గెలిచారు. అయితే సంజయ్ గెలుపు కోసం కవిత అంత కష్టపడినా చివరకు సంజయ్ కాంగ్రెస్ పార్టీలో చేరాడు. దీంతో పార్టీ మారిన సంజయ్ ని ఓడించి రివేంజ్ తీసుకోవాలనుని కవిత భావిస్తున్నట్లు లోకల్ టాక్.సుప్రీంకోర్టు తీర్పుతో ఒకవేళ ఉప ఎన్నికలు వస్తే..జగిత్యాల నియోజకవర్గంలో తాను పాదయాత్ర చేసి కవితను గెలిపించుకుంటామని ఎమ్మెల్సీ రమణ చేసిన వాఖ్యలు ఇప్పుడు చర్చనీయంశంగా మారాయి. ఇప్పటికిప్పుడు ఉప ఎన్నిక వస్తే..జగిత్యాలలో కవిత, సంజయ్ ప్రత్యర్థులుగా నిలబడతారనే టాక్ విన్పిస్తోంది.అయితే సంజయ్ రాకను వ్యతిరేకించిన మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి?బై ఎలక్షన్లో సంజయ్ కి సపోర్ట్ చేస్తారా? లేదా అనేది ఆసక్తికరంగా మారనుంది. జీవన్ రెడ్డి గురించి తెలిసిన వారు మాత్రం ఖచ్చితంగా సపోర్ట్ చేయరంటూ ఓపెన్ గానే చెప్తేస్తున్నారంట. ఒకవేళ ఉప ఎన్నికల్లో జీవన్ రెడ్డి తనకే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తే మాత్రం సంజయ్ పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిలా మారే అవకాశం ఉంది.ఇదిలా ఉంటే జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ పార్టీ మారినా.. కవిత అనుచరులు, పార్టీ క్యాడర్ మాత్రం అలానే ఉన్నారు. జగిత్యాల అభ్యర్థిగా కవిత రంగంలోకి దిగితే వార్ వన్ సైడే అంటోంది గులాబీ దళం. నాడు సంజయ్ గెలుపు కోసముమ్మర ప్రచారం చేసిన కవిత? ఇప్పుడు తన గెలుపు కోసం ఏ రేంజ్ లో ప్రచారం చేస్తారో ఊహించుకోండి అంటున్నాయట పార్టీ శ్రేణులు. ఒకవేళ బై ఎలక్షన్స్ వస్తే జగిత్యాల జగడం రసవత్తరంగా మారనుంది

# భారీగా పెరుగుతున్న కాస్ట్ ఆఫ్ లివింగ్

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:ఏప్రిల్ 18**,ప్రాథమిక విద్య పూర్తి అయిన తర్వాత ఉన్నత విద్యా కోసం చాలామంది విద్యార్థులు పట్టణాలకు లేదా నగరాలకు వెళుతూ ఉంటారు. పట్టణాల్లో చదువు పూర్తి చేసుకున్న వారు ఉపాధి కోసం నగరాలకు వెళుతూ ఉంటారు. తెలంగాణలో ఏ మూలనో ఉన్న వారు సైతం హైదరాబాదులో జీవించాలని కోరుకునే వారు ఎక్కువగానే ఉన్నారు. ఎందుకంటే హైదరాబాదులో ఏదో ఒక పని చేసుకుంటూ ఉపాధి పొందవచ్చని.. అలాగే డబ్బు బాగా సంపాదించవచ్చని అనుకుంటారు. అయితే ప్రస్తుత కాలంలో జీతాలతో పాటు.. ఖర్చులు కూడా బాగానే పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఇంటి అద్దె విషయంలో తడిసి మోపెడ అవుతుందని ఇక్కడకి వలస వచ్చిన వారు చెబుతున్నారు. వచ్చే జీవితంలో సగం వరకు ఇంటి అద్దె చెల్లించడానికి సరిపోతుందని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రస్తుతం అద్దె రేట్లు హైదరాబాదులో ఎలా ఉన్నాయో చూద్దాం..ఇటీవల ఇన్ఫో మెన్స్ ఆన్లైన్ మీడియా స్టార్ టాప్ ఇన్ఫర్మేషన్ ప్లాట్ ఫామ్ ఓ సర్వే నిర్వహించింది. హైదరాబాదులో లివింగ్ కాస్ట్ ఎలా ఉంది? అనే దానిపై రీసెర్చ్ చేసి వివరాలను బయటపెట్టింది. ఈ పరిశోధనలో భాగంగా మొత్తం దేశవ్యాప్తంగా 10 ప్రధాన నగరాలను ఎంచుకుంది. ఇందులో ముంబై రూము 35, 887 తో మొదటి స్థానంలో ఉండగా.. జైపూర్ 27,813 తో చివరి స్థానంలో నిలిచింది. హైదరాబాదు ఆరవ స్థానంలో నిలిచింది.హైదరాబాదులో జీవించాలంటే నెలకు కనీసం 30 నుంచి 50 వేల వరకు ఖర్చు అవుతుందని ఈ సంస్థ తెలిపింది. ఇందులో ప్రధానంగా అద్దె ఇంటికి రూ.8, 000 చెల్లించాల్సిందే. ఇది కూడా సింగిల్ రూమ్ మాత్రమే. కాస్త ఫ్లెక్సిబుల్ రూమ్ కావాలంటే కనీసం రూపం 15 వేల వరకు అవుతుంది. ఇక కిరాణా ఖర్చులు, రవాణా ఖర్చులు, నిత్యవసరాలు, అదనపు ఖర్చులు కలిపి మొత్తం 31,000 అవుతుందని ఈ సంస్థ తెలిపింది. ఇక పిల్లల స్కూల్ ఫీజులు తోపాటు వైద్య ఖర్చులు అదనంగా భరించాల్సి వస్తుంది. ప్రస్తుతం సామాన్యులు వీటితోనే సతమతమవుతున్నారు. సినిమా లేదా ఇతర వ్యసనాలు ఉంటే మాత్రం ఈ ఖర్చుల్లో కొన్ని మాయం అవుతుంటాయి. ఎందుకంటే ఫ్యామిలీతో కలిసి సినిమాకు వెళ్లాలంటే కనీసం రూ.1500 వరకు అవుతుంది. సామాన్యులు నెలకు ఒక్కసారి సినిమాకు వెళ్లిన కనీసం రూ.2,000 వరకు చెల్లించాల్సిందే.ఇక పార్కులు లేదా ఫంక్షన్ల లాంటి కార్యక్రమాలకు మరింత ఖర్చు అయ్యే అవకాశం ఉంది. అయితే కొందరు వచ్చిన ఆదాయం సరిపోకపోవడంతో అదనంగా అప్పులు చేయాల్సి వస్తుంది. ఇలా బ్యాంకు నుంచి కూడా రుణాలు తీసుకొని జీవితాన్ని గడుపుతున్నారు. అయితే మిగతా ప్రదేశాల్లో కంటే హైదరాబాదులో అన్ని ధరలు పెరిగిపోయాయి. దీంతో సగటు మానవుడు ఇక్కడ జీవించాలంటే కనీసం రూ. 50వేల ఆదాయం వస్తూ ఉండాలి. కానీ చాలామందికి ఆ పరిస్థితి లేదు. ఒకవేళ అంత జీతం వచ్చినా అదనపు అనారోగ్యాలు వచ్చే అవకాశాలు ఉంటున్నాయి. అయితే ఖర్చులను తగ్గించుకొని ప్రయత్నం చేస్తేనే ఆదాయం సరిపోయే అవకాశం ఉంటుందని కొందరు నిపుణులు తెలుపుతున్నారు.

# అందుబాటులోకి తార్నాక జంక్షన్

తార్నాక గత 8 సంవత్సరాలుగా మూసి ఉన్న తార్నాక జంక్షన్ మళ్లీ వాహనదారులకు అందుబాటులోకి వచ్చింది.తార్నాక జంక్షన్ సిగ్నల్ ను ట్రాఫిక్ సిటీ పోలీసులు రీ ఓపెన్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి లాలాపేట్ వైపు వాహనాలు నేరుగా రాకపోకలు సాగించేందుకు ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఏప్రిల్ 18 (నేటి) నుంచి మే 2 వరకు ట్రయల్ రన్ ను నల్లకుంట ట్రాఫిక్ పోలీసులు నిర్వహించనున్నారు.

# అర్ధరాత్రి వేళలో నంద్యాల టౌన్ లో ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా ఎస్పీ

## నంద్యాల పట్టణంలో నైట్ బీట్ లను,పోలీసు వారి పనితీరును పరిశీలన




నంద్యాల నేర నివారణ శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా రాత్రి గస్తీ విధులలో భాగంగా పోలీసులు నిర్వహిస్తున్న పనితీరును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నైట్ బీట్ సిబ్బందికి మరియు చెకింగ్ అధికారులకు కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. రాత్రి గస్తీలలో సిబ్బంది వారి స్టేషన్ పరిదిలోని నేరచరిత్ర గలవారిపై,అనుమానితులపై కదలికలపై నిఘా ఉంచాలి. పోలీసు అధికారులు స్టేషన్ పరిధిలోని నేరచరిత్ర గలవారిపై, అనుమానితుల వివరాలు వారి అడ్రస్ ఫోన్ నంబర్స్ తో సహ బీట్ బుక్ లలో పొందుపరచాలని సూచించారు. నైట్ బీట్ సిబ్బంది ప్రతి ఒక్కరు తప్పనిసరిగా టార్చిలైట్ మరియు లాఠీని కల్గిఉండాలని తెలియజేశారు. ప్రజల కోసం నంద్యాల పోలీసులు ఉన్నారనే భద్రత భావాన్ని ప్రజల్లో పెంపోదించేందుకు కృషి చెయ్యాలని,రాత్రి పూట దొంగతనాలు, అల్లర్లు ,గొడవలు జరగకుండా చర్యలు తీసుకోవాలి. రాత్రి వేళలో అనవసరంగా తిరిగే వారిపై ప్రత్యక దృషి ఉంచి వారి వేలిముద్రలు తనిఖీ చెయ్యలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పై చర్యలు తీసుకోవని,రాత్రి వేళల్లో తిరిగే అనుమానస్పద వ్యక్తులను విచారిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చెయ్యాలి. పట్టణ మరియు గ్రామ శివారు ప్రాంతాలలో గస్తీ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ,అసాంఘిక కార్యకలపాలను అడ్డుకట్టవేసేందుకు చర్యలు చేపట్టారు. విశ్రాంతి లేకుండా డ్రైవర్లు వాహనాలు నడుపుతుండడంతో నిద్రమత్తులో అధిక ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు కోల్పోతున్నారు.కావున తెల్లవారుజామున ( 3 నుండి 5 గంటల మధ్య) జిల్లా సరిహద్దుల నుండి జిల్లాలోకి ప్రవేశించే హెవీ వెహికల్ డ్రైవర్లకు "స్టాప్ అండ్ వాష్" (వాహనాలు ఆపి డ్రైవర్లు నీటితో ముఖం కడుక్కునే) కార్యక్రమాన్ని కొనసాగించాలి.జిల్లాలోని రద్దీ , ప్రధానమైన , ముఖ్యమైన, సమస్యాత్మకమైన నేరాలు జరుగే ప్రాంతాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి గట్టి నిఘాను ఏర్పాటు చెయ్యాలని అన్నారు.

# యం ఎస్ యం ఈ పార్కుల పురోగతిని సమీక్షించిన మంత్రి కొండపల్లి.

## 175 నియోజకవర్గాలలో పార్కుల అభివృద్ధి వేగంగా జరగాలి.
## పార్కుల ప్రగతిపై ప్రతి మంగళవారం సమీక్షిస్తానన్న మంత్రి.

అమరావతి: 18 ఏప్రిల్ 2025: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతిపాదిత 175 యం ఎస్ యం ఈ పార్కుల పురోగతిని సూక్ష్మ, చిన్న,మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమీక్షించారు. ఏపీఐఐసీ వైస్ ఛైర్మన్ ఉ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సంబంధిత శాఖ లోని కీలక అధికారులతో ఈ సమీక్ష జరిగింది. ఈ పార్కులకు అవసరమైన భూమిని గుర్తించడం నుండి మౌలిక సదుపాయాలను అందించడం వరకు, పార్కుల వారీగా పురోగతిని సిద్ధం చేయడానికి మంత్రి అధికారులకు అవసరమైన మార్గనిర్దేశం చేశారు. యం ఎస్ యం ఈ పార్కుల త్వరితగతిన సిద్ధం చేసేందుకు తగిన శ్రద్ధ వహించాలని మంత్రి సూచించారు. ప్రతి మంగళవారం యం ఎస్ యం ఈ పార్కుల అభివృద్ధి, వాటి స్థితిగతులపై సమీక్షిస్తామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలియజేశారు.

# వైద్య సాయం కోసం ఎదురుచూస్తున్న చిన్నారి హారిక"

## అండగా ఉంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా

**నల్గొండ ప్రజాబలం ప్రతినిధి:**నల్లగొండ జిల్లా పరిధిలోని నాగార్జునసాగర్ లోని నందికొండ మున్సిపాలిటీలో.. చిన్నారి హారిక వేదనపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. నందికొండ మున్సిపాలిటీకి సిద్వంతి కి రెండేళ్ల క్రితం భర్త చనిపోయారు. ఈ క్రమంలో పుట్టింటిలోనే ఉంటుంది. కూతురు హారిక ఇంటిముందు ఆడుకుంటున్న సమయంలో వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. అప్పట్లో నాగార్జునసాగర్ లోని కమలానే గురు ఆసుపత్రిలో చికిత్స చేయించారు. రెండో డోస్ కుక్క అటు టీకా వేసిన తర్వాత.. వారం రోజుల పాటు తీవ్ర జ్వరంతో హారిక బాధపడింది. జ్వరం ఉన్నప్పుడే మూడో డోసు టీకా ఇవ్వడం.. జ్వరం ఎంతకీ తగ్గకపోవడంతో హైదరాబాద్ లోని ఫీవర్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ ట్రీట్మెంట్ తీసుకుంటున్న సమయంలోనే చిన్నారి హారిక కాళ్లు చేతులు స్పర్శ కోల్పోయాయి. అటు నుంచి నీలోఫర్ ఆసుపత్రికి పంపారు. ఆ సమయంలోనే పూర్తిగా కాళ్లు చేతులు పడిపోయాయి. అయినప్పటికీ పలు ప్రైవేటు ఆసుపత్రుల్లో కుమార్తె వైద్యం కోసం లక్షల ఖర్చు చేసినప్పటికీ.. చిన్నారి ఇంతవరకు ఉలుకు పలుకు లేకుండా ఉంటుంది. కనీసం ఆకలైన అడగలేని స్థితిలో చిన్నారి హారిక ఉంది. భర్త చనిపోవడం.. ఉన్న ఆస్తులమ్మి చిన్నారి వైద్యం చేయించడంతో.. ఇప్పుడు తల్లి సిద్వంతి పరిస్థితి దయనీయంగా మారింది. కుటుంబ పోషణ కోసం.. కూతురుని వదిలి బయట ఏ పని చేసే పరిస్థితి లేదు. ఈ క్రమంలో.. తమ దయనీయ పరిస్థితిని చూసి.. ప్రభుత్వం స్పందించి.. తమ కూతురుకు వైద్య సాయం అందించాలని.. తమకు ప్రభుత్వం అండగా నిలబడాలని తల్లి సిద్వంతి వేడుకుంటుంది. చిన్నారి హారికను ఆదుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పందించి.. బాలికకు మెరుగైన వైద్యం అందించాలని నిమ్స్ డైరెక్టర్ బీరప్పను ఆదేశించారు. హారిక ఆరోగ్య పరిస్థితిని ఉన్నతాధికారుల ద్వారా అడిగి తెలుసుకొని ఆ కుటుంబానికి ప్రభుత్వపరంగా ఆదుకోవడానికి నా అవకాశాలు పరిశీలించాలని సీఎం ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ క్రమంలోనే సాగర్ లోని కమల నెహ్రూ ఆసుపత్రి సిబ్బంది మున్సిపల్ సిబ్బంది బాలిక నివాసానికి వెళ్లి హారిక ఆరోగ్య వివరాలు సేకరించారు.

# వైద్యులు లేని కార్డియాక్ కేర్ పసెంటర్ పై అధికారులు దాడి..సీజ్

సూర్యాపేటలో నిబంధనలు బేఖాతర్ చేస్తూ అక్రమంగా నిర్వహిస్తున్న శరత్ కార్డియాక్ కేర్ ఆసుపత్రి పై . తెలంగాణ వైద్య మండలి సభ్యులు దాడులు చేపట్టారు. తనిఖీల్లో క్వాలిఫైడ్ డాక్టర్ పేరిట అనుమతి తీసుకుని టెక్నీషియన్ ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్నట్లు గుర్తించారు.

ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు సూచించడంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కోటాచలం సదరు ఆసుపత్రిని సీజ్ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో అక్రమంగా నిర్వహిస్తున్న శరత్ కార్డియాక్ కేర్ సెంటర్ పై ఫిర్యాదులు రావడంతో తనిఖీలు చేపట్టగా విస్తుపోయే అంశాలు గుర్తించారు. ఆసుపత్రిలో గుండె సంబంధిత వైద్యం అందిస్తామని డాక్టర్.శిరీష పేరిట అనుమతి తీసుకుని, అసలు డాక్టరే లేకుండా ఆసుపత్రి టెక్నీషియన్ వైద్యం అందిస్తున్నట్లు గుర్తించారు. గుండె వైద్యం అందించాలంటే కార్డియాలజి డాక్టర్ అవసరముండగా కేవలం ఎంబిబిఎస్ డాక్టర్ పేరు పెట్టి.. అసలు డాక్టరే లేకుండా ఆసుపత్రిని నడుపుతుండటంతో.. స్థానిక ఐఎంఏ డాక్టర్లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారుల చేత క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ఉల్లంఘించినందుకు ఆసుపత్రిని సీజ్ చేయించారు. అనధికారికంగా ఆసుపత్రులు నడిపితే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

# కరీంనగర్ జిల్లాలో రెచ్చిపోతున్న కోతులు

## మంకమ్మతోటలో వృద్ధురాలిపై దాడి చేసి కోతులు
## కోతుల బెడదతో ఆందోళన చెందుతున్న ప్రజలు

**కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి:** కరీంనగర్ జిల్లాలో కోతులు రెచ్చిపోతున్నాయి. జనంపై దాడి చేస్తున్నాయి. ఇక్కడ అక్కడ అనే తేడా లేదు, ఎక్కడ చూసినా కోతుల బెడదతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. కరీంనగర్ లోని మంకమ్మతోటలో వృద్ధురాలుపై కోతులు దాడి చేశాయి. ఇంటిముందు నిల్చున్న వృద్ధురాలు ఆగమ్మ కొంగుపట్టి ఓ కోతి లాగగా మరో కోతి ఆమెపై దూకి కింద పడేశాయి. పదుల సంఖ్యలో కోతులు ఎగబడ్డాయి. వెంటనే స్థానికులు కర్రలు పట్టుకొని అరుస్తు బెదిరించడంతో కోతులు ఆమెను వదిలిపెట్టాయి. లేకుంటే వృద్ధురాలి ప్రాణం తీసేవి. అటు సైదాపూర్ మండలం కేంద్రంలోని వెంకేపల్లి లో వానర సైన్యం దండు కట్టి ఘర్షణ పడ్డాయి. రెండు గ్రూపులుగా విడిపోయిన కోతులు పరస్పరం ఘర్షణ పడి గ్రామస్తులను భయాందోళనకు గురిచేశాయి. దారిలోనే కిష్కిందకాండల వానర సైన్యం ఘర్షణ పడడంతో దాదాపు రెండు గంటల పాటు రాకపోక నిలిచిపోయాయి. కోతుల బెడదతో వేగలేక పోతున్నామని, అధికారులు కోతులు నివారించే చర్యలు చేపట్టాలని జనం కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
## వీర్నపల్లి మండలంలో స్వశక్తి భవన నిర్మాణానికి భూమి పూజ
## పీ హెచ్ సీ, కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ



**రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి, ఏప్రిల్ -18 (ప్రజాబలం )**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో అలాట్మెంట్ పత్రాలను పొందిన వారు త్వరితగతిన నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు.వీర్నపల్లి మండలంలో కలెక్టర్ శుక్రవారం పర్యటించారు.ముందుగా వీర్నపల్లిలో రూ. 40 లక్షల నిధులతో స్వశక్తి భవన నిర్మాణానికి కలెక్టర్, అధికారులతో కలిసి భూమి పూజ చేశారు. పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన

అనంతరం కలెక్టర్ లాల్ సింగ్ తండాలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా గ్రౌండింగ్ పూర్తయి పనులు మొదలుపెట్టిన వారి నిర్మాణాలను పరిశీలించారు. అలాట్మెంట్ ఆర్డర్ పొందిన వారందరూ త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేసుకోవాలని ప్రభుత్వం 4 విడుతల్లో అందించే రూ ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం నిర్మాణాలను చేసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు మొత్తం 107 ఇండ్లకు అలాట్మెంట్ ఇవ్వగా, ఇప్పటిదాకా 20 గ్రౌండింగ్ పూర్తయ్యాయని అధికారులు తెలిపారు.

భోజనాలు ఎలా ఉన్నాయి?

ఈ సందర్భంగా కలెక్టర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వంటగదిలో సరుకులు, కూరగాయల నాణ్యతను పరిశీలించారు అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనాలు పెడుతున్నారా? నాణ్యత ఎలా ఉంది తదితరు అంశాలపై ఆరా తీశారు. పీహెచ్సీలో తనిఖీ

మండల కేంద్రంలోని పీహెచ్సీలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ రిజిస్టర్, సిబ్బంది రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం వ్యాక్సిన్ ల గడువు తేదిని తనిఖీ చేశారు. ప్రభుత్వ వైద్య సేవలపై అందరికీ అవగాహన కల్పించాలని, సర్కార్ దవాఖానాల్లోనే ప్రసవాలు చేసుకునేలా గర్భిణులకు అవగాహన కల్పించాలని వైద్యులకు సూచించారు.కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శంకర్, డిఆర్డిఓ శేషాద్రి, మండల ప్రత్యేక అధికారి, జిల్లా క్రీడల యువజన శాఖ అధికారి రాందాస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ప్రజా ప్రతినిధులు కే కే మహేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాముల నాయక్, సెస్ డైరెక్టర్ మల్లేష్ యాదవ్, తహసిల్దార్ మక్తర్ పాషా, ఎంపీడీఓ అబ్దుల్ వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ ర్యాలీ

## అంబేద్కర్ భగవంతుడు తర్వాత భగవంతుడి అంతటి వాడు
## శ్రీ రాముడు, అల్లా, ఏసు ప్రభువు తర్వాత ఈ దేశ ప్రజలకు అంబేద్కర్
## జవహర్ లాల్ నెహ్రూబీ మహాత్మా గాంధీ కూడా భగవంతు లే..
## టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి: మనం స్వేచ్ఛగా జీవిస్తున్నాం అంటే, ఆలాంటి చట్టాలు తీసుకువచ్చిన అంబేద్కర్ మహానీయుడు అంబేద్కర్ భగవంతుడా అని అమిత్ షా అన్నాడు అవును అంబేద్కర్ భగవంతుడు తర్వాత భగవంతుడి అంతటివాడు రాముడు, అల్లా, జీసస్ తర్వాత అంబేద్కర్ భగవంతుడే జవహర్ లాల్ నెహ్రూబీ మహాత్మా గాంధీ కూడా భగవంతులే సంగారెడ్డి నుండి మొదలుకొని డిల్లి వరకు దేశ ప్రజలందరూ క్షేమంగా ఉన్నరాంటే ఆనాడు చేసిన చట్టాలు కారణం.దేశ ప్రజలందరూ సమానత్వం సాధించాలని, స్వాతంత్ర్యంగా, స్వేచ్ఛగా, ఆర్థిక సమానత్వం ఉండాలని ఆనాడు జవహర్ లాల్ నెహ్రూ ఆధ్వర్యంలో చట్టాలు చేశారు.ఈరోజు ఆర్థిక స్వేచ్ఛ, భద్రత, స్వతంత్రంగా, స్వేచ్ఛ గా జీవిస్తున్నారంటే బిఅర్ఎస్ అంబేద్కర్ గారు చేసిన రాజ్యాంగమే కారణం ఈరోజు ప్రధాన మంత్రి గా మోడీ ఉన్నా, హెూం మంత్రి గా అమిత్ షా ఉన్నా దానికి కారణం బిఅర్ అంబేద్కర్ గారు ఇచ్చిన ఓటు హక్కే కారణం.పార్లమెంట్ లో అంబేద్కర్ ను అవమానించేలా అమిత్ షా వ్యవహరించినపు బేషరతుగా క్షమాపణ చెప్పాలని మా నాయకుడు రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.అయిన ఇంతవరకు బీజేపీ నాయకులు గాని, మోడీ, అమిత్ షా లు గాని ఇంతవరకు క్షమాపణ చెప్పలేదు అంబేద్కర్ భగవంతుడా అని పార్లమెంట్ సాక్షిగా అమిత్ షా అవ మానించాడు అందుకు నిరసనగా రాహుల్ గాంధీ ఆధ్వర్యం లో దేశ వ్యాప్త నిరసన లను చేపట్టింది బీజేపీ నేతలకు సిగ్గులేదా, అంబేద్కర్ ను అవమానిస్తారా? క్షమాపణ చెప్పారా అమిత్ షా, మోడీ లు క్షమాపణ చెప్పేవరకు కాంగ్రెస్ పార్టీ వదలదు త్వరలో సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలు ఏమి కోరుకుంటున్నారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ సహకారంతో అవన్నీ తీర్చే ప్రయత్నం చేస్తా త్వరలో సంగారెడ్డిలో సీఎం సభ ఉంటుంది.సంగారెడ్డి ప్రజల అవసరాలు ఎంటి? ఏం అభివృద్ధి కార్యక్రమాలు జరగాలి అనే దానిపై త్వరలో సంగారెడ్డిలో మీటింగ్ ఏర్పాటు చేస్తాను, అని అన్నారు.

# మినీ ట్యాంకు బండ్ పై సిసి కెమెరాల ఏర్పాటు

## ఎంపి, ఎమ్మెల్యే లకు కృతజ్ఞతలు తెలిపిన వాకర్స్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఏప్రిల్ 18:**మందమర్రి మినీ ట్యాంక్ బండ్ పైన సీసీ కెమెరాల ను అమర్చడంతో పాటు గతంలో ట్యాంక్ బండ్ ని సందర్శించి స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామికి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బండి సదానందం యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్యాంక్ బండ్ పై నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ రాజలింగుకి ఆదేశాలు ఇచ్చారన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వారం రోజుల పాటు జేసీబీ, ట్రాక్టర్లతో పాటు ట్యాంక్ బండ్ చుట్టూ ఉన్న పెద్ద పెద్ద తుమ్మ చెట్లను తొలగించి శుభ్రం చేసారన్నారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా పోలీసులు సెక్యూరిటిని ఏర్పాటు చేయాలన్నారు. ట్యాంక్ బండ్ చుట్టూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినందుకు చెన్నూరు శాసన సభ్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామికి, ఎంపీ గడ్డ వంశీకృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు వారు పేర్కొన్నారు.

# నూతన R O R చట్టం భూ భారతి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పతాకాలపై సారథి కళాకారుల కళా ప్రదర్శన



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ -18 (ప్రజాబలం )** నూతన R O R చట్టం భూ భారతి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పతాకాలపై సారథి కళాకారుల కళా ప్రదర్శన రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యములో ఎల్లారెడ్డిపేట మండలము లోని వెంకటాపూర్ గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి గడ్డం శ్రీనివాస్ కళా బృందం కళా ప్రదర్శన ఇవ్వడం జరిగింది

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 పై. మన మండలం లో ఈ నెల 21నా మధ్యాహ్నం 2 గంటలకు రైతులకు ప్రజలకూ అవగాహనా కార్యక్రమం ఉందని భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని

అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టుకు వెళ్ళవచ్చుని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందనీ. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే వుంటుందని రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు తావు లేదని

పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో అవకాశం ఉంటుందనీ

వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని కొనుగోలు, దానం తనకా బదిలీ బాగా పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని.

వారసత్వం లేదా వీలు నామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణిత గడువు లోగా పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని

ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు సద్వినియోగం చేసు కోవలని

అవగహన కల్పిస్తు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పతాకాలపై వేసవి జాగ్రత్తలు పచ్చదనం పరిశుభ్రత పెంచాలని గ్రామ ప్రజలకు పాటల ద్వారా అవగహన కల్పించటం జరిగింది కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి టీం లీడర్ గడ్డం శ్రీనివాస్, కళా కారులు శ్రీరాముల రామచంద్రం,ఎడ్మల శ్రీదర్ రెడ్డి , గుగ్గిళ్ళ పర్శ రాములు,వంటడ్పుల గణేష్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# అంతర్ జిల్లా దొంగ అరెస్ట్



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్18**అంతర్ జిల్లా దొంగ అల్లిపు కృష్ణ ను పోలీసులు చాకచక్యంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ఏ సి పి సిహెచ్ శ్రీనివాస్ జి మాట్లాడుతూ ఇటీవల జరిగిన చైన్ స్నాచింగ్ లో బాధితురాలు అయిన అల్లపురెడ్డి కమలమ్మ తన భర్తతో కలిసి ఆరోగ్యం బాగోలేనందున జమ్మికుంటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్ళినారు. ఆసుపత్రిలో డాక్టర్ లేనందున తను, తన భర్త ఇద్దరు కలిసి ఇంట్లో సామాన్లు తీసుకుందాం అని కొండూరి కాంప్లెక్స్ దగ్గరికి వెళ్ళి అక్కడ మెట్ల మీద కూర్చున్నారు. వీరు కూర్చున్న వద్దకు అల్లెపు కృష్ణ తండ్రి పేరు వెంకటయ్య, వయసు 47 సంవత్సరాలు అను అతను అమ్మ నేను కనపర్తి కార్యదర్శిని మీ ఇద్దరికి 4000 /- పెన్షన్ పెట్టిస్తా మీ ఇద్దరివి ఆధార్ కార్డులు జిరాక్స్ కావాలి అని అన్నాడు. ఉదయం పూట మీ ఇంటకి వెళ్తే మీరు ఎవరు లేరు. మళ్ళీ ఇప్పుడు ఇక్కడ కనబడ్డారు అని అన్నాడు. అతని మాటలు నమ్మి అతని భార్యని అక్కడి కూర్చోపెట్టి ఆధార్ కార్డు జిరాక్సులు తీసుకురావడానికి వెళ్ళినాడు. తన భర్త వెళ్లినాక అల్లెపు కృష్ణ ఓ బ్యాంకు ముందు తీసుకుని వెళ్ళి అక్కడ కూర్చొబెట్టి, అమ్మ నీ ఫోటో తీయాలి కావున నీ ఒంటి మీద బంగారం ఉండకూడదు అని మాయమాటలు చెప్పి తనని మోసగించి తన మెడలో ఉన్న బంగారపు పుస్తెలతాడు గొలుసు తీసుకుని, రేషన్ కార్డు పత్రాల కోసం 40 రూపాయలు ఇచ్చి మళ్ళి వస్తా అని చెప్పి అక్కడి నుండి వెళ్ళిపోయాడు. బంగారం విలువ అందాద 80,000/- రూ ఉంటుంది అని అన్నారు. బయటికి వెళ్ళేటప్పుడు ఒంటరి మహిళలు, వృద్ధులు ఇలా పెన్షన్ ఇస్తా అంటే నమ్మకూడదని అలాగే తెలియని వారితో తమ వివరాలను గోప్యంగా ఉంచుకోవాలని అలాగే అనుమానితులు పట్ల చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని, వృద్ధాప్య తల్లిదండ్రుల పిల్లలు తల్లిదండ్రుల విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని, నిందితుడైన అల్లెపుకృష్ణ తండ్రి వెంకటయ్య అను అతనిని జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి, హెడ్ కానిస్టేబుల్ ఏన్ మోహన్, జి సదయ్య, కానిస్టేబుల్ అబ్దుల్ ఖదీర్, వి శ్రీకాంత్ 36 గంటలలో పట్టుకోవడం జరిగింది. ఇతనిపై జమ్మికుంటలో 3 కేసులు,హుజురాబాద్ లో 3కేసులు, కరీంనగర్ లో 10 కేసులు రాష్ట్ర వ్యాప్తంగా 85 కేసులు, ఇతను గతంలో రెండుసార్లు పీడీ యాక్ట్ కింద నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించినాడు అని ఏసీపి శ్రీనివాస్ తెలిపారు. అల్లెపు కృష్ణ ఏ గ్రామానికి వెళ్ళినా ఆ గ్రామం యొక్క మహిళలతో ఆ గ్రామం యొక్క పంచాయతీ కార్యదర్శి అని చెప్పి వారికి పెన్షన్ ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి వారి దగ్గర నుండి మంగళసూత్రం, నల్లపూసలు లాంటి బంగారు వస్తువులు ఫోటో కి అడ్డు వస్తాయని చెప్పి మళ్లీ ఇస్తానని తన దగ్గర ఉంచుకొని అక్కడ నుండి వెళ్లిపోతాడు కాబట్టి దయచేసి ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు మీ వద్దకు వచ్చి మీకు పింఛన్ ఇప్పిస్తాను లేదంటే గవర్నమెంట్ సంక్షేమ పథకాలు ఇస్తాను అంటే నమ్మి మీ దగ్గర వస్తువులు ఎవరికి ఇవ్వకూడదు అని సూచించారు.

# సింగరేణి కొత్త చరిత్ర

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: ఏప్రిల్ 18**, ఒడిశాలో సింగరేణి నైనీ బొగ్గు బ్లాక్ ప్రారంభమైంది. 13 దశాబ్దాల చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలోకి సింగరేణి సంస్థ అడుగుపెట్టింది. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రం వరకే పరిమితమై బొగ్గు గనులు నిర్వహిస్తున్న సింగరేణి ఇప్పుడు నైనీ బొగ్గు బ్లాక్ ద్వారా ఇతర రాష్ట్రాల్లోకి అడుగుపెట్ట?నట్లు అయింది. ఇదోక ఒక చరిత్రాత్మక ఘట్టంగా అధికారులు పేర్కొన్నారు.2016 మే నెలలో ఈ గనిని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ సింగరేణికి కేటాయించింది. అన్ని రకాల అనుమతులు సాధించినప్పటికీ? తవ్వకం ప్రారంభించడానికి తొమ్మిదేళ్ళ సుదీర్ఘ కాలం నిరీక్షించాల్సి వచ్చింది. ఇటీవలే కాలంలో ప్రభుత్వం ఈ తవ్వకాల విషయంలో మరింత దృష్టి పెట్టడంతో లైన్ క్లియర్ అయిపోయింది.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో అధికారులు ఒడిశా రాష్ట్రంలో ప్రత్యేకంగా పర్యటించి.. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితోనూ, సంబంధిత అధికారులతోనూ సంప్రదింపులు జరిపారు. గని ప్రారంభానికి మార్గం సుగమం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ వల్ల సింగరేణికి అతిపెద్ద బొగ్గు బ్లాక్ లభించింది. తద్వారా వార్షిక అధికోత్పత్తి సాధనకు మార్గం సుగమమై సంస్థ ఆర్థిక పటిష్టతకు దోహదపడనుంది.సింగరేణి సంస్థ చరిత్రలో మొదటిసారి బయటి రాష్ట్రంలో బొగ్గు తవ్వకాలు ప్రారంభించడం అభినందనీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దాదాపు 136 ఏళ్లుగా తవ్వకాలు సాగిస్తూ రాష్ట్రానికి వెలుగులు పంచుతున్న తెలంగాణ సింగరేణి? రాష్ట్రం బయట ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాకులో తవ్వకాలు ప్రారంభించి భవిష్యత్తు తరాలకు బంగారు బాటలు వేసిందని పేర్కొన్నారు.సింగరేణి కోసం ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చొరవ వల్లే తొలిసారి దేశంలోని ఇతర రాష్ట్రంలోనూ బొగ్గు గనిని ప్రారంభించడం సాధ్యమైందని వ్యాఖ్యానించారు. ఇది మా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. ఒడిశాలోని అంగుల్ జిల్లాలోని నైనీ గని ప్రారంభించడం ద్వారా సింగరేణి కొత్త శకానికి నాంది పలికిందని ముఖ్యమంత్రి ఒక సందేశంలో పేర్కొన్నారు.నైనీ బొగ్గు గనులకు అన్ని అనుమతులు సాధించి అందులో తవ్వకాలు ప్రారంభించిన చారిత్రక ఘట్టం సాకారం కావడం తెలంగాణ ప్రజలందరికీ గర్వకారణమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణకు మణిమకుటంగా, వేలాది కార్మిక కుటుంబాలకు జీవనాధారంగా నిలుస్తున్న సింగరేణి సంస్థ అభివృద్ధికి? విస్తరణకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి? సింగరేణి సంస్థకు అభినందనలు తెలియజేశారు.

# వేణు కి డా॥బీఆర్.అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డు




**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:**రవీంద్ర భారతి లో జరిగిన కార్యక్రమంలో డా॥బీఆర్.అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డు2025 ను అంతడుపుల వేణు కి ప్రదానం చేసారు. అతను విద్యుత్ సంస్థలో ఉద్యోగి గా ప్రభుత్వ లక్ష్యలకు అనుగుణముగా వినియోగరులకు అత్యున్నతమైన సేవలను అందిస్తూ ప్రజల ఆధారాభిమానాలను చురగోన్నారు. అదేవిదంగా, దక్షిణ తెలంగాణ విద్యుత్ సంస్థ 1104 కార్మిక సంఘానికి అధ్యక్షులు గా ఉంటూ గత 20 సంస్థరాలుగా విద్యుత్ కార్మికుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. రాజ్యాంగ విలువలకు అనుగుణంగా సమాజములో ప్రజల సమానత్వము కోసం, మానవతా ప్రమాణాల కోసం పాటుబడుతున్నాడు. అతని విశిష్ట సేవలకు డా॥బీఆర్.అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డు2025 ను రవీంద్ర భారతి లో 17.04.2025, గురువారం జరిగిన కార్యక్రమం లో ప్రధానము చేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్లానింగ్ కమిషన్ చైర్మన్ చిన్నారెడ్డి పాల్గొన్నారు. కేంద్ర మాజీమంత్రి సముద్రాల వేణుగోపాల చారి , ప్రముఖ ఉపన్యాసకులు దేవాజ్ఞ శర్మ , నవకళ వేదిక అధ్యక్షులు మల్లికార్జున రావు , ఇతర సభ్యులు రవీంద్ర భారతి లో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చీకట్లో మధుపానియం సేవించే వారిని కట్టడి చేయండి




**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 18 ఏప్రియల్ 2025**భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట ప్రజాభిప్రాయ సేకరణ గావిస్తూ శుక్రవారం రోజున సెక్రటేరియట్ కాలనీ శ్రీరామ్ నగర్ వీదులలో సందర్శించడం జరిగినదనీ అట్టి సమయంలో స్థానికులు వెలిబుచ్చిన ఆక్శ్యర్యకర విషయంలో భాగంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ఐ.టి హబ్ కు 450 ఎకరాలు స్థలం కేటాయించడం సబబే కానీ జి.ఎచ్.ఏం.సి కంటే రెండు మూడింతల ఆస్తి పన్ను వసూలు చేస్తూ ప్రజల బాగోగులకు సంబంధించిన త్రాగు నీటి సౌకర్యం కొరకు రిజర్వాయర్ లకు గాని, విద్యార్థులకు కావలసిన కాలేజీకి కానీ, ప్రజా అవసరాలను తీర్చే కూరగాయల మార్కెట్ కు కానీ, బస్ డిపోకు కానీ, ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్న వీధి కుక్కలకు షెల్టర్ షెడ్ గురించి గాని, ప్రభుత్వ పాలనకు కావలసిన కార్యాలయాలకు కానీ తది తర ప్రజా ప్రయోగార్థం విషయాలకై వీసమెత్తు స్థలం కేటాయించడంలో చిత్తశుద్ధి కొరవడిందని విస్తు పోతున్నారు. వీధి దీపాలు కూడా సరిగా వెలుగడం లేదనీ పర్యవసానంగా రాత్రి కాగానే ఆకతాయి పిల్లలు మధుపానియ సేవనం చేస్తున్నారని అటు పిమ్మట మోటారు వాహనాలను ఇష్టానుసారం నడుపుతున్నారని అందుకు గాను రాత్రి సమయంలో స్త్రీలు, పిల్లలు, వయోవృద్ధులు ఇండ్ల బయటకు వెళ్లడానికి జంకుతున్నారని తెలిపినారు. పవర్ ఫ్లక్చ్యుయేషన్ తీవ్రంగా ఉండడం వలన ఇంటిలోని విలువైన పరికరాలు దెబ్బ తింటున్నవని, ఇంటి ముందు వివిధ రకాల కేబుల్ వైరులతో ముడి పడి



ఉన్నవని, ప్రత్యేకించి వీధి నంబర్ 3 కూడలిలో వైరులతో పాటు ప్లాస్టిక్ డబ్బాలు తగిలించిన కారణముగా ప్రమాదం సంభవించే ఆస్కారం ఎంతైనా ఉన్నదని తెలియ పరచారు. సఫాయి కర్మచారులను అధికారులు వేధిస్తూ వీధి శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వకుండా కేవలం వారానికి ఒక పర్యాయం వీధులను ఉడువ మని పురాయిస్టు స్థానికులకు అసౌకర్యంగా మసులు కుంటున్నారని వాపోయారు. మంచి నీటి సరఫరా మొత్తం లైన్ మెన్ ల ఇష్టా రాజ్యంగా సాగు తున్నదని వేళా పాలా లేకుండా ఇష్టానురీతిగా వ్యవహరిస్తూ పెత్తనం చెలాయిస్తున్నారని స్థానిక ప్రజలు అసంతృప్తిని వెళ్ళబుచారు. డ్రైనేజి వ్యవస్థ కూడా అంతంత మాత్రమేనని తెలియ పరిచారు. వీధి చివర బార్, వైన్స్, హోటల్ కారణముగా ట్రాఫిక్ సమస్య తీవ్రముగా ఉన్నదని తెలిపారు. పై సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, కుంబగళ్ళ ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, బుద్ధోలు బాబు, మాల్యాద్రి నాయుడు, బిట్లుగు రాజు, ఉపేందర్నాథ్ రెడ్డి, సంఘం శ్రీకాంత్, శ్రీ హరి, యాలాల కిరణ్, బండమీద మల్లేష్, భాను చందర్, బొడ్డు శ్రీధర్, శ్రీనివాస్ చారి, ప్రసాద్, సుమనళిని, చెరుకూరి బాలాజీ, తిరుపతి, మహమ్మద్ ఆరిఫ్, జైరామ్, దిలీప్ తదితరులు కోరడమైనది.

# మాల మహానాడు ఆధ్వర్యంలోఎస్సై కి వినతి పత్రం



**ఆందోల్ నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 18, (ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా, విశ్వ విజ్ఞాన వేత్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, చత్రపతి శివాజీ మహారాజ్ కాల కాళ్ళుమొక్కినట్లు ఫోటో చిత్రీకరణ చేయడం, ఇది సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం లో ఈ సంఘటనచోటుచేసుకుందని, దీనిని దళిత సంఘాల నాయకులు తీవ్రంగా ఖండిస్తూ ఆందోల్ మండల కేంద్రమైన జోగిపేట స్థానిక ఎస్సై పాండుకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు, ఆందోల్ మల్లేశం, జాతీయ మానవ హక్కుల నేషనల్ ఉమెన్ రైట్స్ ప్రెసిడెంట్, మన్నె పోచయ్య, నాయకులు బాంధవు, మొగులయ్య, దుర్గయ్య,బహుజన ప్రసాద్, పద్మరావు,బుచ్చయ్య, కరుణాకర్, తలారి శంకరయ్య, తదితరులు పాల్గొని జై భీమ్ జై జై భీమ్ అంటూ నినాదాలు చేయడం జరిగింది....

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

జగ్గయ్యపేట మండలం, చిల్లకల్లు గ్రామంలో యాక్సిస్ ఏటీఎం వద్ద ఆటో లారీ ఢీకొన్న ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న వ్యక్తులు రూపన పుల్లయ్య మరో వ్యక్తి శివరాత్రి వెంకటేశ్వరరావు లు తీవ్ర గాయాల పాలైన వారిని అదే సమయంలో విజయవాడ నుండి జగ్గయ్యపేట వస్తున్న శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య విషయం తెలుసుకుని ఘటన స్థలానికి చేరుకొని వారి ఇరువురిని జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అదే సమయంలో లారీ డ్రైవర్ లారీలో ఇరుక్కొని మృతిచెందగా జెసిబి ద్వారా అతని ఎమ్మెల్యే దగ్గరుండి బయటకి తీయించి జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీకి తరలించారు. తీవ్ర గాయాల పాలైన వారిని దగ్గరుండి మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# వరికొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్18 ( ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా, అందోల్ నియోజకవర్గం లోని, వట్టిపల్లి మండల పరిధిలో గల,ఖాదిరాబాద్, బిజిలి పూర్, కేరూర్, గ్రామ పంచాయతీలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ జోషి, ఏఎంసీ చైర్మన్ ఈశ్వరయ్య తో కలిసి, వరి కొనుగోలు కేంద్రాలను గురువారం నాడు ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన, వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రతి ఒక రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు, కష్టపడి పండించిన పంటను, దళారులను నమ్మి అమ్మి మోసపోవద్దని కోరారు, ధాన్యం కొనుగోలు ప్రక్రియ సక్రమంగా జరిగేందుకు అధికారులకు సహకరించాలని అన్నారు, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందని అన్నారు, ఏ గ్రేడ్ ధాన్యానికి రూ, 2,320, బి గ్రేడ్ ధాన్యానికి రూ, 2,300, మద్దతు ధర లభిస్తుందని అన్నారు, రైతులు తాము పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, మద్దతు ధర పొందాలన్నారు, ఈ కార్యక్రమంలో ఏపిఎం చంద్రశేఖర్, సీసీలు మల్లేశం, మల్లీశ్వరి, ఏఎంసి డైరెక్టర్ బిన్నెల్లి పాపయ్య, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు....

# ఎస్పీ ఆద్వర్యంలో కుల సంఘాల నాయకులతో పీస్ మీటింగ్

**కుల , మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వాఖ్యలు చేసినా, పోస్ట్ లు పెట్టినా చట్టరిత్యా కఠిన చర్యలు తప్పవు.**

**శాంతి భద్రతల పరిరక్షణలో 24/7 అందుబాటులో ఉంటాము.**

**ఏ సమయంలోనైనా ఈ నెంబర్ 8712656777 కు కాల్/మెసేజ్ ద్వారా సమాచారం అందించవచ్చు**

**వివిధ కుల సంఘాల నాయకులతో పీస్ మీటింగ్: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి:శుక్రవారం నాడు జిల్లా పోలీసు కార్యాలయం నందు జిల్లాలోని వివిధ కుల సంఘాలకు చెందిన నాయకులతో పీస్ మీటింగ్ నిర్వహించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపియస్,ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డా. బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యంగ నిర్మాత, ఆయన ఏ ఒక్క కులానికి, మతానికి, ప్రాంతానికి పరిమితమైన వారు కాదని, ఆయన భారత దేశానికే కాకుండా ప్రపంచ దేశాలకు సైతం మార్గదర్శకంగా నిలిచారని ఎస్పీ గుర్తు చేశారు,భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని,రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలకు లోబడి నడుచుకోవాలని సూచించారు. ఎవరైన చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని ఎస్పీ హెచ్చరించారు,వివిధ సంఘాలకు చెందిన పెద్దలు గ్రామ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి, కమ్యూనిటీ ప్రశాంతత గురించి, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసు శాఖ తరపున ఎల్లవేళలా సహాయ సహకారాలు అంధించడం జరుగుతుందని అన్నారు(కృత్రిమ మేధస్సు) అందుబాటులో ఉన్న ప్రస్తుత రోజుల్లో ఏఐ ని ఉపయోగించి మనం చేసే పనిని సులభతరం చేసుకుంటున్నాం, కానీ కొందరు యువత ఏఐ ని చెడు మార్గాలలో వినియోగిస్తూ లేనిది ఉన్నట్టుగా వికృత ఫోటోలు తయారు చేసి, సోషల్ మీడియా ద్వారా పోస్టు చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారు అని, అలాంటి వారిని ఎట్టి పరిస్థితులలోనూ ఉపేక్షించేది లేదని, జిల్లా ఐటి సెల్ నుండి సోషల్ మీడియా పై నిరంతరం మానీటరింగ్ చేయడం జరుగుతుందని అన్నారు.పై చర్యలకు పాల్పడిన అల్లరిమూకలపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, అవసరమైతే హిస్టరీ షీట్లను ఓపెన్ చేయడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు.అదే విధంగా నేరస్తులను శిక్షించేందుకు ఎవ్వరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకూడదు. ప్రతి ఒక్కరు చట్టంలో పొందుపరిచిన, నిబంధనలు పాటిస్తూ నడుచుకోవాలని అన్నారు. అట్టి వ్యక్తులను శిక్షించడానికి చట్టం ఉందని, పై వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు అందించవలసిందిగా సూచించారు,సమాజం శాంతి కోసం కృషి చేసే వారికి



సహాయం చేయడానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లవేళల ముందుంటుందని, ఆదేవిధంగా చట్టానికి వ్యతిరేకంగా నడుస్తూ.. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారితో కటువుగా ఉంటామని ఎస్పీ గారు అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో 24/7 అందుబాటులో ఉంటానని ఏ సమయంలోనైనా ఈ నెంబర్ 8712656777 కు కాల్/మెసేజ్ చేసి సమాచారం అందించాలని సూచించారు,జిల్లా పోలీసు శాఖ తరపున వివిధ గ్రామాలలో కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా అవగహాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రస్తుత సమాజంలో సోషల్ మీడియా ప్రభావం చాలా ఎక్కువగా ఉందని, సోషల్ మీడియాలో వచ్చేవన్ని నిజాలు కావని గుర్తించాలని,ఫార్వర్డ్ మెసేజ్ ల పట్ల జాత్రగా ఉండాలని, ఆ మెసేజ్ లో నిజం ఎంత అని గుర్తించిన తరువాతనే ఫార్వర్డ్ చేయాని అన్నారు. వాట్స్ ఆప్ గ్రూప్ లలో ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా పోస్ట్ లు చేసిన సంబంధిత గ్రూప్ అడ్మిన్ ల పై చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు,ఈ పీస్ మీటింగ్ నందు అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, ఎస్బీ, డీసీఆర్బీ ఇన్స్పెక్టవర్స్ విజయ్ కృష్ణ, రమేష్, వివిధ సంఘాల నాయకులు అతిమెల మాణిక్యం, కూన వేణు, కొండాపురం జగన్, పి. దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మల్లాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థిని మృతి.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, బోయినపల్లి, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినపల్లి మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన నాగ చైతన్య (15) అనారోగ్యంతో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. స్థానికుల కథనం మేరకు మల్లాపూర్ గ్రామానికి చెందిన ఆకుల రవి–రజిత దంపతులకు ముగ్గురు కుమార్తెలు, చిన్న కుమార్తె నాగచైతన్య స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివి ఇటీవల జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసింది. ఏడాదికాలంగా నాగచైతన్య అనారోగ్యంతో బాధపడుతుంది. మూడు రోజుల క్రితం ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో గురువారం మృతి చెందింది. బాలిక మృతితో స్థానికంగా విషాదం నెలకొంది.

# బైక్ చోరీలకు పాల్పడుతున్న దొంగల అరెస్టు





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/జహీరాబాద్: వరుస బైక్ చోరీలకు పాల్పడుతున్న దొంగలను జహీరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. ఇద్దరు దొంగలను అదుపులోకి తీసుకొని వారి నుంచి 8 బైకులను వాహనాలను స్వాధీనం చేసుకున్నారు,జహీరాబాద్ సబ్ డివిజన్ పోలీసు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి చోరీ ఘటన వివరాలు వెల్లడించారు. జహీరాబాద్ పట్టణానికి చెందిన ఇంటర్ పూర్తి చేసిన యువకుడు సహా పదో తరగతి చదువుతున్న మైనర్ బాలుడు కలిసి జహీరాబాద్,సదాశివపేట,సంగారెడ్డి, హైదరాబాద్ ప్రాంతాల్లో పార్కింగ్ చేసిన బైకులు లక్ష్యంగా చేసుకొని నిందితులిద్దరూ చోరీలకు పాల్పడుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. చోరీ చేసే సమయాల్లో ఎవరైనా అడ్డుకుంటే దాడి చేసేందుకు వేట కొడవలి సహా చాకును నిందితులు వెంటపెట్టుకుని తిరుగుతున్నట్లు చెప్పారు. నిందితులపై కేసు నమోదు చేసుకుని రిమాండ్ కు తరలించినట్లు డి.ఎస్.పి వెల్లడించారు. బైకు చోరీలకు పాల్పడుతున్న దొంగలను చాకచక్యంగా పట్టుకున్న సిఐ శివలింగం, ఎస్సై కాశీనాథ్ డిఎస్పీ అభినందించారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం రోజు కావడంతో విపరీతంగా భక్తుల రద్దు పెరిగింది. సుదూర ప్రాంతాల నుండి రాజన్న ఆలయానికి చేరుకున్న భక్తులు శుక్రవారం రోజున వేకువజాము నుండి పవిత్ర ధర్మగుండంలో కుటుంబ సమేతంగా పుణ్యస్నానాలు ఆచరించి , క్యూలైన్ల ద్వారా వెళ్లి శివునికి అత్యంత ప్రీతికరమైన కోడె మొక్కులు చెల్లించుకొని, తదనంతరం స్వామివారిని దర్శించుకొని తమ తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులు గండ దీపంలో దీపం వెలిగించి, బాల త్రిపుర సుందరీ దేవి ఆలయంలో మహిళలు కుంకుమ పూజలు నిర్వహించి, తమ మొక్కులు చెల్లించుకొని, తమ పిల్లపాపలను, తమ పాడి పంటలను, చల్లంగా చూడు శివయ్య అంటూ ఆ స్వామిని భక్తులు వేడుకున్నారు. విపరీతమైన ఎండ వేడిమి వల్ల మహిళా భక్తులు, వృద్ధులు, పిల్లలు, తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్న రు. భక్తుల రద్దీదృష్ట ఎలాంటి అసౌకర్యాలు భక్తులకు కలగకుండా ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు.

# వేములవాడ రూరల్ కానిస్టేబుల్ గొడిసెల రాజశేఖర్ కు డాక్టరేట్.

## యువ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవలకు దక్కిన అరుదైన గౌరవం.



ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ – న్యూఢిల్లీ, ఇంటర్నేషనల్ అక్రిడిటేషన్ ఆర్గనైజేషన్ అమెరికా ద్వారా డాక్టరేట్ ప్రధానం.

వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న గొడిసెల రాజశేఖర్ యువతకి స్ఫూర్తిగా నిలుస్తూ, యువతను పోలీస్, దేశ భద్రతా దళాలలోకి వెళ్లే విధంగా ఉచిత శిక్షణ ఇస్తూ, యువతను సమాజ సేవలో భాగస్వామ్యం చేస్తున్నందుకు ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ – న్యూఢిల్లీ, ఇంటర్నేషనల్ అక్రిడిటేషన్ ఆర్గనైజేషన్ అమెరికా సంస్థ గౌరవ డాక్టరేట్ అందించి అభినందించారు. పోలీసు ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ, తనకు దొరికిన కొద్ది సమయాన్ని యువత కోసం వినియోగిస్తూ, వేములవాడ పట్టణ కేంద్రంగా గత 8 సంవత్సరాల నుండి యువతి, యువకులకు పోలీస్, ఆర్మీ, స్టాఫ్ సెలక్షన్ కమిషన్కు సంబంధించిన ఉద్యోగాల కోసం ఉచితంగా శిక్షణ ఇస్తూ యువతను వివిధ సేవా కార్యక్రమాలలో వాలంటీర్లుగా సేవలందించే విధంగా వారిని ప్రోత్సహిస్తూ, రక్తదానం వైపు యువతకు అవగాహన కల్పిస్తూ, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ, రక్తం కొరత లేని సమాజం కోసం కృషి చేస్తూ, ఇప్పటివరకు 35 సార్లు రక్త దానం చేసి యువతకు మార్గదర్శక నిలుస్తూ మరియు ఇప్పటి వరకు 50 మంది యువతని ప్రభుత్వ ఉద్యోగాలు పొందే విధంగా శిక్షణ ఇవ్వడం, కరోనా సమయంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం, అందులో యువతని భాగస్వామ్యం చేస్తూ యువతకి ఆదర్శంగా నిలిచిన కానిస్టేబుల్ గోడిశెల రాజశేఖర్ కు హైదరాబాదులోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం లో ప్రతిష్టాత్మక డాక్టరేట్ ని అందించారు. ఈ సందర్భంగా రాజశేఖర మాట్లాడుతూ తాను చేస్తున్న సేవను గుర్తించి డాక్టర్ రేట్ ని అందించిన ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ యూనివర్సిటీ వారికి చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. యువతకి తనవంతుగా సేవ చేస్తూ వారిని సమాజ సేవలో భాగస్వామ్యం చేస్తూ భవిష్యత్తులో యువత కూడా సమాజ సేవ చేసే విధంగా వారిని తీర్చిదిద్దుతూ, చెడు వ్యసనాలకు గురికాకుండా మంచి మార్గంలో నడిపిస్తూ వారిని ఉన్నత లక్ష్యాల వైపు నడిపిస్తూ సమాజంలో తన వంతు బాధ్యతాన్ని నిర్వహించడం తనకు తృప్తిని ఇస్తుంది అని తెలిపారు. తనకు సహకారం అందిస్తున్న పోలీసు ఉన్నతాధికారులకు, యువ ఫౌండేషన్ అభ్యర్థులకు, శ్రేయోభిలాషులకు, ఈ డాక్టరేట్ ని అంకితం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

# తల్వార్ తో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి, పోలీస్ విధులకు ఆటంకపరచిన గౌరవేణి శ్రీకాంత్ అనే వ్యక్తి రిమాండ్.

## తల్వార్, కత్తి స్వాధీనం, థార్ వెహికల్ సీజ్.





**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఇల్లంతకుంట, ( ప్రజాబలం ),** ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ కుంట శ్రీనివాస్ పిర్యాదు మేరకు అందాజా రాత్రి 11:45 గంటలకు ఇల్లంతకుంట మండలం జహరిపేట గ్రామ ప్రాంతంలో విధులు నిర్వహించే సమయంలో అక్కడ ఒక పెళ్లి బరాతలో జవారిపేట గ్రామానికి చెందిన గౌరవేణి శ్రీకాంత్ అనే అతను ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా తల్వార్ పట్టుకొని దాన్సులు చేశాడు, డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ శ్రీనివాస్ వద్దు ఇక్కడ నుండి వెళ్ళిపో అని చెప్పిన వినకుండా అలాగే డాన్స్ చేస్తూ తర్వాత శ్రీకాంత్ అక్కడ నుండి థార్ వెహికల్ లో పారిపోగా, కానిస్టేబుల్ శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది. సమాచారం మేరకు తాళ్లపల్లి గ్రామ చౌరస్తాలో థార్ వెహికల్లో వస్తున్న గౌరవేణి శ్రీకాంత్ ను పట్టుకొని విచారించగా అతడు జెసిబి ఆపరేటర్ గా పనిచేస్తూ జీవిస్తున్నాడని, అయితే అలా వచ్చిన డబ్బులు అవసరాలకు సరిపోకపోవడం తో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి వారి వద్ద నుండి డబ్బులు తీసుకోవాలని నిర్ణయించుకొని అందాజా ఆరు నెలల క్రితం గురుద్వారా వెళ్ళినప్పుడు అక్కడ తల్వార్ మరియు ఒక కత్తి కొనుక్కొని తీసుకొని తన వద్ద పెట్టుకొని ఎవరినైనా బెదిరించాల్సి వచ్చినప్పుడు ఆ ఆయుధాలు చూపించి డబ్బులు తీసుకుందాం అనుకున్నాడు అని తెలియజేశాడు. అయితే 16 వ తేదీన జవారి పేటలో తన స్నేహితుని వివాహం ఉన్నందున కరీంనగర్ కు వెళ్లి చింతకుంట వద్ద మహీంద్రా థార్ వెహికల్ కిరాయికి తీసుకొని అదే వెహికల్ లో పెళ్లికి వెళ్లి, పెండ్లి భరత్ లో అక్కడ ఉన్న ప్రజలను భయభ్రాంతులకు గురిచేయాలని తన వెంట తెచ్చుకున్న తల్వార్ పట్టుకుని బరాత్ లో దాన్సులు చేస్తూ ఉండగా పోలీస్ వారు చెప్పిన వినకుండా అలాగే డాన్స్ చేసి తర్వాత అక్కడి నుండి అదే వెహికల్ లో తప్పించుకోగా శుక్రవారం రోజు మధ్యాహ్నం సమయంలో తాళ్లపల్లి చౌరస్తా సమీపంలో సమాచారం మేరకు అతని పట్టుకొని వెహికల్ లో చూడగా అతని వద్ద ఒక తల్వార్ మరియు ఒక కత్తి దొరికినాయి. అట్టి ఆయుధాలను మరియు థార్ వెహికల్ ను సీజ్ చేసి అతన్ని రిమాండ్ కు పంపడం జరిగింది. ఇతని మీద గతంలో ఏడు కేసులు కలవు. ఇలా ఎవరైనా ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా ఏవైనా ఆయుధాలను ప్రదర్శించినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై శ్రీకాంత్ హెచ్చరించారు.

# సేవలకు దక్కిన రాష్ట్ర సేవా పురస్కార్ నేషనల్ అవార్డు -2025. మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్.



MINISTRY OF CORPORATE AFFAIRS
NITI Aayog
MSME
MINISTRY OF SOCIAL JUSTICE AND EMPOWERMENT

ASIA VEDIC INTERNATIONAL CULTURE AND RESEARCH SPOORTHY ACADEMY
Approved by Government of India

ACCREDITATION & AFFILIATION
* International Accreditation Organization (IAO)
* ISO 9001: 2015 Quality Management System EGQ/2402BP/1706
Unit of UGFT Regd. Under NITI AAYOG Govt. of India DL/2024/0450260
Under Register Minister of Corporate Affairs, Govt of India. U88100DL2024NPL436650
Minister of MSME Govt of India. DL-11-0101671
Ministry of Social Justice and Empowerment, Govt. of India, DL/00039152

Certificate
This is to Certify that
RASHTRA SEVA PURASKAR NATIONAL AWARD - 2025
Dr. MADHU MAHESH
Telangana State
Teacher and Social Activist
My Vemulawada Charitable Trust
Reg. No: AVIC -06

Actively Participated in the INTERNATIONAL SEMINAR on the topic "ESTABLISHING ASIA VEDIC INTERNATIONAL CULTURE AND RESEARCH SPOORTHY ACADEMY" Oranized by AVICRSA in association with ASIA VEDIC INTERNATIONAL CULTURE AND RESEARCH SPOORTHY ACADEMY, & Peformed an Excellent contribution (instead Excellence) in the Global mission of the UNITED NATIONS ACADEMIC IMPACT

Convocation Date: 17 Apr, 2025

Founder & Chairman Lion. Dr. Akkula Ramesh
Co- Founder
Co-ordiner



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ సేవా పురస్కార్ అవార్డు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, అవార్డులు అంతేకాకుండా సేవారంగంలో వివిధ అవార్డులు సాధించి, మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్వహించే అన్నదాన సేవా కార్యక్రమాలు విశిష్ట సేవలు అందిస్తున్న మధు మహేష్ కు ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ ట్రస్ట్ ఫౌండర్ %ు% చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ గురువారం రోజున హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ సంస్థ వివిధ రంగాలలో సేవలు అందించిన వారికి నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో భాగంగా లయన్ డాక్టర్ ఆకుల రమేష్, గూడూరు చెన్నారెడ్డి, గూడూరు విజయలక్ష్మి, జూపాల రాజకుమార్ నాయక్, కాంభోజి సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా " రాష్ట్ర సేవా పురస్కార్ నేషనల్ అవార్డు -2025" సోషల్ సర్వీస్ లో అవార్డు అందజేశారని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు. మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ దాతలు అందిస్తున్న సహకారంతో నిర్వహిస్తున్న ట్రస్టు సేవలను గుర్తించి అవార్డులు అందించిన వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, నాకు అందించిన అవార్డులు ట్రస్టు సభ్యులకు, దాతలకు, ట్రస్ట్ కు కరోనా కష్టకాలం నుండి వెన్నంటి ఉండి సేవలందిస్తున్న వారికి ట్రస్టు ద్వారా చేసే సేవ అన్నదాన కార్యక్రమాలను, పాఠకుల దృష్టికి తీసుకు వెళుతున్న పాత్రికేయ మిత్రులకే ఈ అవార్డులు చెందుతాయి అన్నారు.

# ఫెరగనున్న మద్యం ధరలు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఏప్రిల్ 18,మందు బాబులకు తిప్పలు తప్పడం లేదు. ఇది వారికి షాకింగ్ న్యూస్ అనే చెప్పవచ్చు. త్వరలోనే మళ్లీ మద్యం ధరలు పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పటికే బీర్ల ధరలను 15 శాతం పెంచిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు లిక్కర్ ధరలు పెంచాలనే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది.ఒక చీప్ లిక్కర్ తప్ప.. రూ.500 కంటే ఎక్కువ ఉన్న మందు బాటిళ్లపై కనీసం 10 శాతం పెంచనున్నట్లు తెలుస్తోంది. దీన్ని బట్టి ప్రతి లిక్కర్ బాటిల్‌పై కనీసం రూ. 50 పెరిగే అవకాశం ఉంది. ఎక్సైజ్ అధికారులతో, ఇతరు ముఖ్య అధికారులతో సమీక్షించిన అనంతరం ధరల పెంపుపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. త్వరలోనే.. మద్యం ధరలను పెంచి ఆ వివరాలను ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తెలుస్తోంది. మద్యం ధరలు పెంచడం ద్వారా ఏడాదికి తక్కువలో తక్కువ అనుకున్నా రూ. 2000 కోట్లు అదనపు ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నట్టు తెలుస్తోంది.రెండు నెలల క్రితం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీర్ల ధరలను పెంచిన విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం బీర్ల ధరలను దాదాపు 15 శాతం వరకు పెంచింది. దీనివల్ల ఒక్కో బీరుపై సగటున రూ. 20 నుంచి రూ. 30 వరకు ధర పెరిగిన విషయం తెలిసిందే. ఈ ధరలకే మందు బాబులు తలలు బాదుకుంటున్నారు. తాజాగా లిక్కర్ బాటిళ్లపై కూడా మద్యం ధరలు సైతం పెరుగుతాయని వార్తలు వస్తుండటంతో మందుబాదులకు తిప్పడం తప్పడం లేదు.

# ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ ను సన్మానించిన టిడబ్ల్యూజెఎఫ్ సభ్యులు




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 18** అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం ఇల్లందకుంట నూతన కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది నూతన ఆలయ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన ఇంగిలే రామారావు, ఆలయ పాలకవర్గాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నియోజకవర్గ అధ్యక్షులు సౌడమల్ల.యోహాన్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చైర్మన్ రామారావు మాట్లాడుతూ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాపై నమ్మకంతో ఆలయ కమిటీ చైర్మన్ గా నియమించినందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి కి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, బిసి సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆలయాన్ని భక్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించి ఆలయ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని, రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ద్వారా ప్రత్యేక నిధులు తీసుకొచ్చి ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ భూపతి సంతోష్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎండి ఖాజా ఖాన్,కందుకూరి రాజు,రచ్చరవికృష్ణ, పెద్ది సంతోష్, కండెం వంశీకృష్ణ,నాగపురి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులను అభినందించిన దేవస్థానం చైర్మన్

## శ్రీ సీతారామస్వామిచంద్ర దేవాలయం చైర్మన్ ఇంగిలే రామారావు



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి** అపర భద్రాద్రిగా పేరుపొందిన ఇల్లందకుంట లోని శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసిన పోలీసుల సేవలు చిరస్మరణీయమని ఇల్లందకుంట ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు అన్నారు. శుక్రవారం జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి రూరల్ సీఐ కోరే కిషోర్ ఇల్లంతకుంట ఎస్ఐ రాజకుమార్ వీణవంక ఎస్ఐ తోట తిరుపతి ని మర్యాద పూర్వకంగా కలిసి వారికి స్వామి వారి ప్రసాదం మెమొంటో కళ్యాణం అక్షింతలు అందించి వారిని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రామారావు మాట్లాడుతూ,13 రోజులపాటు సాగిన బ్రహ్మోత్సవాలలో పోలీస్ శాఖ అందించిన సేవలు అభినందనీయమని వారిని ఈ సందర్భంగా కలుసుకొని చిరు సన్మానం చేయడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోధర్మకర్తలు పరమేశ్వర్,రవికిరణ్,గోపాల్ రెడ్డి, కిషన్ రెడ్డి,చిరంజీవి,రామ్ రెడ్డి,నాగరాజు,లావణ్య శ్రీనివాస్, నారాయణరెడ్డి,రాజేందర్,మల్లేష్ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ ను కలిసిన జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి** ఏప్రిల్ 18హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని ఉమామహేశ్వర గార్డెన్స్ లో పుల్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన పుల్ల ఫ్యామిలీస్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగను జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ఎస్సీ వర్గీకరణ సాధించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు. అనంతరం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాల క్రితం రిజర్వేషన్ పోరాట సమితి స్థాపించి మాదిగ జాతికి విద్య ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్లలో జరుగుతున్న అన్యాయాన్ని ఊరు ఊరుణ వాడ వాడన తిరిగి సైకిల్ యాత్రల పాదయాత్రల రిలే నిరాహార దీక్షలు ఆమరణ దీక్షలు రైలు రోకోలు రాస్తారోకోలు అనేక అవమానాలు జరిగినప్పటికీ వెనకడుగు వెయ్యకుండా వారు చేస్తున్నటువంటి ఉద్యమాల ద్వారా మాదిగ జాతిని చైతన్యం చేసి అనేక ఉద్యమాలు చేశారు షెడ్యూల్ కులాల ఎస్సీ వర్గీకరణ విషయంలో గత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో అనేక అవమానాలు ఇబ్బందులు నిర్బంధాలు అనేక కేసులు జైల్లో పెట్టినప్పటికీ కూడా అధైర్య పడకుండా తన కుటుంబాన్ని సైతం విడిచిపెట్టి భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు తిరిగి మాదిగ జాతి ప్రజలను చైతన్యం చేసి షెడ్యూల్ కులాల ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తర్వాత భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒప్పించి మెప్పించి రెండు తెలుగు రాష్ట్రాల అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదింపజేసిన ఘనత మందకృష్ణ మాదిగకే దక్కిందన్నారు. మాదిగ జాతి మొత్తం మందకృష్ణ మాదిగకు రుణపడి ఉంటారని షెడ్యూలు కులాల ఎస్సీ వర్గీకరణ తొలి ఫలితమే తమ కుటుంబానికి జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ గా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు అవకాశం కల్పించారని వారికి తమ కుటుంబం ఎల్లవేళలా రుణపడి ఉంటామని అన్నారు వికలాంగుల కోసం వితంతువుల కోసం చిన్న పిల్లలు గుండె జబ్బులతో ఇబ్బంది పడుతున్న విషయాలను అప్పటి ముఖ్య మంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టించి చిన్నపిల్లలకు ఉచిత గుండె ఆపరేషన్ చేపించి వితంతులకు వికలాంగులకు పెన్షన్స్ పెరుగుదల సౌకర్యం కల్పించిన ఘనత మందకృష్ణ మాదిగ దక్కిందన్నారు ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకట్ స్వామి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గెటి సదానందం,తదితరులు పాల్గొన్నారు.



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** శుక్రవారంనాడు గాంధీభవన్‌లో టీపీసీసీ ఇంఛార్జ్ మినాక్షినటరాజన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గోషామహల్ కాంగ్రెస్ నాయకులు మమతాసంతోష్‌గుప్తా

# జీసస్ యేసుక్రీస్తు బోధనలుశాంతి సందేశాలు

## గుడ్ ఫ్రైడే సందర్భంగా సిలువను మోయుచున్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఇల్లందు ప్రతినిధి ఏప్రిల్ 18 (ప్రజాబలం)** జీసస్ ఏసుక్రీస్తు మానవాళి కోసం చేసిన త్యాగం గుర్తు చేసుకోవాల్సిన అవసరం చాలా ఉందని , క్రీస్తు జీవితకాలంలో చేసిన ప్రేమ దయ క్షమాభిక్ష లాంటి బోధనలు ప్రపంచంలో సూర్య చంద్రులు ఉన్నంతవరకు శాంతి సందేశాలుగా నిలిచిపోతాయని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి. క్రైస్తవ మత విశ్వాసపరులు గ్రామంలో సిలువను మోస్తూ క్రీస్తు ప్రార్థనల తో భారీగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ క్రైస్తవులతోపాటు తాను సైతం సిలువను మోసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే మానవాళి చేసిన పాపాలకు తాను సిలువ వేయబడ్డాడని, జీసస్ శత్రువుల పట్ల కరుణ, అనాధల కొరకు దయ ప్రేమ, ప్రజల పట్ల త్యాగం లాంటివి మనమందరం స్ఫూర్తిదాయకంగా ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు లోకంలో అధర్మం పెరిగినప్పుడు కొన్ని కాలాల్లో కొంతమంది మహా పురుషులు జన్మిస్తారని, 2000 సంవత్సరాల క్రితం జీసస్ అవతరించి ఆనాడు జరిగే రాజుల నిరంకుశత్వాన్ని ప్రశ్నించి, వివిధ ప్రాంతాల్లో తిరిగి కుష్టు మూగ గుడ్డి వారిని తన మహిమలతో, తన బోధనలతో బాగు చేయడం జరిగిందని, దీనిని జీర్ణించుకోలేని నాటి రాజులు తనపై రాజద్రోహ నేరం మోపి సిలువ వేయడం జరిగిందని, శిలువపై రక్త మోడుతున్నప్పటికీ క్షమ దయ తో తనను శిక్షించే వారిని సైతం క్షమించమని యెహోవాను ప్రార్థించారని బైబిల్ చెపుతుందని తెలిపారు. 40 రోజులుపాటు దీక్షతో ఉన్నవారిని, ఈరోజు ఉపవాసం ఉండి ఈ కార్యక్రమం చేయుచున్న వారందరిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, గుండ్ల వెంకన్న మోదుగు ఆనందరావు, ఆదూ రి వీరమ్మ, పలిమల ఆరోగ్యం, మరియు క్రైస్తవ మత విశ్వాస పరులు, పరిజన స్త్రీలు పురుషులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# 24 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు లక్ష రూపాయల నిధులు విడుదల :: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

### ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణ పనులు ప్రారంభించాలి ప్రారంభించిన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలి

### ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ -18(ప్రజాబలం ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లాలో బేస్మెంట్ వరకు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న 24 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు లక్ష రూపాయల నిధులు విడుదల చేసిందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రభుత్వం ప్రతి మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఒక గ్రామాన్ని ఎంపిక చేసి అర్హులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసిందని, మన రాజన్న సిరిసిల్ల జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద మొత్తం 1023 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ చేశామని అన్నారు.జిల్లావ్యాప్తంగా పంపిణీ చేసిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ లలో 300 ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని, వీటిలో బేస్మెంట్ వరకు పనులు పూర్తి చేసుకున్న 24 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మొదటి విడత ఆర్థిక సహాయం లక్ష రూపాయలు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేసిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లు ప్రొసిడింగ్స్ పొందిన లబ్ధిదారులు వెంటనే ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించు కోవాలని, ప్రభుత్వం నాలుగు దశలలో ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రీన్ ఛానల్ ద్వారా విడుదల చేస్తుందని, హౌసింగ్ శాఖ అధికారులు నిర్మాణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వేగంగా నిర్మించుకునేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com